ఆంధ్రసచిత్రవార

పత్రిక



1[illegible]-10-62
25-[illegible]



నేడే
చూడండి!
అంబాళ్ ఫిలిమ్స్
విచిత్రవియుడు
దర్శకత్వం:
బి.ఆర్. పంతులు
మాటలు
డాక్టర్. ఎం. మల్లికార్జునరావు
పాటలు• వేణుగోపాల్
సంగీతం
పామర్తి
స్టూడియో
భరణి
పి.ఎల్.ఎస్. ప్రొడక్షన్స్
R.V.K.R.

26-10-62

ఆంధ్రసచిత్రవారపత్రిక

* వనితాలోకం వ్యాసరచన పోటీలో నెగ్గిన వ్యాసాలు.
* దీపావళి కథల పోటీలో బహుమతిపొందిన కథలు.

ఇవిగాక మామూలు శీర్షికలన్నీ ఉంటాయి.
మరికొన్ని వివరాలు వచ్చే సంచికలో.

వచ్చేవారం!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ప్రత్యేకాకర్షణ!

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈ వారం ముఖచిత్రం ఆంధ్రుల అభిమాన తార దేవిక చూడ ముచ్చటగా పాఠకులకు ప్రత్యేకాకర్షణీయమైనది.

బి. సత్యనారాయణ (హైదరాబాదు)

* * *

అట్టపైని (ముఖచిత్రం) తెలుగు నటుల చిత్రములే గాక హిందీ, తమిళ నటుల చిత్రములు కూడా వేస్తారని ఆశిస్తున్నాను.

బి. నరసింహారావు (విశాఖపట్నం)

కథలు

ఈ వారం ప్రచురించిన 'నరబలి' కథ నన్నెంతో ఆకర్షించింది. హృదయాన్ని కదిలించే ఆవేదనతో కూడిన కథను చదివి, అప్రయత్నముగా ఎంతో అణచుకున్నప్పటికి కొన్ని కన్నీటి బిందువులు రాలాయి. రచయిత్రికి నా ధన్యవాదాలు.

జె. ఉమాకాంత్ (హైదరాబాద్)

* * *

ఈ వారం "నరబలి" వ్రాసిన శ్రీమతి త్రివేణిని, అనువదించి మీ ద్వారా మాకు అందజేసిన శర్వాణిని ఎలా అభినందించా లన్నది అంతుపట్టకుండా ఉంది. భర్త పిలుపు విన్న రత్న వేసున్న పెరటి తలుపు తీసి వెళ్లిపోనా ? అనుకుంటూ వచ్చి భర్తకు తలుపు తెరుస్తుంది. రెండు ద్వారాలూ మూసి ఉంచబడినప్పుడే అంత ఘోరం ఎలా జరిగిందన్నది అర్థం కాలేదు. అయినా రత్న హృదయవేదన మాత్రం హృదయ విదారకంగా చిత్రించిన రచయిత్రి నిజంగా అభినందనీయురాలు.

బి. బాలకృష్ణ (బెంగుళూరు)

* * *

నరబలి కథకు చాలా బాగుంది. ఈ కథకు వేసిన చిత్రము అత్యంత ఆకర్షణీయంగా ఉంది. రచయిత్రిగారు తమ కథను సుఖాంతము చేసిన యెడల ఇంకా బాగుండేది. రత్నను బ్రతికించిన వానుకు న్యాయము చేకూర్చినవా రగుదురు. ఈ కథ వారపత్రికకు వన్నె తెచ్చింది.

కె. సుశీల (సూర్యాపేట)

* * *

శ్రీ రంగధామ్‌గారు రాసిన "గగన కుసుమం" చాల బావుంది. ఇందులోని భానుమూర్తి పాత్ర బాగ సృష్టించారు.

మాధవపెద్ది శాస్త్రి (భోపాల్)

* * *

21—9—62 తేదీ వార పత్రికలో ప్రచురించిన రంగధామ్ గారి "గగన కుసుమం" చాల బాగుంది. మొదటినుండి చివర వరకు కథ చురుకుగా సాగింది. కాని, భానుమూర్తి రాధకోసం కృష్ణాపురం వెళ్లగానే ఒక విషాద వార్త వింటాడు. రాధ పరాయిదైపోవటం, అక్కడ అత్తవారింట కష్టాలు భరించలేక ఆత్మహత్య చేసుకోవటం, నా మనస్సును కరిగించింది. ఆ రోజంతా కథ గురించే ఆలోచిస్తూ ఉండిపోయా.

ముహమ్మద్ చాంద్ (నరసరావుపేట)

డి. హనుమంతరావుగారి "జాబిలి" కథ చదివి, "విద్యార్థిని" వెక్కిరించటం, రకరకాలుగా పోషణ చెయ్యటం ఒక వంద ఏళ్లకి గాని పోదా అనిపించింది. సినిమాలవాళ్లూ దొంగలు కారుస్తూ—విద్యార్థిని డబ్బు జల్సా చేసేవాడిలాగా, ప్రేమజపం చేసేవాడిలాగా కథల్లో చిత్రించే ఈ బాల రచయితలూ, విద్యార్థి జీవితాన్ని ఎంత దిగజార్చాలో అంత చేస్తున్నారు.

చోడవరపు గోపాలకృష్ణమూర్తి (కోలవెన్ను)

ఆత్మకథ

ప్రఖ్యాత హాలీవుడ్ తార కీ. శే. మారిలిన్ మన్రో ఆత్మకథ సంపూర్ణంగా చదివి ఆశ్చర్యపోయాము. ఆమె ఆత్మకథను సమగ్ర స్వరూపంలో అందించినందుకు మా ధన్యవాదములు.

సి. హెచ్. రమణయ్య (మునబోలు)

* * *

'మారిలిన్ మన్రో' జీవిత చరిత్ర చాలబాగుంది. "గ్రేస్ కెల్లీ" ని కూడా పరిచయం చేస్తున్నందుకు ధన్యవాదాలు.

జి. వి. రమణరావు (బిలాస్‌పూర్)

* * *

"గ్రేస్ కెల్లీ" కథ చాలా బాగుంది. ఆమెయొక్క జీవిత విశేషాలను తెలుసుకొంటూ సినిమా కథ మాదిరిగా వూహించుకొని ఆనందించాను. ఇటువంటి ఆత్మకథలు పాఠకులకు ఎంతో ఉల్లాసము కల్గించగలవు. చివరన "ఇంకా ఉంది" అనే అక్షరాలు చూడగానే నిరాశగా పత్రిక మూశాను.

ఆర్. క్రిష్ణ (వెల్లూరు)

సీరియల్ కథలు

"బంగారు పంజరం" సీరియల్ అద్భుతంగా ఉంది. నిజంగా ఈ సీరియల్‌లో ప్రతి ఒక్కొక్కపదము బంగారములా ఉంది. ఈ రోజుల్లో కాసు బంగారమునకు ఎంతైతే విలువ ఉందో పత్రికలో ప్రతి పదమునకు యంత విలువ ఉందని గమనించ ప్రార్థన. అందుకే కాబోలు రచయిత్రి ఈ సీరియల్‌కు "బంగారు పంజరం" అని నామకరణము జేసియుండవచ్చును. ఈ సీరియల్‌ను బట్టి రచయిత్రిగారి మేధాశక్తి గొప్పదని తెలుస్తుంది.

జీ. కృష్ణమూర్తి (మిట్టపల్లి)

సరాగమాల

'సరాగమాల' సూచించే పాటలు, రాగాలు కూడా ఎంతో బాగుంటున్నాయి. ఇన్ని చిత్రాలలో పాటలు సూచించారు కాని 'బావ మరదళ్ళు' చిత్రంలోని పాటల గురించి చెప్పలేదామా అని ఆశ్చర్యం కలుగుతున్నది.

శ్రీమతి. కె. ఉమా సిద్ధేశ్వర్ (కాళహస్తి)

సందేహం

ఈ వారం (28-9-62) "బంగారు పంజరం" సీరియల్ చదివాను. ఈ క్రింది వర్ణన కొంచెం అసహజంగా ఉన్నట్లు తోచింది. 'జారుగా వేసుకున్న ముడినుంచి కారుతున్న నీటిబొట్లు ప్రకాష్‌పై బడుతూ గిలిగింతలు పెట్టాయి. నల్లటి కురుల్లో ఇరుక్కుపోయి, విడిగా ఉన్న సన్నజాజు లక్కడక్కడ అమావాస్యనాటి నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. ఆ సుప్రభాతంలో సన్నజాజుల సౌరభం, పన్నీరు జల్లులా కురులనించి కారుతున్న నీరు, ఆమె స్పర్శ అతని సహనను వోడించినై' అని వ్రాశారు. నిర్మల కురులలో సన్నజాజులను ధరించింది అంటే జడ వేసుకొని పువ్వులు పెట్టుకొంది. అటువంటప్పుడు పన్నీటి జల్లులాగా కురులనుండి నీరు ఎలా కారుతుందో తెలియటంలేదు.

పి. రమణరావు (కవుతరం)

* * *

విశాలనేత్రాలు సీరియల్ చాలా బాగుంటున్నది. ప్రతివారము మేము పత్రిక కొరకు ఎదురు చూస్తూ ఉంటాము.

ఎ. తులసీరత్నం, ఎ. ధనలక్ష్మి (చక్కపల్లి)

* * *

'కుమారి కళ' దేవికగారి బొమ్మలకథ చాల చక్కగ ఉంది.

రవిజ (మద్రాసు)

(సి) నీతిచంద్రిక

శ్రీ సుకుమార్‌గారు తమ సినీతిచంద్రికను చిత్రమోదంతో ముగించడం సంతోషంగా ఉంది. చిత్రసీమలోని కష్ట నష్టాలను, కథా కమామీషును క్షుణ్ణంగా తెలుసుకున్న ధనవంత, కుమార రత్నాలు మహాశయుడి దర్శకత్వంలో నిజంగా మహోజ్జ్వలమైన చిత్రాన్ని నిర్మిస్తారని ఆశిస్తున్నాను. మహాశయుడి మూడవ చిత్రమైనా కళాఖండం—శుభ్ బాక్సాఫీసు హిట్ కావాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులందరూ వారి 'చిత్రరాజం' విడుదలకు నిరీక్షిస్తూ ఉంటారు.

మధురవాణి (హైదరాబాదు)

* * *

ఈ వారం (28—9—62) పత్రిక తీసుకొని మొదటుగా "చిత్రమోదం" చదవటం మొదలెట్టాను. బలేగా ఉంది. అయిపోవచ్చింది చదవటం. అయిపోయింది. "శుభమ్" అనే అక్షరత్రయాన్ని చూడగానే నిజం చెప్పొద్దూ ...... చాల కోపం వచ్చేసింది రచయితమీద. కాని అది సుకుమారంగా ఉందని వూరుకున్నా.

ఎం. మురళీకృష్ణ (నాగ్‌పూర్)

★



ఒక నేషనల్ ఎక్కో రేడియో ఉంటే


సంవత్సరమంతా పండుగ రోజులవలె గడిచిపోతుంది

పండుగ రోజులు అయిన తరువాత కూడ కుటుంబములో అందరూ హాయిగా కాలక్షేపము చేయుటకు ఒక నేషనల్-ఎక్కో రేడియోను పెట్టుకొంటే చాలును. దీనితో యింట్లో అందరూ సంగీతము మరియు వినోదముల క్రొత్త ప్రపంచపు అంచులకు తేలిపోతారు.

ఈ రేడియోలు మీ అభిరుచికి తగినట్లు మీ అందుబాటులో ఉన్న ధరలలో ఉండేలా తయారుచేయబడినవి. ఇవి సొగసైన 9 మోడలులలో రు. 125.00 నుండి రు. 725.00 వరకు వివిధ ధరలలో లభిస్తున్నాయి. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో రేడియో డీలరునైనా వీటిని ఉచితముగా పెట్టమని వినండి.




మోడలు యు-756:
8 నోవల్ వాల్వులు, 2 బ్యాండులు. తక్కువ ధరదైనా పెద్ద సెట్‌వలె పనిచేయును!
అందమైన ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 125.00




మోడలు యు-755: 6 నోవల్ వాల్వులు, 3 బ్యాండులు. మోడలు బి-755: డ్రై బ్యాటరీ సెట్. 5 వాల్వులు, 3 బ్యాండులు. సొగసైన క్యాబినెట్. రు. 355.00







మోడలు యు-764 : 6 వాల్వులు, 3 బ్యాండులు.
మోడలు బి-764: డ్రై బ్యాటరీ సెట్. 4 వాల్వులు, 3 బ్యాండులు. ప్లాస్టిక్ క్యాబినెట్. రు. 265.00



మోడలు ఎ-744 : 4 బ్యాండులు. 8 వాల్వుల వలె పనిచేసే 6 నోవల్ వాల్వులు. సొగసైన క్యాబినెట్.
రు. 405.00



మోడలు 768: 9 వాల్వులవలె పనిచేసే 8 నోవల్ వాల్వులు, 8 బ్యాండులు.
కఱ్ఱ క్యాబినెట్. రు. 570.00



మోడలు ఎ-767: 7 వాల్వులు, 8 బ్యాండులు. పెద్ద అందమైన క్యాబినెట్.
రు. 725.00

అన్ని ధరలూ ఎక్సైజు డ్యూటీతోసహా; పన్నులు అదనము

JWT-GRA-4226A

GRA జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . పాట్నా . బెంగుళూరు . సికిందరాబాదు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

లోకంపోకడ



"బాబూ! ఆ హోటేలుకా వెళ్దామంటు న్నారు!...వొద్దు వొద్దు...అది శాఖాహార ఫలహారశాల ... ఇడ్లీలతో బొద్దెంకలను వేస్తారు వాళ్లు...!!"

విషయానుక్రమణిక

శుక్రవారం : 12-10-62
శుభకృత్ సం॥ ఆశ్వయుజ మా॥ శు॥ చతుర్దశి
సంపుటము : 55 సంచిక : 6
స్థాపితము :
1908
*
ముఖ్యసంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*

ఒక సంవత్సరం చందా వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానంద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)
*
విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1



"మాయామోహిని"లో లీలావతి.


మనం ఎలాగైనా ధరలు తగ్గించా లనిపిస్తోంది...
వాళ్లనలా యిబ్బంది పెట్టకండి... ధరలు ఇప్పుడే చాలా తక్కువగా ఉన్నాయి....
లిబర్టీ ప్రతిమకు కొత్త నమూనా!
FACTS ABOUT INDIA
ప్రయివేటు పాఠాలు... మొరార్జీ అమెరికా వెళ్లి భారతదేశం గురించి పాఠాలు కెనడీకి బోధపరిచారు.
ఈ భూతంతో ఎలా వేగమంటారు స్వామీ!
కాంగ్రెస్‌లోని బోగస్ సభ్యు ల ప్రేతం...



మహాత్మాగాంధి జయంతి సందర్భంగా ప్రధాని శ్రీ నెహ్రూ రాజఘాట్‌లో మహాత్ముని సమాధిని దర్శించి శ్రద్ధాంజలి సమర్పించారు.

శ్రీకృష్ణ

ఇంగ్లీషు ఇకమీదట అనుబంధ భాషగా ఉంటుందని దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇటీవల దక్షిణ భారతదేశంలో ఉన్నప్పుడు ప్రసంగించారు. ఈ ప్రసంగం వారి రాజనీతిలో ఉన్నతస్థాయి వ్యవహారంగా ఇక్కడ అనుకుంటున్నారు. అందరు హిందీ వ్యాప్తివాదులవలెగాక, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హిందీ ప్రాచుర్యంకన్న భారతదేశం ఐక్యతకే ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారన్నమాట.

పదేళ్ళ క్రిందట శ్రీ లాల్‌బహదూర్ పార్లమెంటులో ప్రవేశించిన సందర్భంలో ఇకనుంచీ నేను హిందీలోనే ప్రసంగిస్తానని, సభ్యులకు సమాధానాలు కూడా హిందీలోనే ఇస్తానని ప్రకటించారు. ఈలోపల చాలా వ్యవహారం నడిచింది. హిందీ అంటే పెద్ద ఇష్టంలేని బెంగాల్, దక్షిణ భారత ప్రజలపైన హిందీని రుద్దటం జరిగే ప్రమాదం ఉందని, హిందీ వ్యాప్తిపట్ల ఎంతో ఉత్సుకతను ప్రదర్శించే శ్రీలాల్ బహదూర్‌శాస్త్రి గ్రహించారు. ఒక దృష్టితో చూస్తే హిందీ వ్యాప్తివాదుల వాదన కూడ కాదనలేం మరి! ఈ ఉద్యమం ఫలితంగా హిందీ ప్రాంతాల్లో సుమారు 10 వేలకుపైగా ఉద్యోగాలు వారికి దక్కాయన్న సంగతి మనం చాలాసార్లు అనుకున్నాం కూడా! ఇంగ్లీషు విద్యా ప్రమాణాలను కూలద్రోసి వీళ్ళంతా, దక్షిణ భారతదేశం, బెంగాల్, పాత బొంబాయి రాష్ట్రాలలోని విద్యావంతులతో ఇప్పుడు సమానమై కూచున్నారు.


స్వతంత్రం రాకపూర్వపు రోజుల్లో జరిగే ప్రతి పోటీపరీక్షలలోనూ దక్షిణ దేశీయులు అధికసంఖ్యలో నెగ్గేవారు. ఇప్పుడు హిందీ నెత్తినరుద్దటంతో భారతదేశాన్నే పాలించగలమని కలలుకంటున్నారు. ఈ 'కూడు — గుడ్డ' తత్వం వల్లనే ఈ హిందీ భాషావాదులు, ఫ్రెంచి కూడా అంతర్జాతీయ భాషా స్థానాన్ని కోలుపోయిందన్న సంగతి గుర్తించటంలేదు. ఇప్పుడు ఫ్రెంచిస్థానంను ఇంగ్లీషు ఆక్రమించింది. చైనా, రష్యాలాంటి కమ్యూనిస్టు దేశాల్లోను, జపాన్‌లోను ఇంగ్లీషును చాలా శ్రద్ధగా బోధిస్తున్నారన్న విషయం తెలిసిందే. ఇటీవల నేను బెల్జియం, హాలెండ్, జర్మనీ, గ్రీస్, టర్కీలలో పర్యటించాను. నా అవసరాలు తెలిపి గడుపుకోవటం పెద్ద కష్టంగా అనిపించలేదు. ఎందుకంటే యూరప్‌లోని చాలా దేశాల్లో ఇంగ్లీషు బాగా అర్థమవుతుంది. దాన్ని ఇంకా మన పాలకుల భాషగా భావించనక్కరలేదు. అది ఇప్పుడు భారతదేశం కూడ ఒక సభ్యరాలైన అంతర్జాతీయ వ్యవస్థకు సంబంధించిన భాషకూడా.

* * *

జమ్ములో షేక్‌అబ్దుల్లాపై జరుగుతున్న విచా
—64వ పేజీ చూడండి

వివిధప్రాంతాల వింతప్రదేశాలు-6

కాల్వాలే వీధులు! వంతెనలే వింతలు వెనిస్!!



వెనిస్‌లో 'డోజెని పాలస్'

వెనిస్ నగరం చూడాలని ప్రపంచం నాలుగు వేపులనించీ వచ్చే వారి సంఖ్య లక్షలమీదనే వుంటుంది. లండన్, పారిస్, న్యూయార్క్, రోమ్ నగరాలను మినహాయిస్తే యింత యెక్కువగా యాత్రికుల నాకర్షించే నగరం వేరొకటి లేదంటారు. ఉదాహరణకి 1956 వ సంవత్సరంలో ఐదు లక్షల మందిదాకా యీ నగర సందర్శనార్థం వచ్చారని లెక్కలు తెలుపుతున్నాయి. వెనిస్ పరిసరమంతా అత్యంత రామణీయకమైన ప్రకృతి వున్నది. ఈ పరిసరాల్లో పర్వతాలున్నాయి, లోయలున్నై, పచ్చని మైదానాలున్నాయి. ఘనమైన ఫలవృక్షాలూ, మంచి సముద్ర తీరమూ కూడా వున్నాయి. ఈ నగర మొక ద్వీప సముదాయంమీద వున్నది. నగరంలోని రాజ వీధులన్నీ నీటి కాల్వలే! వీటిమీదనే బ్రిడ్జీలు కట్టారు. ఈ నగరంలో గల వంతెనల కన్నా ప్రపంచంలో ఏ నగరంలోను ఎక్కువ వంతెనలు లేవు. నగరంలోని ప్రధాన రాజకాల్వ [అంటే వీధి అన్నమాట] ఈ నగరాన్ని యింగ్లీషు అక్షరం ఎస్ ఆకారంలో విభజిస్తుంది. దీనిని గ్రాండ్ కెనాల్ అంటారు. 1957 సంవత్సరంలో యిక్కడ పురాతన నగరపాలకుల మందిరాలను కూడ యాత్రికుల సందర్శనార్థం తెరిచారు. 'డోజ్' అంటే నగర న్యాయాధిపతి, పాలకుడు అని అర్థం. ఈ 'డోజ్' భవనాలలో అమూల్యమైన లైబ్రరీలు, చిత్రపటాలు వున్నాయి. దీనిని వెనుక 16, 17 శతాబ్దాలలో యివి ఎలా వుండేవో అలాగే అగుపించేలా చేయాలనే ప్రయత్నాలు అనేకం చేశారు. ఈ పురపాలకుల భవంతులలో చక్కని స్వాగత మందిరాలు తొలుత చూపరుల నాకర్షిస్తాయి.

ప్రపంచంలోని ప్రఖ్యాత వేదాంత వేత్తలలోని పన్నెండుగురి అమూల్య చిత్రపటాలు వ్రేలాడదీసిన హాలు ఒకటి యీ "డోజ్ పాలస్"లోని ప్రత్యేకాకర్షణ. ఈ వేదాంత నిలయం గుండా యితర గదులలోనికి మార్గమున్నది. యిందులో గోడలు, పైకప్పులు అన్నీ దివ్య మందిరాలనిపిస్తాయి.

దక్షిణ వెనిషియన్ మైదానాలన్నీ కనులపండువుగా పచ్చగా వుంటాయి.

వెనిస్ నగరానికో ప్రత్యేకత వున్నది. ఈ విశేషం మరెక్కడా చూడము. 115 చిన్నచిన్న ద్వీపాలను అల్లిబిల్లిగా కలుపుతూ 400 ఆర్చీల వంతెనలున్నాయి. 160 కాల్వలే వీధుల్లా ఉపయోగిస్తాయి. ఇవన్నీ గాకుండా "సాన్ మార్కో పియాజ్ జా" (మండపం) అన్నింటికన్నా అందమైందీ, ఆకర్షణీయమైందీకూడా. ఇక్కడనుంచే సాధారణంగా మనం గ్రాండ్ కెనాల్‌లో ప్రయాణించేటందుకు బోటులను, తెప్పలను అద్దెకు పుచ్చుకోవాలి. గ్రాండ్ కెనాల్ [రాజబాట!] రెండు మైళ్ల పొడుగుంటుంది. 230 అడుగుల వెడల్పుఉంటుంది. ఇది మూడు పెద్ద వంతెనల క్రిందుగా పారుతున్నది. నగరంలోని అద్భుతమైన మందిరాలన్నికూడా మంచి మంచి హోటళ్లకు వాడుతున్నారు. వెనిస్ నగరంలో మంచి హోటళ్లు అన్నిరకాల అభిరుచులు గలవారికి దొరుకుతాయి. సముద్రతీర విలాస మందిరాలు, ఖాద్యపదార్థాలు లభ్యమౌతాయి.

చాలా లలితమైన నగిషీలు, పనితనమూగల నగలూ, గాజుసామానులు యిక్కడ కొని తెచ్చుకోవచ్చును.

టెంపిల్ మానింగ్ ★



మొనాకో మహారాణిగారు
★ గ్రేస్ కెల్లీ ★

3

గ్రేస్‌కెల్లీ జీవితానందానికి మహారంకరం నిజానికి సంప్రదాయమే!

మొనాకోరాణి "అంతఃపురభవనం" అన్నివైపులా కలది. అది నలుచదరంగా ఉన్న ప్రాకారంమధ్య నిర్మించారు. అందులో ప్రాచీన శిల్పవస్తు సము దాయంతో సహా ఒక ఆయుధశాల స్థైతం ఉన్నది. ఒక చిన్న 'దేవాలయం' (ప్రార్థన మందిరం) కూడా రాణికోసరం అందులోనే కట్టించారు.

దానిలో కార్యాలయాలు, పనివారి క్వార్టర్సూ కూడా ఉన్నాయి. పశ్చిమ దిశలో రాజ అతిథి గృహాలు ఉన్నాయి. ఇందులో రాజవంశస్థులైనవారు ఆతిథ్యం పొందుతారు.

రాజుగారి సంతానం ఆడుకునేటందుకు అద్దాల మేడ ఒకటి ఉన్నది. ఇది అన్నింటికన్నా అద్భుతంగా ఉంటుంది.

ఇందులో రక రకాల అద్దాలు విచిత్రంగా పెట్టి ఉంటాయి. "కారొలిన్ యువరాణి ఒకసారి తన పిన్నారి చెయ్యి చూపితే ఈ అద్దాల నడవలో కొన్ని వేల చేతులందుకుబదులు చెబుతాయి. చిన్నసైజు కారొలిన్ పెద్ద సైజులో అగుపిస్తుంది ఈ అద్దాల మేడలో. కోటకు పశ్చిమాన గల మందిరంలో సకల భోగ భాగ్యాలమధ్య మొనాకో రాణి తన ఇరువురు సంతానంతోను నివసిస్తుంది. ఆమె భవనం కిటికీలలో నుంచి అందమైన తోటలు, ఉద్యానవనాలు అగుపిస్తాయి.

పడకగదిలోనుంచి ఆమె వేరుగా ఒక గ్యాలరీలోకి షికారుచేస్తూ వస్తేచాలు; మొనాకోలోని "క్రీడాస్థలి" అగుపిస్తుంది.

రాణిగారి ఈ "పాలస్"లో అలంకరణ కొక గది ప్రత్యేకంగా ఉంది. 'నర్సరీ' కూడా ప్రక్కనేఉంది.

సాధరణంగా గ్రేస్ ఉదయం 8—30 గంటలకుగాని నిద్రనుంచి లేవదు. తర్వాత ప్రాతఃకాల ఫలహారం చేసినప్పుడూ ఆమె భర్తతోపాటు పిల్లలిద్దరూ కూడా పాల్గొంటారు. రాజూ, రాణీ పిల్లల విషయంలో బహు జాగ్రత్త వహిస్తారు. అమెరికను ఆహారంవంటిది ఆహారం ఇస్తారు. పళ్ళరసం, పాలు, ఒక్కొసారి గ్రుడ్లూ వారికి ఇస్తారు.

ఆనక రాజా రైనీర్ తన కార్యాలయానికి వెళ్ళిపోతాడు. మొనాకోఅంతా ఆతనికి దూరదృశ్యంలా కిటికీలోనించి అగుపిస్తూనే ఉంటుంది. ఆ గదిలో ఒక్కొగూటిలో ఒక్కొవిధమైన చిన్న రేవు కార్లూ మొదలు ఇతర ప్రాచీనశిల్పాలవరకూ అన్నీ ఉంటాయి. రైనీర్‌కు జంతువులను పెంచడం సరదా నెపోలియను నాటివరకూగల వారి త్రికశిథిలాలను సేకరించడమంటే ఇష్టం. ప్రపంచంలోగల సొంత మ్యూజియంలలో కెల్లా, రైనీర్ మ్యూజియంగొప్పదంటే అతిశయోక్తి ఉండబోదు.

గ్రేస్‌కెల్లీ గదిలో ఆమెకు గల అభిరుచులను తెలిపే వస్తు సముదాయమంతా ఉంది. అందులో ముఖ్యమైనది అందమైన మెత్తని కుర్చీ ఒకటి. ఇది ముగ్గురికి కూచునేందుకువీలుగా ఉంటుంది గాని, ఇద్దరు దంపతులు ఆ మూడోవాడి కనుమరుగు చేసి, గుసగుసలాడుకోవచ్చును.


ఈ సోఫా గురించి తృప్తిగా మాట్లాడుతూ గ్రేస్ ఇలాఅంది. "ఇలాటివి చాలా అరుదుగా దొరుకుతాయి. ఎక్కడోగాని మీరు వీటిని చూడరు."

అంతా స్త్రీల ప్రత్యేక గదిలాగే అగుపించే రాణిగారి గదిలో రాజుగారి అవసరాల నిమిత్తం పిస్టోలు మొదలైన వస్తువులతో వేరే బల్ల ఒకటి ఉంది.

ఇక పిల్లల మందిరంచూస్తే అదో కొత్త ప్రపంచంలోనికి వెళ్ళినట్లుంది. దాని గోడలమీద ప్రఖ్యాత ఫ్రెంచి కార్టూనిస్టు ఫిలిప్‌జోస్ వేసినచిత్రాలు ఆకర్షణీయంగా ఉంటాయి. ఆ గదినిండా కారొలిన్, ఆలెగ్జాండర్ ఆడుకునే వింత వింత వినోదమైన బొమ్మలుంటాయి.

గ్రేస్‌కెల్లీ 'పిల్లలకో వాళాసరదాగా వాళ్ళ

—60 వ పేజీ చూడండి



ప్రపంచప్రముఖులు- 17

“నేను మిథున లగ్నంలో జన్మించాను. జ్యోతిష్కుల లెక్క ప్రకారం నేను ద్వంద్వ జీవిగా బ్రతకవలసి ఉంది. నేను మార్క్సిస్టును అయినా, మత విశ్వాసిని. నేను కమ్యూనిస్టులతోను, సోషలిస్టులతోను, ముస్లింలతోను, క్రైస్తవులతోను, జాతీయ విప్లవ వాదులతోను, సులభంగా కలిసిపోగలను. ఇండొనీసియా ప్రజల అండ లేనప్పుడు నే నొక సామాన్య వ్యక్తిని. ప్రజల పేరుమీదనే నేను రాజప్రాసాదాలలో నివశిస్తున్నాను”అని ఇండొనీసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో 56 వ జన్మ దినోత్సవ సభలో తన లక్షణాలను తానే చక్కగా వర్ణించుకున్నాడు. ఇప్పుడు ఆయనకు అరవై దాటినా, ఆయనకుగల ప్రధాన లక్షణాలు ఏవీ మారలేదు. పైగా, ఇందులో కొన్ని అవలక్షణాలని స్వదేశంలోగాని, విదేశాలలోగాని ఎవ్వరైనా అన్నా ఆయన సహించడు. తనలో సహన భావం లేకపోవడమే తనకుగల ప్రత్యేకతగా మిత్రులతో మురిసిపోతూ చెప్పుకుంటాడు.

ఇండొనీషియా వ్యవహారాలపై డాక్టర్ సుకర్నోతో చిరకాలం సమాలోచనలు జరిపిన డచ్చి ప్రతినిధి ఒకరు “సుకర్నోను పూర్తిగా నమ్మడానికి వీలుపడదు. ఒకరోజున ఫాసిస్టుగా ఉంటాడు. మరో క్షణంలో కమ్యూనిస్టు అవుతాడు. ఒకప్పుడు తెల్లవారికి మిత్రుడుగా కనిపిస్తాడు. ఆ మరునాడు వారికి గర్భ శత్రువుగా మారతాడు” అన్నాడు. అందువల్లనే ఇండొనీసియాను పరిపాలించిన డచ్‌వారికి ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో దానిని కబళింపజూసిన జపాన్‌వారికి, అవసర సమయంలో ఆదుకున్న అమెరికా వారికి కూడా ఆయన ఎప్పటికప్పుడు ఒక సమస్యగా తయారవుతూ వచ్చారు. చివరకు ఆసియా క్రీడోత్సవాల సందర్భంలో భారత వ్యతిరేక ప్రదర్శనలు జరిగినా మౌనం వహించి, భారత ప్రజలకు అనుమానాన్ని కలిగించాడు.

ఇండొనీసియాలో ఆయనకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు జరిగాయి. హత్యా ప్రయత్నాలు కూడా చేశారు. అయినప్పటికి మూడువేల దీవులతో ఎనిమిదిన్నరకోట్ల జనాభాతో 114 భాషలతో అయిదు విభిన్న జాతులకు నిలయమైన ఇండొనీసియాకు ఆయన నేటికీ తిరుగులేని నాయకుడుగా చెలామణి అవుతున్నాడు. చివరకు సమితి సహాయం ద్వారా ఇరియన్‌ను కూడా సంపాదించి దేశ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించాడు.

సుకర్నోకు జోస్యాలమీద నమ్మకం హెచ్చు. మదాం సుప్రప్టో అనే వృద్ధనారి. ఆయన ఆస్థాన జ్యోతిష్కురాలు. తృతీయ ప్రపంచ యుద్ధానంతరం కమ్యూనిస్టు చైనా అగ్రరాజ్యం కాగలదని, ఆసియా పునర్నిర్మాణంలో ఇండొనీసియా ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆమె చెప్పిందట. అందువల్లనే కాబోలు ఆయన క్రమంగా కమ్యూనిస్టు చైనాకు సన్నిహితమౌతున్నాడు ? స్వదేశ కమ్యూనిస్టులతో చేతులు కలిపి వ్యవహరిస్తున్నాడు. ద్వితీయ బాండుంగ్ మహాసభకు చైనాతో కలిసి సన్నాహాలు చేస్తున్నాడు. ఒకవేళ ఆయనద్వారా కమ్యూనిస్టు విజృంభణ సంభవమైతే ఇండొనీసియా ఆసియాకు కొత్త సమస్యలను తెచ్చిపెట్టవచ్చు? ★



రాజధాని కబుర్లు

ప్రతిభా వ్యుత్పత్తుల ప్రతిబింబమూర్తి గురజాడ

వర్తమాన కాలంలోనే ఎదురౌతున్న వాటినే చూడటం చేతకాక తికమక పడుతూంటారు చాలా మంది. అందులో వర్తమాన పరిస్థితుల్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని, స్థానిక కట్టుబాట్లకు లొంగిపోక, సాంప్రదాయాలనే పేరుతో, కళ్లయెదుట జరుగుతున్న అత్యాచారాలను నిర్భయంగా ఎదిరిస్తూ ముందుచూపు చూడటమనేది సామాన్యమైన విషయంకాదు. ఆ దృష్టిలోని నిశితత్వానికి, నవ్యత్వానికి ఎంతో పదునుంటుంది. అలాంటి చూపు కలవాడు కాబట్టే శ్రీ గురజాడ అప్పారావుగారు మహాపురుషుల్లో ఒకరుగా పరిగణింప బడుతున్నారు. అలాంటి ప్రవక్తయొక్క శతజయంత్యుత్సవాలు రాజధాని నగరంలో కూడా ప్రారంభమయినాయి.

ఈ ఏడాదిపాటు యీ ఉత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు కొనసాగించటానికి కేంద్ర ప్రభుత్వంవారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు, ప్రజలు—అందరూ కలిసి పూనుకోవటం సంతోషకరమైన విషయమే.


ఆంధ్రునికి యిలాంటి ఉత్సవాలు జరపటం యిదే ప్రథమంకావచ్చు. కాని గురజాడవారి దృక్పథం కుల, మత, భాషా బద్ధం కాకుండా, అతివిస్తృతమై కృత్రిమ అవధులను అతిక్రమించి, విశ్వమానవ శ్రేయస్సు వైపుకు మరలింది. రవీంద్రుని కవిత్వ తత్వంలో వున్న సార్వజనీనత వీరి రచనల్లో కూడా వుంది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్న ప్రబోధం తిలక్ మహాశయుని 'స్వరాజ్యం నా జన్మహక్కు' అనే సింహగర్జన లాంటిదే!

కరుడుకట్టిన సాంఘిక దురన్యాయాలను ఛేదిస్తూ, పనిపెట్టుకుని పేర్చిన తిమిరాంధకారాల్ని దూసుకుంటూ కత్తిలాగా నిల్చి బద్ధ సూర్యకిరణం గురజాడవారి కలం! అక్రమ సాంఘిక ఆంక్షలకు ఆవేదనతో చిందిన ఆయన గుండెల్లోని రక్తం, నశించిన భర్తల సంస్కారాలలోనే, శేషజీవితాలు బలిచేసుకుంటూ, కాలం కత్తెరలో నిర్దాక్షిణ్యంగా కత్తిరించుకు పోతున్న ఆ చిన్న అమాయక బాలల మొహాన కుంకుమ బొట్టులాగ నిలిచింది! బాలభానుడు ఉదయించాడు. శేషించిన జీవితాల్లోని అంధకారాన్ని వెలుగుతో చెరిపేసిన ఆ ధీశక్తి, ఆయనకు శేషించిన కీర్తి. అయితే ఆయన వెదజల్లిన కాంతి పుంజములు చూడలేక, తికమక పడుతూ, యింకా అంధకారంలోనే మగ్గిపోతూ, కళ్లు తెరవలేక, కళ్లు మూసుకుని వుండలేక, ఉక్కిరిబిక్కిరవుతున్న మానవులు ఈనాటికీ మన దేశంలో ప్రాణవాయువును పీలుస్తున్నారు. ఆయన వేసిన పూలబాటలో యింకా అక్కడక్కడ పల్లేరుకాయలు కనిపిస్తూ వున్నాయి.


వారి సృజనాత్మక శక్తి హద్దులులేనిది. దేశభక్తి ప్రబోధితమైన కవిత్వాన్ని సృష్టించారు. సంఘ సంస్కర్తగా సామాన్య జనానికి అర్థమయ్యే భాషలో రచనలు దుమికించారు. అన్ని రంగాల్లోనూ, విప్లవం లేకెత్తించి, అక్రమాన్ని నిరాఘాటంగా ఎదిరించారు. ఆయన సాహసంలో కార్యశుద్ధి వుంది. లక్ష్యసిద్ధి వుంది. పుట్టుకవల్ల గొప్ప రాదు. గుణయోగ్యతవల్లనే గొప్పతనం వస్తుందని, కుల ప్రాతిపదికకు ఎన్నడో స్వస్తివాక్యం పలికారు. స్వార్థం కట్టిబెట్టి, సేవా భావంలోకి చొరబడమన్నారు. ఇవన్నీ అర్ధశతాబ్దం క్రింద ఉద్బోధించిన సూక్తులు.

మరి యీనాడు, రాజకీయవాదులు, సంఘ సంస్కర్తలు, తదితరులు యింకా ఘోష పెడుతూనే వున్నారు. కుల తత్వం నశించాలంటున్నారు. భాషా దురభిమానం పోవాలంటున్నారు. ప్రాంతీయ తత్వం విడనాడాలంటున్నారు. సమైక్య ప్రభుత్వాన్ని సాధించాలంటున్నారు. జాతీయ సమైక్యత సాధించాలంటున్నారు. వీటన్నింటికి అంతరార్థం యేమిటి! మాటలకు, చేతలకు విడాకులిచ్చిన యీ వీరి ఉపన్యాసాలకు విలువేమిటి! పాలుపోసి పెంచిన విషసర్పం నాలుకలు తెరుచుకుని, బుస్సుమంటూ కాటువెయ్యటానికి సిద్ధంగా వుంది. ఉపన్యాసాలు దంచే కాలం గతించింది. రాజకీయ స్వాతంత్ర్యం లభించిన తర్వాత, మనకు మనమే యజమానులం. మనం ఏ విత్తనం నాటితే, ఆ మొక్కే మొలుస్తుంది. వీటికి మాటికి ప్రజల మీద విరుచుకుపడితే లాభం ఏమీలేదు. పాలకులు ఏం చేస్తున్నారు? దేశాభిమానం నాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోయ్, పూని యేదైన ఒక మేల్ కూర్చి జనులకు చూపవోయ్ అన్నారు మహాకవి. మారాల్సింది ప్రజలుకాదు పాలకులు, నాయకులు—ప్రభుత్వ యంత్రాంగం హస్తగతం చేసుకుని జీవితాంతం, ఏకఛత్రాధిపత్యం వహించాలని, పగలే కలలుకంటూ, దానికి తగిన హంగులన్నీ ప్రతినిత్యమూ సమకూర్చుకుంటూ నతమతమవుతున్న మన 'నాయకులు'.

ప్రస్తుత పరిస్థితుల్లో గురజాడవారిని స్మరించు
—ఢిల్లీ నుంచి మా [illegible]



యూనిటీ సేఫ్టీ పిన్నులకు
బదులు మరొకటి లేదు
Unity
REGISTERED TRADE MARK
STEEL SAFETY PINS
★ సాటిలేని నాణ్యత
★ తీరుగా చేయబడ్డ పైభాగం
★ సూది మొనలు
★ దట్టమైన పూర్తి నికెల్ ప్లేట్
★ ఒకటో రకపు ఫినిష్
'యూనిటీ' ట్రేడు మార్కుతో భారత దేశంలో తయారుచేయువారు:
గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్, పో. బాక్సు నెం. 575, బొంబాయి-1
'యూనిటీ' రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు- ఆర్థి గుడ్‌మన్ లిమిటెడ్ వారిది రిజిస్టర్డ్ వాడకదారు:- గెస్ట్, కీన్, విలియమ్స్, లిమిటెడ్.



ఎస్‌కార్ట్సు పద్ధతిలో
మీరు దినం
ప్రారంభించారా?
CPH/HI/246
MEDIUM
ESCORTS
BLADE
THE FINEST SWEDISH STEEL
THICK
ESCORTS
BLADE
ఎస్‌కార్ట్సు
బ్లేడులు
శ్రేష్ఠమైన క్షౌరములకు
అన్ని పెద్దస్టోర్సులో
దొరకును

మనము - మనదేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

ఉదరపరీక్ష: స్పర్శన

గతవారం ఉదర పరీక్షలో చూచి, కనుక్కోదగిన ముఖ్యవిషయాలను సూచించాను. ఇప్పుడు స్పర్శనవల్ల కనుక్కోదగిన విషయాలను చర్చిస్తాను.

ఉదరంపైనా, లోపలా రోగ ఫలితంగా ఏర్పడిన మార్పులను, ఉదరం పై భాగమును తడిమి తెలుసుకోడం సామాన్యమైన పనికాదు. అందుకు ఉదరాంతర్గతములైన అంగముల నిర్మితి, రూపూ, సంసిక్తత (Consistancy), తడిమినప్పుడు మెత్తగా ఉన్నదా? గట్టిగా ఉన్నదా? నునుపుగా ఉన్నదా? ఎగుడు దిగుడుగా ఉన్నదా? అనే విషయము—వీటిని గురించిన పరిపూర్ణ జ్ఞానము ఉండాలి.. ఆరోగ్యస్థితిలో ఉదర భాగములలో ఏ ఏ అంగ భాగములు ఉంటవో ఇదివరకే చిత్రంలో చూపించబడినవి. ఆ యా భాగములలో ఏర్పడే లక్షణములు, అనుభూతులూ సాధారణంగా ఆ యా అంగములకు సంబంధించినవే అయి ఉంటవి. కాని, రిఫ్లెక్సురీత్యా (రిఫ్లెక్సులను గురించి వ్యాసం మళ్ళీ చదవండి) ఒక అంగంలో ఏర్పడిన వ్యాధి నైరికంగా, దానితో సంబంధమున్న మరొక అంగంలో ప్రదర్శితం కావచ్చును. సమగ్రమయిన శరీర విజ్ఞానం లేనివారు స్పర్శనా పరీక్షకు పూనుకోరాదు. ఇది సామాన్యుల విజ్ఞాన పరిధికి అతీతమయినది. నైపుణ్యం అవసరమైనది. విషయ సమగ్రతకోసం, అధికజిజ్ఞాస కలవారికోసం ఈ విషయం వివరిస్తున్నాను. రోగస్థితిలో ఉదరాంగములు ఇన్‌ఫ్లేమ్ అయి, అతి దుర్బల స్థితిలో ఉండవచ్చును. పరమ బాధాకరంగానూ ఉండవచ్చును. ఆ స్థితిలో, ఏమాత్రం ఒత్తిడి తగిలినా, రోగి విలవిల్లాడిపోతాడు. ఇంతేకాదు. ఒకచోట నిబంధితమైన వ్యాధి ఇతర ప్రదేశములకు ప్రాకవచ్చును. బుడగలవంటి ఏబ్సెస్‌లూ, సిస్టులూ ఒత్తిడికి పగిలి, వాటిలోఉండే వస్తువులు పెరిటోనియంలో పడి పెరిటొనైటిస్ ఏర్పడవచ్చును. ఆ పరిస్థితిలో ఏర్పడే షాక్‌లో (Shock) మరణమే సంభవించవచ్చును. అందువల్ల బాధ కలిగించే ఉదర రోగములలో స్పర్శన విధానము అతి జాగ్రత్తతో, అతి మృదువుగా అవలంబించవలసిన పరీక్షా విధానము. శరీర శాస్త్రము, శరీర ధర్మ శాస్త్రము ముగించిన వైద్య విద్యార్థులే ఈ విషయంలో తికమక అవుతారు. బాధ కలిగించేవిధంగా స్పర్శన విధానం (Palpation) అవలంబించరాదు.

స్పర్శనారంభానికిముందు రోగిని మంచి వెలుతురులో వెలకిల పడుకోబెట్టాలి. భుజములు, తల క్రింద దిండుఉంచి ఎత్తుగా ఉంచాలి. ఇందువల్ల ఉదరకుడ్యములో బిగుతు తగ్గి, కొంచెం నొక్కి చూడడానికీ, నొక్కినా అంతగా బాధ తెలియకుండా ఉండడానికీ వీలవుతుంది.

అందరు రోగులూ ధైర్యశాలురుగా ఉంటారు. కొన్ని సంవత్సరాల పరిచయమూ, అనుభవమూ ఉండి, రోగి విశ్వాసం చూరగొన్న వైద్యులు పరీక్ష చేస్తున్నప్పుడే కొందరికి ప్రాణాలు తల్లడిల్లుతూ ఉంటవి. బాధను సహించే శక్తి అందరిలోనూ ఒకలాగే ఉండదు. కొందరిలో గోరు తగిలితే ఎగిరిపడే స్వభావం ఉంటుంది. మరికొందరు ఉదరంముందువైపు, వెనుకవైపూ ఏకమయ్యేవరకూ నొక్కినా, బాధ కలిగినా, పళ్ళు బిగించుకుని కిక్కురుమనరు. ఈ రెండూ ప్రమాదకర వైఖరులే. ఒకరిని పరీక్షించడానికే వీలు కలుగదు. రెండవవారిని పరీక్షచేసే ప్రయోజనంలేదు. ఎందుకంటే ఎంతో కొంత వత్తిడి తగిలినప్పుడుగాని, ఉదరాంగములు సహజ స్థితిలో ఉన్నవో, లేవో తెలియదు. అదేవిధంగా ఎంత వత్తిడిని బాధ లేకుండా రోగి సహించగలడో తెలుసుకోడం రోగ నిరూపణకు అవసరం. రోగి, అతని అనుచరులూ వ్యాధి ఎలా ఏర్పడిందీ, ఏ లక్షణములతో ఏర్పడిందీ, ఏ ఏ లక్షణములు ఎలా ఏ క్రమంలో ఏర్పడిందీ చెప్పినప్పుడే వైద్యుడు మానసికంగా రోగస్థితిని గురించి కొన్ని నిర్ణయాలకు రావాలి. ముందు అనుమానం—అంటే "ఇది అయి ఉంటుంది" అనే మనోభావం—ఏర్పడకుండా రోగ నిరూపణ అసాధ్యం. ఎపెండిక్సు (Appendix), పసరుతిత్తి (Gall bladder) మొదలయిన ఉపాంగములు ఇన్‌ఫ్లేం అయినప్పుడు ఎంత మృదువుగా స్పృశించినా బాధ కలుగుతుంది. వత్తిడికి అవి పగిలినా పగలవచ్చును. ఇలా మానసికంగా వూహించుకున్న పిదపగాని, స్పర్శనకు, అందులో ఒత్తిడి ఉపయోగించడానికీ పూనుకోరాదు.

ఉదరంమీద చేయి పెట్టడానికిముందు ఉఛ్వాస నిశ్వాస సమయములలో ఉదరం చలనము ఎలా ఉందో గమనించాలి. ఉదరం కదలకుండాఉంటే, అది మృదువుగా స్పృశించాలి. వత్తిడి ఎంతమాత్రమూ ఉపయోగించరాదు. ముందు రోగి మర్యాదనూ, విశ్వాసాన్నీ సంపాదించుకోవాలి. ఈ పరీక్షకుడు చాల జాగ్రత్తగల మనిషి అనే విశ్వాసం ఏర్పడ్డప్పుడు రోగి పరీక్షా సమయంలో సహకరించే విధం వేరు. ఆ విశ్వాసం లేనప్పుడు "అఘాయిత్యం మనిషి" అన్నప్పుడు సహకరించే విధంవేరు. ప్రాణభీతీ, బాధభీతీ అర్థం చేసుకోతగ్గ పరిస్థితులు; ఆగ్రహించ తగ్గ పరిస్థితులు కావు. ముందు రోగిని కుశల ప్రశ్నలు అడిగి, మాటల ధోరణిలోకి దించి, నోటితో వూపిరి పీల్చి విడవమనాలి. ఊపిరి బాగా పీల్చినప్పుడుగాని, డయాఫ్రమ క్రిందికిపోయి ఉదరం పూర్తిగా చలించదు. బాగా వూపిరి తీసినప్పుడు వూపిరితిత్తులలో ఏ దోషంవున్నా వెంటనే దగ్గు వస్తుంది. అప్పుడు వూపిరితిత్తులలో ఏదో దోషమున్నదని వైద్యుడు గ్రహించడానికి వీలు కలుగుతుంది. ఊపిరితిత్తులలోకి గాలి పోతున్నప్పుడూ, బయటికి వస్తున్నప్పుడూ కొన్ని శబ్దములు ఉత్పత్తి కావచ్చును. ఆ శబ్దమునుబట్టి రోగస్థితి అర్థం చేసుకోవచ్చును. ఈవిధంగా రోగి విశ్వాసం చూరగొన్నతరవాత, సంభాషణలో అతని మనస్సు అన్యథా ఆయత్తమయిన తరవాత, బాధలేని ప్రదేశంలో ముందు స్పర్శనమారంభించి, "ఫరవాలేదు ఈయన పరీక్ష బాధించే రకంకాదు" అని రోగి అనుకున్న తరవాత, మిగతా ప్రదేశాలకు పోవాలి. పరీక్షకు వైద్యుడి చేయి తడిగా ఉండరాదు. కొంతమంది చేతులు చెమటలు కారుతూ అతి శీతలంగా ఉంటవి. అటువంటివారు వేడినీళ్ళతో చేతులు కడుక్కొని, తుడుచుకుని పరీక్షకు పూనుకోవాలి. ముందు 'స్పర్శన' ఒక చేత్తోనే ప్రారంభించాలి. తరవాత కొన్ని లోతుగాఉండే అంగముల పరీక్షకు రెండుచేతులూ ఉపయోగించవలసి వస్తుంది.

ముందు ఉదరోపరిభాగములలో అన్ని ప్రదేశములను అతి మృదువుగా స్పృశించి ఏ భాగం బాధాకరమో గ్రహించాలి. "ఈ విషయం ఇక్కడ ఉండి తీరుతుంది" అని ఏ నాడూ ముందే నిర్ణయానికి రాకూడదు. అప్పుడది లేకపోయినా, ఉన్నట్లే తోచవచ్చును.ఉదరంలో ప్రతిభాగమూ ఒక క్రమంలో పరీక్షించాలి. చేతివ్రేళ్లను పైకి వంచి, వ్రేళ్ళ మొనలతోనూ, వ్రేళ్ల మధ్యప్రదేశములతోనూ రోగి శరీరమును స్పృశించాలి. గోళ్లతో ఎప్పుడూ ఏ పరిస్థితులలోనూ గుచ్చి చూడరాదు. నిశ్వాసకాలంలో ఉదరకుడ్యము లోపలికిపోతుంది. అప్పుడు దానిని అంటే వ్రేళ్లను పోనిచ్చి పరీక్షించే ప్రదేశములో మృదువుగా నొక్కినప్పుడు అక్కడఉండే అంగముల పై భాగములు ఏ స్థితిలో ఉన్నదీ తెలుస్తుంది. ఉచ్వాస కాలంలో ఉదరం ఉబ్బివున్నప్పుడు బాగా నొక్కి తెలుసుకోడంకంటె ఈ విధానం తక్కువ బాధ కలిగించేది, ఎక్కువ వివేచనం కలిగించేదీని. కుడి, ఎడమ హైపోకాండ్రియములు, జఠర భాగము; కుడి, ఎడమ తొంటి ప్రదేశములు, నాభిక్రింది ప్రదేశములను పరీక్షిస్తున్నప్పుడు సాధారణంగా ఒక చేతినే ఉపయోగించాలి. కాని, డొక్కలు పరీక్షిస్తున్నప్పుడు ఎడమ అరచేతిని వీపువైపునవుంచి, కుడి అరచేతినీ, వ్రేళ్లను ముందు వైపున వుంచి, మృదువుగా నొక్కడానికి వీలున్నప్పుడు నొక్కి,ఆ ప్రదేశములలో లోతుగా వున్న అవయవముల స్థితిని గ్రహించాలి. ఈ పరీక్ష చేస్తున్నప్పుడు రోగివున్న మంచం ఎత్తునుబట్టి, పరీక్షకుడు నేలమీదగానీ, మోకాళ్లమీదగాని కూర్చొని ఈ పరీక్ష సాగించాలి. ఉదరం ముందున్న చేయిని కదిలించకుండా, వెనకవున్న చేతిని పైకి తెస్తూ, ఈ పరీక్ష చేయాలి. కిడ్నీల స్థితినీ, సైజునూ, సంసిక్తతనూ తెలుసుకోటానికి ఈ పద్ధతి చాలా ఉపయోగకరమైనది.

ఈ పరీక్షా విధానము ఏదో ఒక వైద్య విధానానికి చెందిందికాదు. అంగ పరీక్ష అన్ని వైద్య విధానములవారికీ అవసరమే. ఈ పరీక్షా విధానములు అన్ని రకముల వైద్యములు చేసేవారికీ అవసరమే.

స్పర్శన పరీక్షచేసే విధమును వివరించాను. ఆ పరీక్షవల్ల తెలుసుకోవలసిన, తెలుసుకోదగిన విషయాలను వచ్చే వారం చర్చిస్తాను. ★

ఓం : తత్ : సత్ :



సుఖజీవిత సేవ

సిద్ధ ఔషధ మహిమ

సిద్ధుల సాటిలేని మహిమకు ఒక తార్కాణము

కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్ మాయిల్ మందు"

(Regd.)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

తెల్లరంగు, ఎఱ్ఱరంగు పొడలు, దద్దులు, పోట్లు, గజ్జి, (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగిన తెలియకుండుట, దుర్ నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదమునందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలు చేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్ట పడుట, చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం నూనె, లేహ్యము 8 oz శ్రీ పరమాత్మస్నాన తైలం తపాల ఖర్చులతో రు. 12


పూర్తి వివరములకు వ్రాయండి :

సిద్ధ డాక్టర్ K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్స్,

5/22, మేల్‌మాయిల్ P.O. (N. A. Dt.)

ప్రత్యేక తగ్గింపు ధరలు

అందరికి అందుబాటులోని రేడియోలు



ఐ. ఆర్. సి.

రేడియోలు

మన్నికైనవి — నమ్మకమైనవి.

ధరలు : రు. **125/-** నుండి రు. **360/-** వరకు.


ట్రాన్సిస్టర్ రేడియోలతో సహా ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు :

కె. వరదరాజ్,

బ్యాంకు వీధి, హైదరాబాద్. ఫోన్ నెం: 5868.

డీలర్లు : గిరి అండ్ కంపెనీ, కాకినాడ. ★ హిందూస్థాన్ ఏజెన్సీస్, రాజమండ్రి.
పటాలె సైకిల్ స్టోర్సు, నాగార్జునసాగర్. ★ ఎ. రామదాస్, భద్రాచలం.

ఇతర టౌనులలో ఏజెంట్లు కావలెను.



రంగైన సింగారం.

సినిమా నటీనటుల జీవితాలు తెలుసుకొంటే — అందరివీ ఒకే రకంగా కనిపించకపోయినా, కొన్ని సామ్యాలు మాత్రం కనిపిస్తాయి. ముఖ్యంగా—చిన్నప్పుడు నాటకాలు వెయ్యటమూ, వాటికోసం తహతహలాడటమూ కనిపిస్తుంది. చిన్నప్పుడు ఉన్న నాటకాల ఉత్సాహం, పెద్దయినాక సినిమాలకు మారుతుంది. ఇది సహజం! సినిమా నటనకూ, రంగస్థల నటనకూ కొంత భేదం ఉన్నమాట సత్యమే ఐనా— నటనలో కనిపించే ముఖ్య సిద్ధాంతాలూ, పద్ధతులూ మాత్రం ఒక్కటే. అవి మారవు. అందుకనే సినిమాలలో రాణిస్తున్నవారంతా నాటకాలలోంచి వచ్చిన వారే కనిపిస్తారు. 'నాటకం' నటన నేర్పుతుంది; సినిమా సానపెడుతుంది. ఐతే, ఏనాడూ నాటకం మొహం చూడనివాళ్ళు కూడా సినిమాలలోకి వచ్చి, తారలుగా రాణించినవారూ ఉన్నారు. అది అరుదు!

అందుకని అందరిలాగానే రామకృష్ణ నట జీవితం కూడా నాటకాలతోనే ప్రారంభమైంది. రామకృష్ణ అన్నగారికి ఆ అభిరుచి ఉన్నది. ఆయన నాటకాల్లో పాల్గొనేవాడు. అది చూసి, రామకృష్ణ కూడా ఉత్సాహపడ్డాడు. ఐదవ తరగతి చదువుకుంటున్నప్పుడే అతను రంగం ఎక్కాడు. ముచ్చటగా, ముద్దుగా ఉన్న అతని నటన చూసి, అబ్బురపడి, పెద్దవాళ్లెవరో అతనికి బహుమతి కూడా ఇచ్చారు.

రామకృష్ణ తలిదండ్రులు వ్యవసాయం చూసుకుంటున్నారు. 1935 అక్టోబరు 15—న భీమవరంలో జన్మించిన రామకృష్ణ బాల్యంఅంతా అక్కడే గడిచింది. పుస్తకాలు చదవగా చదవగా, రాయాలనే ఉత్సాహం కలిగినట్టు — నాటకాలు చూడగా చూడగా, నటించాలనే ఉత్సాహమూ కలుగుతుంది. చిన్నతనంలో అతను ప్రతి నాటకమూ చూశాడు; ప్రతి నటుడినీ మెచ్చుకున్నాడు. అతని దృష్టిలో నాటకంఅంటే పండగే! బొమ్మలు వేసిన తెరలు, పెట్రొమాక్సుదీపాలు కనిపిస్తే అక్కడ రామకృష్ణ ఉన్నాడన్నమాటే! భీమవరంలోనేకాదు — ఆఊరికి ప్రక్కప్రక్కన ఉన్న ఊళ్లల్లో ఏ నాటకంఉన్నా అక్కడికి పరుగెత్తేవాడు. నాటకం రాత్రి పదిగంటలకు అంటే, ఉదయం ఎనిమిదింటినుంచే అతను మూసే సన్నాహాల్లో ఉండేవాడు. ఆరోజింక అతనికి అన్నమూ అక్కర్లేదు; నీళ్లూ అక్కర్లేదు. ఎప్పుడు సాయంత్రంఅవుతుందా, ఎప్పుడు వెళ్ళి కూచుందామా అని ఒకటే ఆదుర్దా.

రామకృష్ణకు కాస్త జ్ఞానం వచ్చింది. అతను అప్పటికప్పుడే కొన్ని నాటకాల్లో వేశాడు. ఆ సమయంలో అతను నాటకంజరిగే స్థలానికి ఏ మధ్యాహ్నమో వెళ్ళి, "ఇంకా తెరలు కట్టరేం?" అని అడిగేవాడు; ఆరు గంటలనుంచీ, "ఇంకా రంగులు వేసుకోరేం?" అని అడిగేవాడు. ఈ కుర్రాడి ఉత్సాహాన్ని చూసి కొందరు మెచ్చుకునేవారు; కొందరు చిరాకు పడేవారు. నాటకంలో వేషాలు వేస్తున్నవాళ్లంతా దేవతలల్లే కనిపించేవారు. వాళ్ళు రంగులు వేసుకుంటున్నప్పుడూ, నాటకం అయ్యాక తీసేసుకుంటున్నప్పుడూ వాళ్ళను చూడాలని మరింత అనిపించేది. నాటకంలో వీళ్ళు ఆవిధంగా కనిపించినా, బయట మామూలుగా కనిపించటం చూస్తే అతనికి ఆశ్చర్యంగా ఉండేది. మామూలుగా కనిపించే వ్యక్తులు రంగస్థలంమీద వేషాల్లో కనిపిస్తే, మరింత ఆశ్చర్యంగా చూసేవాడు. ఇవన్నీ కలిసే—రామకృష్ణను నటించమని పురికొల్పాయి.


రామకృష్ణ ఉత్సాహాన్ని చూసి—అతన్ని నాటకాల్లో పైకి తీసుకొద్దామని గనిరాజుగారనే ఆయన ఆశపడ్డాడు. ఆయన చిన్నప్పట్నుంచీ, అతన్ని కని పెట్టి—అన్నలాగా, తండ్రిలాగా చూస్తూ—అవసరం కలిగినప్పుడు ధన సహాయం కూడా చేస్తూ రామకృష్ణను నాటకాలలో ప్రవేశపెట్టారు. 'పల్లె పడుచు', 'కులంలేని పిల్ల', 'పేదరైతు' మొదలైన నాటకాల్లో అతను పాల్గొంటూ వచ్చాడు.

అతని 'దాహం' నాటకాలతో తీరలేదు. సినిమాల వైపు మళ్లింది. 'నటుడు' అన్నవాడు దేవుడల్లే కనిపించగా — సినిమా నటుడు 'దేవదేవుడల్లే' కనిపించాడు అతనికి. నాటకాలు చూసినట్లే సినిమాలు చూడటం, సినిమా తారలు అక్కడ ఎదురుగా కనిపించరు కాబట్టి—వాళ్ల చిత్రాలను పత్రికలలో చూడటం సాగించాడు. ఒక్కో సినిమాలో ఒక్కో నటుడు ఎట్లా నటిస్తున్నాడో—ఎవరికంటె ఎవరు గొప్పగా నటిస్తున్నారో—ఎవరి నటన సంతృప్తికరంగా లేకపోతున్నదో—వంటి విషయాలను తరచు అతను మిత్రుల దగ్గర చర్చించేవాడు.

—49 వ పేజీ చూడండి

విశాలనేత్రాలు

పిలకా గణపతిశాస్త్రి



జరిగిన కథ

నిచుళానగరంలో శృంగారమంజరి రెండవ కుమార్తె హేమసుందరిని అర్ధరాత్రి కలుసుకోవచ్చిన రంగనాయకుడు, కావలివారిని గాయపరిచిపోతాడు. గజదొంగ అనుకుంటారు నగరవాసులు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం హేమసుందరిని వలచిన తన ప్రియుడు తిరుమలరెడ్డికి చెబుతుంది. రంగనాయకుడు, హేమసుందరికోసం ఆలయగోపురంమీదకిపోయి రెడ్డి పంపిన సింహాచలాన్ని ఎదుర్కొని బలమైన గాయాలతో ఇంటికి చేరుకుంటాడు. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేయాలని సంకల్పించుకుంటుంది. నాంచారమ్మ సాయంతో రంగనాయకుడు హేమసుందరిని కలుసుకుంటాడు. తిరుమలరెడ్డి ఇంట్లో దొంగతనం జరుగుతుంది. రంగనాయకుడు, హేమసుందరి శ్రీరంగం పారిపోతారు. హేమసుందరి కన్యగాదని రంగనాయకుడు తెలుసుకుంటాడు. తనని గాయపరచివచ్చిన సింహాచలాన్ని చంపివేస్తాడు. మొక్కు చెల్లించి వస్తుండగా హేమసుందరీరంగనాయకులకు రామానుజయతీంద్రుల దర్శనం కలుగుతుంది.

17

రంగనాయకు డింటికి వస్తూనే పరమాన్నంతో, పిండి వంటలతో భోజనం ముగించుకుని, పాన్పుపై మేనువాల్చి హాయిగా నిద్రించాడు. అలాగ ఎంతసేపు గడిచిందో అతనికే తెలియదు! పక్కగదిలో హేమసుందరి మంద్ర మధుర గానమే అతని కొకించుక

—52వ పేజీ చూడండి

వనితాలోకం

భారతస్త్రీ - స్వేచ్ఛ

మన్నెపల్లి మహాలక్ష్మి

భారత స్త్రీ తనకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను విస్మరించి, పెడర్థాలు చెప్పుకొని ఆత్మను కించపరచుకొంటూ వుంటే శిరస్సున పంకిలం వేసుకొనే ఏనుగు జ్ఞాపకం వస్తుంది. దూరపు కొండలు—పొరుగింటి పుల్లకూర మొదలైన సామెతలు నిజాలే మరి! బంగారు ఫలకంకంటె గాజు ముక్కలే ప్రతిబింబాన్ని స్పష్టంగా చూపుతాయి. అంతమాత్రాన బంగారుకు వన్నె, విలువ తగ్గించి మాట్లాడ్డం సమంజసంకాదు.

బంగారు ఫలకం వంటిదే హిందూ స్త్రీ కూడాను. పాశ్చాత్యుల నాగరికతా ప్రభావం పెక్కుమందికి అంటువ్యాధిలా సోకింది. వారి ఆచార వ్యవహారాల ననుసరించి, సామాజిక స్థితిగతుల కనుగుణ్యంగా స్త్రీ పెరిగి పెద్దదయింది. ఆ మెరికలన్నీ పుణికి పుచ్చుకుంటే 'ఈమె' భారత స్త్రీ ఎలా అవుతుందీ? ఏ అమెరికా దేశపు అంగనో, ఫ్రాన్సు దేశపు వెలదో అవుతుంది.

హద్దులుదాటిన వారి సంస్కృతి భారతదేశానికి సరిపడదు. అతి పవిత్రంగా, అత్యున్నత గౌరవంతో పరిధులు దాటని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తూ తన కట్టు, బొట్టు, జుట్టును భారత సంస్కృతిలో భాగాలుగా చేసుకొన్న హైందవ స్త్రీ పాశ్చాత్యుల వల్లనూరిన విధానాలు దిగుమతి చేసుకోనక్కరలేదు. పెక్కు నాగరికతా సంస్కృతులను అవగాహన చేసుకొన్న సరోజినీ నాయుడు "ప్రాచ్య సంస్కృతి, పాశ్చాత్య నాగరికత మన కనుసరణీయాలు" అన్నారు.

'స్త్రీ—దాసి' అని భారతీయ గ్రంథాలు ఘోషించనూ లేదు, అలా ఆమె ఎప్పుడూ చూడబడనూ లేదు. రాజ్యాలను కబళించటానికి దాడులు సాగించేటప్పుడు దొరికిన స్త్రీలను కూడా—శత్రు రాజుల రాణివాసాన్ని సైతము—మాతృ సమానంగా హైందవ చక్రవర్తులు ఆదరించారు. పన్నులు వసూలు చేసేటప్పుడు కూడ స్త్రీ సొత్తును వేరు చేసేవారు.

మహారాష్ట్ర సామ్రాజ్యం స్థాపించిన సందర్భంలో శివాజీ" కొరాను గ్రంథాన్ని, మసీదులను, స్త్రీలను అతిపవిత్రంగా, మాతృమూర్తుల్లా "చూడండి" సేవకులకు ఆజ్ఞాపించడం గమనిస్తే ఏ భారతస్త్రీ ఏ సరసన సేవించబడిందో తేటతెల్లమవుతుంది.


ఆదికాలంనాటి వేదాలు, నీతిశాస్త్రాలు, ఇతిహాసాలు, జాతి ప్రగతికి ప్రతిబింబాలైన దేశ సాహిత్యాలు భారతీయ సమాజంలో స్త్రీ—సమాజానికి దివిటీలు. వికృతాకారాలను, జంతువుల శిరస్సులను మిక్కిలిగా ఆరాధించిన పాశ్చాత్యులా లేక స్త్రీని దేవతగా మలచి కొలచిన భారతీయులా—ఎవరు స్త్రీకి గౌరవాన్ని, స్వేచ్ఛను ఇచ్చేది? ఆడవాళ్ళను దాసీలుగా బంధించి, ఆనందించిన పాశ్చాత్యుల కంటె, పాణిగ్రహణం చేసి పది మందిలో వేద ప్రమాణాలతో జీవితాంతం కట్టుబడి ఉండే భారతీయులే స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలిచ్చి మన్నించారు. భార్యను "భాగస్వామిని"గా స్వీకరించడం, కష్టసుఖాలు సగపాలుగా కాడిపట్టి ఏడడుగులు నడవడం బానిసగా చేయ్యటానికి కాదు. ఒక స్త్రీని అన్నపానాదుల వద్ద మాతృమూర్తిగా, సలహా సంప్రదింపులలో మంత్రిగా, ప్రణయమూర్తిగా ఆరాధించిన చేతులు కర్కశంగా అణచలేవు.

కాని ఆహార్యాలు, వస్త్రధారణలు మంచివి చెడుగా చిత్రించడంతోపాటు మనిషి నుండి మనిషిని వేరు చేస్తాయి. సరిగా భారత స్త్రీలలో పెక్కుమంది ఈ దారిలో ఉన్నారు. అలాంటి మనస్పర్థలు, తారతమ్యాలు రేకెత్తకుండా ఉండటానికి భారత స్త్రీ తనంతటు తానే పురుషునికి ఆధిక్యతనిస్తూ తన స్వేచ్ఛను కొంతవరకు త్యాగం చేస్తూ వచ్చింది. భారతీయ సమాజంలో పురుషుడికి, స్త్రీ లొంగివుండే ఆచారం ఈ విధంగానే ప్రబలింది. ఈ ఆచారం వ్యక్తినిబట్టి కొనసాగుతూ ఉంది. విభిన్న మనస్తత్వాలవల్ల కలిగే భేదాభిప్రాయాలనే ఆసరాగా తీసుకొని పాశ్చాత్య స్వేచ్ఛ కావాలనుకోవడం 'మారిని' వదిలించుకోడానికి మహమ్మారి నాశించినట్లుంటుంది. ద్రావిడ శాఖలో ఇంటికి పెద్ద తండ్రి కాదు—తల్లి. దేశంలో అన్ని కుటుంబాల్లోనూ గృహానికంతటికీ అధికారిణి స్త్రీ.

పిల్లల బాగోగులు, చదువుసంధ్యలు తీర్చిదిద్ది భావి పౌరులుగా తయారుచేయు బాధ్యత స్త్రీదే. స్త్రీ తన మేధస్సును పరిమళింప జేసుకొనటానికి ఏరోజూ ఎవరూ అడ్డుపెట్టలేదు. కత్తిపట్టి పరిపాలించిన స్త్రీలు, సామర్థ్యంతో జమీలను, జాగీర్లను ఏలిన స్త్రీలు, రామాయణం మొదలు మన్నారుదాస విలాస నాటకం వరకూ రచనలు చేసిన కవయిత్రులు, రాజ—సభల్లోను, పల్లెపట్టుల్లోను గాన సభలు చేసి వాసికెక్కినవారు, అన్యమెరుగక, భగవంతుని పాదాల దగ్గర పరవశించిన మీరా లాంటి వనితలు, పెక్కు ఉన్నతోద్యోగాల్లో పేరుప్రతిష్ఠలు గడించుకొన్నవారు భారత స్త్రీలు కారా? ఇంతకు మించి స్వేచ్ఛకు నిర్వచనమే లేదేమో! ఇది ఏనాడో నిర్ణయించబడినది.

"స్వయంవరం". అది ఈనాడు ప్రేమ వివాహమయింది. ఎంచుకొన్నవాడిని భరించుకోవాలి గాని పాశ్చాత్యుల్లాగా 'హనీమూన్' నుండి తిరిగి రాగానే తిన్నగా విడాకుల కోర్టుకెక్కడం మన సాంప్రదాయానికి పూర్తిగా విరుద్ధం. పులిని చూచి నక్క వాత పెట్టుకున్నట్లు పశ్చిమ దేశాల్లోని స్త్రీ—స్వాతంత్ర్యాన్ని చూచి మురిసిపోయేవాళ్ళకు సంస్కృతి, నాగరికతల కర్థాలు తెలియవేమో ననిపిస్తుంది. భారత స్త్రీకి ఎప్పుడూ స్వాతంత్ర్యమే. ఆమె దాసి కాదు. ఆనాడు లేనిది ఈనాడు లేదు. ఈనాటిది ఏనాడూ, హర్షించబడనూ లేదు. మొక్కలోనే చక్కదిద్దబడిన తత్వం మనది. పాశ్చాత్య స్త్రీల స్వేచ్ఛని చూచి మూర్ఛపోవలసిన పని మన కులేదు.

భారతీయ సంస్కృతిని, స్త్రీ స్వేచ్ఛను పశ్చిమ ఖండాలు పోల్చి కించపరచడం హైందవ జాతికే గొడ్డలిపెట్టు. తరతరాలుగా తనకు లభించిన ఉత్కృష్ట స్థానాన్ని అవివేకంతో, తెలియని ఆవేశంతో పోగొట్టుకోవడం అజ్ఞానానికి నిదర్శనం మాత్రమే. పాశ్చాత్య స్వేచ్ఛ నాహ్వానించిననాడు భారతస్త్రీ తన పవిత్రతను పోగొట్టుకుని వెలవు తప్పిన కుసుమంలాగ వసివాడి పోగలదు. ★



బంధువులూ-ఇబ్బందులూ

రచయిత్రి వ్యాసంలో తమ అనుభవాన్ని వ్రాశారు. ఇలా బంధువులు—బంధుత్వములతో అనేకమంది వారికి తగు సపర్యలు చేయలేక సతమతమవుతున్న వారు, ఉంటారనేది వాస్తవం. కేవలం అనుభవాలను గూర్చి వ్రాశారే కాని—మనస్తత్వాలను వ్రాయలేదు ఎందుకనో!

కుమారి నీరజ (ఖమ్మంమెట్టు)

* * *

జి. సత్యన్‌జయుగారు వ్రాసిన బంధువులూ—ఇబ్బందులూ అనే వ్యాసం చాలా సహజంగా వుంది. నిజంగా నూతన దాంపత్యాన్ని ఆనందముతో గడపాలని ఎన్ని కలలు కన్నారో, అంత నిరాశ అయిపోయింది. ఇలాంటి స్త్రీలు—క్రొత్తగా పెండ్లి అయినవారు, కోర్కెలు నెరవేరనివారనేకమంది ఉన్నారు.

ఆమె వ్రాసిన వ్యాసం చదువుతూఉంటే ఈ బంధువుల కసలు ఆలోచన, జ్ఞానం లేవనిపిస్తుంది. ఇంతకు ఆమె సహనాన్ని మెచ్చుకోవలసిన విషయము.

వసుంధర (విజయవాడ)

* *

చెరువులో నిండా నీళ్ళున్నంతకాలము కప్పలు చేరతాయి — బంధుత్వాభిమానాలంతే. హోదాలలో మంటే,మేమంతా బంధువులమంటూ, ఎక్కడెక్కడో ఉన్నవారందరూ తమ అవసరాలు జరుపుకొనడాని కొస్తారు. వారి పని జరుపుకొని వెళ్ళిపోయే వారయితే ఫర్వాలేదు. డబ్బుకి పీడించే బంధుకోటి కూడా యున్నారంటే ఆశ్చర్యపడవలసినదిలేదు.

వాస్తవంగా రచయిత్రి వెలువరించిన భావాలతో నేకీభవించాలి.

ఎస్. ఎస్. విమలా రావ్‌జీ (కాకినాడ)

* * *

రచయిత్రికి బంధువులకన్నా సినిమాలు ఎక్కువ సుఖంగా కనిపిస్తోంది. సినిమా ఆ ఆదివారము కాకపోతే మరో ఆదివారము చూడవచ్చును. కానీ, బంధువులు (అతి ముఖ్యులు) అస్తమానం రమ్మన్నా రారు. అంత ఇబ్బందిగా బంధువులు రావడంబట్టి స్వీయకవిత కల్పితం అని తోస్తోంది. కేవలం హాస్యానికి, కాలక్షేపానికి ఉద్దేశించి వ్రాసినట్లుగాఉంది. "కొత్త కాపురం అనుభవాలు" అంటే సమంజసమేమో?

పి. భవానీ వెంకట్రామయ్య (రాజోలు)

* * *

"పట్టణాలలో, అద్దె కొంపలలోఉండేవాళ్ళ బంధువుల రాకవల్ల పడే ఇబ్బందులను రచయిత్రి చక్కగా వివరించారు. మన మీది ప్రేమతో మనల్ని చూట్టానికి వచ్చే బంధువుల రాక అందరికీ హర్షదాయకమే. అంతేకాని, వారి హాస్పిటల్ పనులలోను, కోర్టు వ్యవహారాలలోను వచ్చి ఇంట్లో తిష్టవేసేవారయితేనే చాలా ఇబ్బంది. అటువంటివారికి ఈ వ్యాసం గుణపాఠం కాగలదేమో."

సి. లత (వాల్తేరు)

* * *

"బంధువులూ — ఇబ్బందులూ" అన్న శీర్షికలో బంధువులువల్ల అనేక ఇబ్బందులు కలిగినట్లుగా వ్రాసినారు, బంధువులు ఎల్లప్పుడూ ఈ విధముగా మన దగ్గరకు వచ్చుట అసంభవము. బంధువులను విమర్శించటం అంత బాగా లేదు.

ధనలక్ష్మి (గుంటూరు)

మనమూ-మనమాటల తీరూ

ఇపుడే నేను ఒకళ్లింటికివెళ్ళి, తిరిగి వచ్చాను. వాళ్లింట్లో ఆడపిల్లలకు చదువెందుకు?అనేవిషయం మీద వాదించి వచ్చాను. మా చెల్లెళ్ళు ఎక్కడికయినా వెళ్తే, చదివి ఉద్యోగాలు చేయాలా, ఊళ్లేలాలా అంటారు. వాళ్ళు చిన్న పిల్లలయినా ఎంతో నొచ్చుకుంటారు. ఇంతకీ చెప్పవచ్చేది ఏమిటంటే "మనమూ—మన మాటలతీరు" వ్యాసం చాలా బాగుంది. ఇది ఒక పెద్ద జబ్బేమో అలా మాట్లాడేవారికి అ పిస్తుంది. ఏదయినా వ్యాధి అయితే మందిచ్చి మాన్పి చగలరు. మరి ఇటువంటి వ్యాసం చూసి అయిన బుద్ధిగా ఒకరిని నొప్పించకుండా మాట్లాడుతార తలుస్తాను. ఈ వ్యాసం రాసిన పార్వతిగారికి, ఇంక ఇలాంటి విషయాలు రాయాలని కోరుతున్నాము.

శారద (ఎర్రమిల్లి

* * *

"మనమూ—మన మాటల తీరూ" వ్యాసం చాలా బాగున్నది. రచయిత్రి కాకుమాను భారతి గారికి నా అభినందనాలు.

"నోరు మంచిదైతే ఊరు మంచిదేను" అన్న సామెత వూరకే పుట్టలేదు. కాలుజారినా ఫరవా లేదుకానీ, నోరుజారితేమటుకు చాలా ప్రమాదాలు సంభవిస్తాయి.

ఆళ్ళచెర్వు అన్నపూర్ణా రంగయ్య (గుంతకల్లు

* * *

"మనమూ — మన మాటల తీరు" అను శీర్షికపై కాకుమాను భారతిగారు తమ అభిప్రాయాలను పూర్తిగా చెప్పుకోలేదు. ఫ్రెండ్సు అన్న మాటలకు అంత ఇదిగా నొచ్చుకో నక్కరలేదు. అవతలి వారికి తెలియకుండ కళ్ళనీళ్ళు తిరిగాయని, మెదలకుండా తుడుచుకున్నారని వ్రాశారు. అలాంటప్పుడు వీళ్ళ అభిప్రాయాలు అవతలివారికి కూడ చెప్పాలి గాని, ఆ ఇంటి ఛాయలకే వెళ్ళడము మానివేశాం—అనడం గొప్పకాదు.

రచయిత్రిగారు ఇంకా విమర్శనాత్మకంగా వ్రాస్తే చక్కగా ఉండును.

వందివాడ ప్రభాతం (కాకినాడ)

* * *

దాంపత్య జీవితం

ఆచంట కృష్ణవేణిగారు వ్రాసిన దాంపత్య జీవితం అనే వ్యాసం వాస్తవంగానే తోస్తోంది. భర్తకు ఇష్టంలేని అలవాట్లు భార్య త్యాగం చెయ్యాలి. భార్యకు ఇష్టంలేని అలవాట్లు భర్త కూడా త్యాగం చేస్తే ఆ సంసారం నందనవనంకాదా! ఏ విషయంలోనైనా, ఎల్లవేళలూ ఇరువురూ ఒకరికోసం ఒకరు త్యాగం చెయ్యటానికి సిద్ధంగా ఉన్నప్పుడే ఆ జీవితాలు ధన్యమౌతాయని విశ్వసిస్తున్నాము.

మిసెస్ అప్పల నర్సింహరాజు (పెదపుల్లేరు)

* * *

దాంపత్యజీవితం వ్యాసం ఇంకా విడమర్చి వ్రాస్తే చాల బాగుండేది.

నా ఉద్దేశం భార్యా భర్త మధ్య ఆత్మీయతా అనుబంధమూవుంటే ఒకరినొకరు ఎప్పటికీ అపార్థము చేసుకోరని.

నిజమయిన ప్రేమ ఇద్దరిమధ్యాఉంటే భర్తకు ఇష్టంలేని పనిచేసి, భార్య భర్తను బాధ పెట్టటం కాని, భార్యకు కష్టం కలిగించేపనిచేసి భర్త భార్యను నొప్పించటంగాని చేయలేరు. ఎవరికివారు ఎదుటివారి సుఖంకోసం ఏవిధమయిన త్యాగం చేయటానికయినా సిద్ధంగా ఉంటారని నా అభిప్రాయం.

శ్రీమతి కృష్ణ మోహన్ (నాగపూర్)

పరిశుభ్రత

"పరిశుభ్రత" అను వ్యాసం 2 సం॥ ల లోపు ప్రచురితమైన వ్యాసము లన్నింటికి తల మానికం వంటిది. ఆమధ్య ప్రచురితమైన "నాగరి కులు" అను వ్యాసానికి, దీనికి సహస్రాంతం లేదా ఉన్నది. తను ఎదురుగా గాక, ఒక కుటుంబములోని వ్యక్తులను, తెలిసినవారిని దుయ్యబట్టటానికి వనితావాణి ఉపయోగపడుతున్నదని చాలా వ్యాసాలు ఋజువు పరుస్తున్నవి. ఆనాడు గంగా — గౌరి ఎదురుగా దెప్పుకొంటే, ఆధునిక నారీమణులు సూటిపోటీగా పత్రిక ద్వారా కసి తీర్చుకొంటున్నారు. అలా కాకుండా పరిశుభ్రత అను చక్కని వ్యాసం ప్రచురించిన పత్రికకు, వ్రాసిన సుశీలగారికీ నా హృదయ పూర్వ కాభివందనములు. ఇకనుండైనా, ఒకరి మనస్సు నొప్పించేవి, కొందరిని దుయ్యబట్టేవి గాకుండా, నారీలోకాని కాదర్శప్రాయమైనటువంటి వ్యాసాలు వ్రాయమని సోదరీమణులను, అటువంటివే ప్రచు రించుమని పత్రికను మరీమరీ కోరుతున్నాను.


కోమలా శ్రీకృష్ణ (రాజమండ్రి)

సలహా

నిజానికి వనితాలోకంలో ప్రచురింపబడే ఉత్త రాల శీర్షిక రాను రాను విసుగువేస్తోంది. దీనికి కేటాయించిన పేజీలో మరిరెండు ఏ చిన్న వ్యాసా లైనా ప్రచురిస్తే ఉపయోగంగా ఉంటుందని నా అభిప్రాయం.


బి. పద్మావతి (నెల్లూరు) ★






నాణ్యతలో శ్రేష్టము
Brooke Bond
Café
BRAND
French coffee
NETT WEIGHT WHEN PACKED 100 gms.
BROOKE BOND INDIA PRIVATE LIMITED
CODE NO. C-L
COIMBATORE
ప్రత్యేకముగా రుచి
ఎంచువారలకు సరిపడునట్లుగా
బ్లెండు చేయబడి, అప్పటికప్పుడు
గింజలను వేయించి పొడి చేయబడి,
సువాసన వెలికిపోకుండ ఉండు
లాగున, బ్రూక్ బాండ్ కేఫే బ్రాండు
ఫ్రెంచి కాఫీ సెలోఫేన్ సంచులలో
మీకందజేయబడుతున్నది. శ్రేష్టమయిన
చక్కటి రుచికల్గిన ఫ్రెంచి కాఫీ
కావలెనంటే, బ్రూక్ బాండ్ మీదే
ఆధారపడండి. మీరు కొనుటకు అత్యంత
శ్రేష్టమయినది ఇది ఒక్కటే.
బ్రూక్ బాండ్
కేఫే బ్రాండ్
ఫ్రెంచి కాఫీ

చదువుల్రావు



నీకు ఒక చెవి కోసేస్తే ఏమవుతుంది?
సరిగ్గా వినిపించదండి
రెండు చెవులూ కోసేస్తే....?
కళ్ళు సరిగ్గా కనిపించవండి...
ఎందువలన?!!!
చెవులు రెండూ కోసేస్తే కళ్ళజోడు నిలబడదు కదండి...
సత్యమూర్తి

నేడే చూడండి!



జి. వరలక్ష్మి, సంధ్య, కాంతారావు, నాగయ్య, రాజనాల, రమణారెడ్డి, రాజకుమార్ మొదలగువారు నటించినది.



రమాకాంతరావుగారు ఉలిక్కిపడ్డారు!

జేబులోకి వెళ్ళినచేయి అలాగే ఉండిపోయింది. పిడికిలిలో ఇరుకున్న జేబులోని ఆ బరువైన వస్తువు విలవిలలాడింది. మొఖంమీద చిరు చెమట పట్టింది. కాళ్ళు వణికినయి. హృదయం భయంతో మూలి గింది. ఆయన అచేతనులయ్యారు!

తన జేబులోని ఆ పర్సు ఎవరిది?

అది తన జేబులోకి ఏలా వచ్చింది?

కాళ్ళు నిలువలేదు......

క్షణంలో ఇందాక జరిగిన సంఘటన గుర్తు కొచ్చింది......అది— అదేగాదుగదా ఇది?

—ఒక సిల్కు లాల్చీ వేసుకున్న మధ్య వయః స్కుడు కారు ఎక్కబోతూ, "దొంగ! దొంగ!" అని అరిచాడు పెద్దగా రోడ్డుమీద. కన్నుమూసి తెరిచే లోగా జనం చుట్టేశారు.

"ఎక్కడ? ఎక్కడ?"

గం(దగోళమై పోయింది. జనమంతా హడావుడిగా పరుగెత్తారు. 'బీటు కానిస్టేబుల్స్' జనంగుంపులు గూడినచోటుకు ఉరకలు వేశారు. తనూ విచి(తంగా నోరు తెరుచుకొని ఆ దృశ్యంవంకే చూస్తున్నాడు.

నాలుగు నిముషాలు ఎవరి కిష్టమొచ్చినట్లు వాళ్ళు మాట్లాడారు.

దొంగ దొరకలేదు!

పోలీసులు గళ్ళచొక్కా తొడుక్కొని, జుట్టు మొఖంమీద చిందర వందరగా పడుతున్న ఒక యువ కుడిని 'యక్ష (ప్రశ్నల'తో దబాయిస్తున్నారు.

ఆ పర్సు పోగొట్టుకున్న మధ్య వయస్కుడు నిర్లక్ష్యంగా తన చుట్టూ మూగివున్న జనాన్ని చూసి, తలుపు తీసుకొని కారులో కూర్చొని, "పోనియ్!" అన్నాడు.

కారు 'రంయ్‌న' దూసుకుంటూపోయింది.

అందరూ అతడి తీరుకు ఆశ్చర్యపోతూ, అలాగే నిలబడిపోయారు!

ఆ పర్సులో ఏమంతగా డబ్బు లేదేమో అనే అను మానం అందరిలోనూ కలిగింది......

ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు....

ఆ పర్సేకాదుగదా ఇది?

ఆమాట అనుకున్నప్పుడు మరొకసారి కాళ్ళు వణికినయి.

ఇంకా నయం. అది తన జేబులో ఉన్నట్లుగా ఎవరూ చూడలేదు......!

అయినా తన జేబులో కదెలా వచ్చింది?

— 45 పేజీ చూడండి



జరిగిన కథ

రామచంద్రపురవాస్తవ్యుడు ప్రసాదరావుగారి కుమార్తె. నిర్మలకు అజంతా విహారాలు చూచేందుకు సహాధ్యాయినులతో వెళ్తుండగా త్రోవలో కారు చెడిపోయి ప్రయాణం సాగక బాధపడుతున్న ఓ లెక్చరర్ దంపతులతో పరిచయం ఏర్పడుతుంది. లెక్చరర్ దంపతుల మనస్సులో నిర్మల స్థానం ఏర్పరచుకుంటుంది. ఆ లెక్చరర్ భార్య రుక్మిణమ్మగారు నిర్మలకు తన అక్కగారి కుమారుడు ప్రకాశ్ తోను, నిర్మల చెల్లెలు వసంతకు వేట్లపాలెంలోని బడిపంతులుతోను వివాహం జరిపిస్తుంది. ప్రకాశ్ మేనత్తకుమార్తె వసుధ సుధాకర్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్నందువల్ల ప్రకాష్ ఇంట్లో రేగిన కల్లోలం సమసిపోతుంది. నళినీ, కుసుమలకు కూడా ప్రసాదరావుగారు వివాహాలు నిర్ణయిస్తారు.

(గత సంచిక తరువాయి)

"విన్నారండీ — మూడోవా డేమంటున్నాడో"

బుల్లెమ్మ దూసుకుంటూ, తాపీగా చుట్ట కాలుస్తూ దినపత్రికను తిరగేస్తున్న భర్తదగ్గరకి వెళ్తూ అంది.

"ఏమైందేవిటి ?" దృష్టి మరల్చకుండానే అడిగా డాయన.

"మరట... వేరే ఊళ్ళో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడట. అలా దొరక్కపోతే ఆ మిల్లు దగ్గరే చిన్న ఇల్లు చూచుకుని కాపరం మారుస్తాడట."

ఈసారాయన పేపర్ ప్రక్కన బెట్టి, సూటిగా భార్య ముఖంలోకి చూచాడు. ఆయనకు చిన్న కొడుకు శంకరం అంటే అమిత ప్రేమ. నళిని అంటే మిగతా కోడళ్ళ మాదిరికాక కొంచెం ప్రేమగానే ఉంటున్నాడు. అసలు విషయం ఏమంటే అత్త పోరు పడలేక పెద్ద కోడళ్ళిద్దరూ బాధపడుతూ, అటు వేరుపడి సంసారాల నీదే శక్తి లేక, ఇటు అత్తగారి నెదిరించే ధైర్యంలేక విలవిల్లాడి పోతున్నారు. నళిని అలా కాదు. అత్త నెదిరిస్తుంది. తన పనులేవో చేసుకుపోతుంది. అకారణంగా ఆమె తప్పులెంచితే సహించలేదు. కోడళ్లను గూర్చి వేరేవాళ్లతో ఏం చెప్పినా ఊరుకోదు. ఇంటిగుట్టు రచ్చకెక్కించటంతప్ప ఇంకేం లేదంటుంది. తిండి సమంగా పెట్టక పోవటం, చచ్చేటంత చాకిరి చేయించటం, ప్రతి పనికి వంకర బెట్టటంలాంటివి నళిని దగ్గర సాగటంలేదు. నళిని వచ్చాక ఇంట్లో పరిస్థితి కొద్దిగా చక్కబడింది. కోడండ్రకు కాస్త సుఖంగా ఉంది.

ఇంతవరకు భార్య ఇష్టానికేమీ అడ్డుచెప్పని ఆయన చిన్నకొడుకు విషయం వినగానే కాస్త బాధపడ్డాడు. కొద్దిగా కోపంవచ్చింది. కూడ. ఏం చూచుకుని వేరుబోతా నంటున్నాడు ?

"వెళ్లనీయ్. వచ్చే వందా ఏభైతో సంసారాన్నెలా ఈదగలడో నే చూస్తాను. నువ్వేమీ మాట్లాడకు. గప్‌చిప్‌గా చూస్తుండు. నేనంటే ఏమనుకున్నాడో."

అసలు అతని ఉద్దేశం, ఇలా కోపగించుకుని కుమారుని గద్దిస్తే నోరు మూసుకుంటాడని. నాటివిభ్రై చాలక ఎన్ని అవస్థలు పడాలో అంతా వివరించాలి. ఏ ఆధారం లేకపోతే మరి భయపడ కేంజేస్తాడు. ఇంటినీ, ఉన్న భూమిని ఎరగా చూపి

—37 వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

ఆగస్టు నెలలో అత్యవసర కార్యార్థం ఆంధ్ర దేశంపై దండెత్తవలసివచ్చినది. బరంపురం దాకా వెళ్ళి, తిరిగి వస్తున్నప్పుడు రాజమండ్రిలో రెండు రోజులు ఉన్నాను. ఎవరో స్నేహితులు పిలువగా ఒక బృందం పాడితే వినటానికి వెళ్ళాను. ఆ బృందం పాడగా—రెండు దేశీయ గీతాలు, రెండు జానపద గీతాలు—మొత్తం నాలుగు పాటలు విన్నాను. జానపదగీతాలుగాని, లలిత సంగీత ఫక్కీలో దేశీయ గీతాలు కాని పాడటంలో సుశ్రావ్య గాత్ర సంపదతో బాటు సశాస్త్రీయ సంగీత శిక్షణఉంటే "సువాసన వైరజల్లెడు సువర్ణంబు"ను పోలి ఉంటుందని మొదటిసారిగా గ్రహించాను. బృందగానాల్లో ముఖ్యమైనది—పాడేవారందరూ ఒక స్థాయిలో కంఠాలు మేళవించి, వెనుకా ముందూ లేకుండా పాడటం. ఆరోజు వచ్చిన పదిమంది పాఠకులూ చక్కగా వసంత చూత పల్లవ భక్షణముచే శ్రుతి కాబడిన కోకిల కంఠాలలా గొంతెత్తి పాడారు.

ఈ బృందానికి నాయకులు పింగళి ప్రభాకరరావు. వయసులో చిన్నవారైనా శాస్త్రపరిజ్ఞానంలో కాని (వరసలు కూర్చడంలో) అనుభవ పరిపాకంలోగాని చిన్నవారేంకాదని అనిపించింది. వారు తంబురా మీటుతూ, స్వరం కలుపగా, ఆ బృందం వినిపించిన మొదటి పాట గురజాడవారి ప్రఖ్యాత ప్రబోధనా గీతం "దేశమును ప్రేమించుమన్నా." ఈ పాట విఖ్యాత గాయక గాయనీమణులు పాడగ విన్నాను. కాని, రాగమాలికగా ఈ బృందంనోట వచ్చినంత రాణింపు మరెవ్వరి నోటా రాలేదు. ఎత్తుగడ జంఝూటిలో తక్కిన చరణాలు కానడ, మలహరి, ఘూర్జరితోడి, సారంగి, హిందోళ రాగాలలో ఉన్నాయి. మంచి ముత్యాల ప్రోవులో రెండు వెలలేని నీలి ముత్యాలవలె భాసించినవి రెండు చరణాలు. ఒకటి మలహరిలోనున్న "ఈసురోమని". ఈరాగానికి ఆరోహణావరోహణలు సరిమ పదస, సదప మరిస. నేర్పరిచేత ఈ నిషాద గాంధార వర్జ్యమైన ఈ రాగంలో ఎంత విషాదం పలుకనడగలదో గుండెలను ఎలాగ కలచివేయగలదో ఈ పాటను ఒకపరి వింటేగాని తెలియదేమో! "పరుల కలిమి" అను వేరొక చరణం ఘూర్జరితోడిలో ఉంది. ఇది అపూర్వ రాగాల జాబితాలోకే వస్తుందనుకుంటాను. శుభ పంతువరాళిలోని పంచమాన్ని వదిలేస్తే ఈ రాగమవుతుందని ప్రభాకరరావు అన్నారు.

వీరు పాడిన రెండవ దేశీయ గీతం "సాగునదే ధర్మచక్రం" అన్నది. బాలాంత్రపు రజనీకాంతరావుగారి సాహిత్యమనుకుంటాను. ఈ పాటకు వలభిరాగంలో గుర్రపు డెక్కల శబ్దమే లీలగా, లయగా ధ్వనించేటట్లు వరస చేయబడింది. జానపద గీతాలలో మొదట పాడబడినది "పడవ నడపవో" యనే పడవ పాట. మాయా మాళవ గౌళలో చేయబడిన ఈపాట గ్రీష్మ, భాస్కర ప్రచండ మయూఖానల తప్తానికి గోదావరీ తరంగిణి కుమారీ చుంబనఖేల లాలసుడైన అనిలునంత హాయిగా ఉన్నది. మధ్యనున్న సరంగుల గొల్లు "ఓహొహొయ్ ఓహొయ్ ఓహొయ్" వింటుంటే ఏ స్వప్నసీ తీరాలలోనో ప్రియసైకత కుమారుని ఒడిలో తరళ చంద్రికా కన్య చేస్తున్న హల్లీసల్ నృత్య శబ్దమా అనిపించింది. ఆఖరి పాట "గోదారి గట్టుంట ఓదారి మామా" అన్నది. ఫక్తు జానపద సరళి నున్నది. "సిగ్గులో వల పెట్టు భగ్గుమనంగ మగత వెన్నెల లింకు ఇసుక తిన్నెలకేసి" ప్రయాణించటంలోనున్న ఆలోచనా మాధుర్యమంతా ఈ పాట వినటంలో ఉంది.

సినిమాలలో జానపద గీతాలను ఆధారం చేసుకొని తయారు చేసిన ప్రతీ పాట ప్రజాదరణ పొందుతున్న ఈ రోజుల్లో, చవుకబారు హిందీ అనుకరణలను, చెత్తరకం హాస్య గీతాలను రికార్డు చేయించి అపహాస్యం అయేకంటే, ఇటువంటి ఔత్సాహిక బృందాలచే జానపద, దేశీయ గీతాలు రికార్డులుగా ఇప్పిస్తే రికార్డు కంపెనీలకు ఇటు పురుషార్థమూ, అటు పుణ్యమూ రెండూ దక్కుతాయికదా!

* * *

సినిమాలకు పాటలు సిద్ధం చేసేటప్పుడు రచనకన్నా సంగీతానికే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు నిర్మాతలు. సినిమాలను అధికంగా ప్రోత్సహించే సామాన్య ప్రజానీకానికి సాహిత్య ప్రకర్షకంటే సులభంగా నోటి కలవడే వరసపైనే ఎక్కువ మక్కువ ఉంటుందని వారి ఉద్దేశం. కాబట్టే చాలా సినిమా పాటలలో సాహిత్య పాటవంకన్నా సంగీతపు ఆర్భాటమే ఎక్కువ ఉండటం సహజం. అందువలన చక్కని వరుసకు వెలితిగావుండే మాటలు పడినా, విచిత్రంగా చెప్పుకోవలసిన పనిలేదు. కాని, చక్కని గేయ సాహిత్యానికి మారుపేరైనటువంటి తీరైన రచనలకు పేలవమైన వరసలువుంటే చాల విచారించవలసిన విషయం.

మొన్న "సిరిసంపదలు" చూస్తుండగా పాట పాటకూ, మాటి మాటికీ ఈ మాటే అనిపించింది. మొత్తంమీద ఎనిమిది పాటలనుకుంటాను ఉన్నది. సాహిత్యం ఎంత భేషుగా ఉందనుకొన్నారూ! వరసతో వినటానికికాక, విడిగా చదువుకొని భలే అనిపించేటంత. కాని, ప్రతిఒక్కపాటకూ వరసలు చప్పగా ఉన్నాయి. ఆ ఉన్నవాటిలో శాంతకుమారి పాడిన ఒక పాటా, సుశీల, జానకి విడివిడిగా పాడిన "గుడిలో గంటలు", "పువ్వు నవ్వెను" కాస్త నయంగా ఉన్నాయనిపించింది. ఏమైనా ఆటువంటి ఉత్తమ(ఆత్రేయ) రచనల కీడైన బాణీలు లేవు.

అందులో "వేణుగానము" అనే పాట ఉంది. పాట మొదట్లో వినిపించే వాయిద్యమేదో తెలుసా? (మూర్ఛిల్లకుడు) పియానో! కాలేజీలో చదువుతున్న పిల్లలుకదా వేణుగానాన్ని గురించి పాడినా, పియానో వాయిస్తూ, పాడతారని వారి వారి ఉద్దేశమేమో. అయితే ఆ పియానో చివరిదాకా వినపడదేం! మధ్యలో వాయులీనాల కేకిరింతలు, సితారుల, గిటారుల వెక్కిరింతలు. దీంతోబాటు తెరమీద ఆ హీరోయిను బుల్లివడియాలు పెడుతున్నట్లు పియానో మీద వ్రేళ్ళు తిప్పడం, చేతులు నొక్కడం. ఇంత చక్కని రచన ఎందుకూ కాకుండా పోయిందే అని ప్రాణం ఉసూరుమంది. అయినా చక్కని పాటలకు ఇటువంటి వరసలుపెట్టి వాటినీ, శ్రోతలనూ చిత్రహింస చేయటంలోని అంతరార్థమేమిటో!

* * *

ప్రైవేటు రికార్డు ఎన్. 96205.

సంగీత దర్శకులు బి. గోపాలం కంఠం చక్కని కంఠమనీ, వారనుకొన్న సుడులు అవలీలగా తిరుగుతాయనీ, కోరిన సంగతులు సరీగ్గా పలుకుతాయని ఇంతకుముందే వారి గాత్రంతో పరిచయంఉన్న వారందరికీ తెలిసిన విషయమే. తెలియనివారు తెలుసుకోటానికి సులభమార్గం ఈ రికార్డు వినటం. ఇక తెలిసినవారు ఈ పాటికే ఈ రికార్డును కొనిఉంటారులెండి. అది వేరే విషయం.

రెండు పాటలూ ఈ ఏడు కొండల వెంకన్నమీదివే. ఒకప్రక్క "తిరుపతి వెంకట రమణా" అన్నది. రవి రచన. చక్కని మాటలు. రాగం తోపి అయినా, పాట మలుపులో పిలుపులు కొన్ని వినిపిస్తాయి. ఈ రెండు రాగాలు దగ్గరవే. జావళీలవంటి శృంగార గీతాలువుండే రాగాన్ని తీసుకుని ఇటువంటి పాటకనుకూలంగా భక్తిభావరంజకంగా మలచుకొన్న గోపాలం నేర్పు మెచ్చుకోతగ్గది. వాద్యానుసరణ కూడ, చివర వినపడిన గంటల శబ్దముతప్ప, తగిన స్థాయిలో ఉన్నది.

రెండవ ప్రక్క "అభయ మభయమయ్యా" అను వేణుగోపాల్ సాహిత్యం. పొందికైన పదజాలంతో అందరి మన్ననలను చూరగొనేటట్లు వ్రాయబడింది పాట. "ఎత్తు కొండలనున్న, ఎవరు రారనుకున్న, ఎందేగి దాగున్న, వెతికేము వెంకన్న" అని పల్లవి. అనుపల్లవి "భక్తితో చేరేము, మొక్కులను తీర్చేము, వసుధలో వెలసిన వైకుంఠవాస". కల్యాణి రాగం. అక్కడక్కడ వినిపించిన శుద్ధమధ్యమం సాదా కల్యాణి కొక వింత సొబగొన గూర్చింది. గోపాలం కంఠం నచ్చేవారు, భక్తిగీతాలను మెచ్చేవారు, మంచి పాటలంటే మనసిచ్చేవారు, అందరు విని, కొనదగిన దీ రికార్డు.

హిందీ అనుకరణలు, అవకతవక హాస్యగీతాలు మాని, ఇటువంటి పాటలను విడుదల చేసిన హెచ్. ఎం. వి., కంపెనీవారు అభినందనీయులు. ★



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

12-10-1962 శుక్రవారము మొదలు
18-10-1962 గురువారమువరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

బాగా శ్రమపడితే గాని, మీ వ్యవహారాలు ఒక దారికి రావు. మధ్య మధ్య మిత్రులతో విరోధం వచ్చే సూచన లున్నవి. ఇండ్లు, భూములు వృద్ధిచేసే ప్రయత్నాలు కొంచెం మందంగా జరుగుతూ ఉంటవి. మీ క్రింద పనిచేసేవారితో మృదువుగా ఉండటం అవసరం. పదిమందిలో మీ ప్రజ్ఞా ప్రాభవాలను చూపవలసిన సందర్భాలలో పొరపాట్లు రాగల అవకాశాలున్నవి. వృత్తిలో కొంత శ్రమ వృధా అవుతున్నదనే విషయం తెలుస్తూ ఉంటుంది. కాని, మొత్తంమీద ఫలితం బాగుంటుంది. భయపడుతూచేసిన పనులు ఈ సమయంలో బాగా అనుకూలిస్తవి. ధనాదాయం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. మీ దేహసుఖం తక్కువ కావచ్చు. 12, 13 తేదులలో ఖర్చులు సంచాదము.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మనస్సులో అప్పుడప్పుడు అలజడి కలుగుతూ ఉంటుంది. కాని, నిబ్బరంతో మీ క్రియాకలాపాలను కొనసాగించగలుగుతారు. గత కాలంలో జరిగిన పొరపాట్లను జాగ్రత్తగా సర్దుకుని చిక్కులనుంచి బయటపడ గలుగుతారు. వృత్తిలోను, సంఘ కార్యాలలోను అప్పుడప్పుడు కనుపిస్తున్న వ్యతిరేక భావాలు క్రమంగా తొలగిపోయి ధైర్య స్థైర్యాలు కలుగుతవి. కుటుంబంలోనివారికి అనారోగ్యం చేస్తుంది. క్రొత్తవారిని కలుసుకొంటారు. రాజకీయాలు మొదలయిన బాహ్య విషయాలలో అసంతృప్తికరంగా పని చేయవలసివస్తుంది. ఇతరులవద్దనుంచి రావలసిన ధనంకోసం ఎదురుచూసి ప్రయోజనం ఉండదు.

* * *

గ్రహస్థితి

కర్కాటకంలో కుజ, రాహువులు; కన్యలో బుధుడు; కన్య, తులలలో సూర్యుడు; వృశ్చికంలో శుక్రుడు; మకరంలో శని, కేతువులు; కుంభంలో గురువు; మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం మాట్లాడితే పోట్లాట అన్నట్టుగా ఉంటుంది. ప్రయోజనంలేని ఖర్చులు కూడా అధికమవుతవి. ప్రయాణ సందర్భాలలో జాగ్రత్తగా ఉండండి. వృత్తి ఉద్యోగాలలో మోసపు మాటలు చెప్పేవారు తటస్థపడతారు. బుధ, గురువులు మీకు అనుకూలంగా ఉండటంవల్ల మీ హోదా విషయంలోను, ధన విషయంలోను చిక్కులు ఏర్పడవు. దొంగతనంవల్ల నష్టపడటం జరుగవచ్చు. ఈ సమయంలో శక్తికిమించిన ఆడంబరం చేయవలసివస్తుంది. అప్పులు చేయవలసిన ఏ ప్రయత్నము చేయతగిన సమయంకాదు. తగినంత శక్తి సామర్థ్యాలు ఉండి కూడా పరిస్థితుల ప్రభావంవల్ల సర్దుకుని పోవలసి వస్తూ ఉంటుంది. 14, 15 తేదులలో లాభవార్తలు, అధికారుల స్నేహం.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

ఎప్పటికప్పుడు కార్యభారం పెరుగుతున్నా, ధైర్యం, పట్టుదలా మిమ్ములను ముందుకు నడిపిస్తవి. ఎన్ని ఆటంకాలు వచ్చినా, చివరకు మీ వాదమే జయిస్తుంది. శిరస్సుకు సంబంధించిన అవయవాలలో బాధపడతారు. అగ్ని, ఆయుధాలు మొదలయిన వాటిని ఉపయోగించే సమయాలలో జాగ్రత్తగా ఉండండి. ఆదాయం బాగానే ఉంటుంది. అధికారులవల్ల నెరవేరవలసిన పనులు శ్రమపడి జరుపుకొనవలసి ఉంటుంది. వారాంతంలో కోపం తెప్పించగల వార్తలు తెలుస్తవి. కుటుంబంలో అనుకూలత ఉంటుంది. సుఖం లభిస్తుంది. విలువ గల వస్తువులు కొంటారు. 12, 13 తేదులలో గౌరవం, ధనప్రాప్తి.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

దైవికంగా మీ ఆలోచనలకు తగిన అవకాశాలు ఏర్పడుతవి. "ఆడబోయిన తీర్థం ఎదురయిందనే సామెత అనుభవంలోకి వస్తుంది. పుణ్యకార్యాలు సంతృప్తికరంగా నెరవేరుతవి. విద్యా, వినోద రంగాలలో అభివృద్ధి తెలుస్తుంది. సంఘ కార్యాలలో ఇంతకుముందు ఎదురవుతూఉన్న చిక్కులను శ్రమపడి సాధించగలుగుతారు. తెలిసినవారివద్ద అప్పులు చేయటంవంటి పనులకు దిగవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. వృత్తిలో గౌరవంతో

పాటు మీ అభివృద్ధికి కావలసిన హంగులు ఏర్పడు తవి. తప్పులు మీమీద పెడుతూ, నిష్ఠురాలు (వ్రాసే వారు ఉంటారు. అయితే (ప్రత్యక్షంలో వస్తున్న తగాదాలు చాలా భాగం సమసిపోతవి. 16, 17 తేదులలో పాటివారిలో గొప్పదనం, కార్యసిద్ధి.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా,)

మీ మనస్సు ఒక నిర్ణయానికి రావటమే కష్టం. వస్తే మాత్రం ఏవిధంగానూ భిన్నం జరుగదు. ఆర్థికంగా అదృష్టం కలసివస్తున్నట్లు కనిపిస్తూ అందుకో లేకపోతారు. కుటుంబంలో సుఖము, శాంతి లభిస్తవి. విలువగల వస్తువులు కొంటారు. మీ పొరపాట్లవల్ల స్వల్ప కష్ట నష్టాలకు అవకాశం ఉన్నది. ఈ సమయంలో మీ మాట సులభంగా చలామణి అవుతుంది. వ్యాపారాలవంటి వాటిమీద వినియోగించిన ధనం వెంటనే చేతికి వచ్చే అవకాశాలు తక్కువ. ఇతరులకు వాక్సహాయం చేయటంవంటి పనులు చక్కగా నిర్వహించగలుగుతారు. వారాంతంలో పిల్లలకు అనారోగ్య సూచన లున్నవి. 14, 15 తేదులలో తీవ్ర యోచన, ధనలాభం.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ప్రస్తుతం మీ పరిస్థితి ఇతరుల దృష్టిలో బాగానే ఉంటుంది. మనశ్శాంతి మాత్రం ఉండదు. పనుల వత్తిడివల్ల విశ్రాంతి కూడా తగ్గుతుంది. "అడిగే వారికి చెప్పేవారు లోకువ" అనే మాట ఈ సమయంలో మీకు వర్తిస్తుంది. ప్రయాణాలు చేస్తారు. ఒకరికి ఒకమాట చెబితే ఆ ప్రకారం పూర్తిచేసేవరకు ఆందోళన కలుగుతూ ఉంటుంది. దైవానుగ్రహం వల్ల చిక్కుపడవలసిన అవసరం కలుగదు. విలువగల వస్త్రాలు, నగలు మొదలయినవి, కొంటారు. సంఘంలో మీ అంతస్తు పెరుగుతుంది. బుద్ధిబలంతో ముందు ముందు రానున్న సమస్యలకు పరిష్కార మార్గాలను నిర్ణయించుకొనగలుగుతారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. 14, 15 తేదులలో శుభవార్తలు, అనారోగ్య బాధలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మనస్సుకు కొంతవరకు విశ్రాంతి లభిస్తుంది. వృత్తి ఉద్యోగాల నిర్వహణలో మీ అంచనాలు యథార్థం అవుతవి. బంధుమిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. ప్రయాణాలు చేయగల అవకాశాలున్నవి. ఖర్చుల విషయంలో మీరు వెనకకు తగ్గటానికి వీలుకాని పరిస్థితి ఏర్పడుతుంది. పదిమందిలో ఘనంగా ఉన్నారనే విషయం గిట్టనివారు కొందరు మీమీద నిందలు వేయటానికి చూస్తారు. ముందుగా జాగ్రత్త పడటం మంచిది. అనుకోకుండా, వాయిదా పడిన వ్యవహారాలను గురించి నిశ్చింతగా ఉండండి. కుటుంబంలో ఎవరికో ఒకరికి అనారోగ్యం సూచిస్తూ ఉంటుంది. ఎదురు చూస్తున్న వార్తలు సమయంలో అందవు.

* *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారం కుటుంబ విషయాలలోగాని, ఆర్థిక రంగంలోగాని ప్రోత్సాహం కనుపించదు. తాత్కాలికంగా ఉపయోగంలేని విషయాలపైన చర్చలు కొనసాగుతూంటవి. దైవ కార్యాలలోను, వినోద విషయాలలో కూడా పాల్గొంటారు. "ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు" అన్నట్లుగా స్వంత మనుష్యులే పరోక్షంగా మీకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఉంటారు. ఏది ఏమయినా మొత్తంమీద కార్యానుకూలతతోపాటు కొంతవరకు ధన రూపంలో ఫలితం కూడా పొందగలుగుతారు. వ్యవహారరంగంలో ప్రోత్సాహం కనుపించదు. తలవని తలంపుగా ఆదుర్దా కలుగతగిన విషయాలు తెలుస్తవి. వృత్తిలో సాహసం చేయలేకపోతారు.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

వృత్తిలో బాధ్యత వహించి పని చేయవలసి వస్తుంది. ఫలితం బాగానే ఉంటుంది. కాని, ముందు ఏమి జరుగుతుందోననే ఆందోళన పట్టుకుంటుంది. కాని పనులను గురించి పరితాపపడవద్దు. "అదీ మన మంచికే" అనే మాట తెలుసుకోగలుగుతారు. మీరు మాటలలో తొందర చూపటంవల్ల ఎదటి వారికి అనుమానాలు రాగల అవకాశాలున్నవి. విశేషంగా పెట్టుబడిపెట్టి ఆరంభించవలసిన పనులను వాయిదా వేయటం మంచిది. సాధ్యమైనంతవరకు ఎదటివారికి చనువు ఈయకుండా పనులు నెరవేర్చుకొంటూ ముందుకుపోవటం మంచిది. ఆర్థిక స్థితి బాగుంటుంది. 12, 13 తేదులలో మిత్ర లాభము, వినోద కార్యక్రమాలు.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

కొన్ని ముఖ్య విషయాలలో గ్రహస్థితి బాగా ఉన్నది. మనోధైర్యం బాగుంటుంది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. కోర్టు, కచేరీలలో కార్యభారం పెరుగుతూ పోతుంది. వృత్తి ఉద్యోగాలలో ఎదటివారిని మంచిచేసుకొంటూ మీ పనులు నెరవేర్చుకొంటారు. ధనాదాయం ఇంతకుముందుకన్నా బాగుంటుంది. ఈ సమయంలో మిమ్మలను స్తోత్రం చేస్తూ మాట్లాడేవారి విషయంలో జాగ్రత్తతో మెలగటం అవసరం. అధికారులతో తగాదాలు వచ్చేటట్లు కనిపించినా వాతావరణం క్రమంగా చల్లబడుతుంది. శ్రమను సహించి పనిచేయగలుగుతారు. సంఘ కార్యాలలో అడుగడుగునా ఆటంకాలను ఎదుర్కొనవలసివస్తుంది.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధర 14, 15 తేదులలో గిరాకి రావచ్చు. వెండి ధర వారాంతంలో పెరుగుతుంది. వేరుశనగపప్పు ధర కొంచెం మందంగా ఉంటుంది. నూనెధర స్థిమితంగా నిలుస్తుంది. నూవులధర 12, 13 తేదులలో పెరిగి, తగ్గే అవకాశాలున్నవి. మాల్ట ధర వారాంతంలో మందీ వస్తుంది.

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఒకరిని నొప్పించకుండా పనులు జరుపుకొనవలసిన సమయం. కుటుంబంలోని చికాకులవల్ల ఉద్రేకం అధికమవుతుంది. వ్యవహారరంగంలోగాని, వృత్తి వ్యాపారాలలోగాని పనులు ఆగకుండా సాగించగలుగుతారు. అయితే శ్రమ అధికం. ముఖ్యమైన కాగితాలు సమయంలో లభించక ఆదుర్దాపడతారు. మొత్తంమీద ఏదో ఒక విధంగా మీ బాధ్యతలను నెరవేర్చుకొంటారు. వారాంతంలో మీ ఆరోగ్యం తగ్గే సూచనలున్నవి. ఇతరుల తగాదాలలో జోక్యం కలిగించుకొనవలసివస్తుంది. 16, 17 తేదీలలో శుభవార్తలు, అకస్మాద్ధన ప్రాప్తి.

"అయ్యా! మీకు పెళ్ళైందా?"
అని అడిగింది ఒక అందాలభామ సుబ్బారావును.
"అవలేదన్నాడు" ఆశగా.
"సరే! అయితే కాస్త కాల్లో ముల్లు విరిగింది తియ్యండి... మీ ఆవిడ ఏమీ అనుకోదు లే"
అన్నదామె.

కోకిల, (బరంపురం)

విజ్ఞానదీపిక

ఇంటింట గ్రంథమాల



చందాదారులుగా చేరండి!
ఇంటింట గ్రంథాలయాలను ఏర్పరచుకోండి!!

అందరకూ అందుబాటులో నున్నపథకం

1,00,000-00

రూపాయిలు బహుమతులుగా పొందండి!

అర్థమూ పరమార్థమూ కలిసినపథకం

పిన్నలూ, పెద్దలూ, పురుషులూ, స్త్రీలూ అందరినీ తృప్తిపరచే పథకం

అదనపు లాభాలూ, బహుమతులూ వచ్చే పథకం

పండ్రెండు మాసాలలో రూ.60,లుకట్టండి!

సులభపద్ధతిలో, అధికఫలంతో, వినోదం, విజ్ఞానం, వికాసంపొందే పథకంలో భాగస్వాములుకండి!

విశాలాంధ్ర ప్రచురణాలయం ఈ పథకాన్ని నిర్వహిస్తున్నది

పేళ్ళుతరబడి అనుభవం.
వ్యాపార నియమాలకు, నిజాయితీకి పేరుగాంచి, 475 పుస్తకాలను స్వంతంగా ప్రచురించి,
వందల ప్రచురణకర్తల, వేలసంఖ్యలోగల పుస్తకాలను పంపకం చేస్తున్నది.
ఈ పథకం సక్రమంగా, నమ్మకంగా జరుగుతుందనే దాని కిదే హామీ!



సాధారణ పౌరుడు,
సాహిత్యాభిలాషి,
కవి, కళాకారుడు,

రాజకీయవేత్త, శాస్త్రకారుడు,
విద్యార్థి, ఉపాధ్యాయుడు,
కార్మికుడు, కర్షకుడు

మీరెవరైనాకావచ్చు

మీ
అభిరుచులు,
అభీష్టాలు,
అభిప్రాయాలు
ఏవైనాకావచ్చు.



తెనుగు, ఇంగ్లీషు పుస్తకాలు,
దేశీయ, విదేశీ
సోవియట్, చైనా, జర్మనీ
వగైరా దేశాల
ప్రచురణలు

నవలలు, నాటకాలూ, కథలూ, గాథలు,
గేయాలూ, సాహిత్యం, చరిత్ర, వైద్యం, విజ్ఞానం,
ఇంజనీరింగ్, భౌతిక, రసాయనశాస్త్రాలు;
ఫొటోగ్రఫీ, అర్థ, న్యాయశాస్త్రం వగైరా గ్రంథాలు
పంచరంగుల బొమ్మలతో బాలబాలికలకు
వినోదం విజ్ఞానం వికాసం కలిగించే
వందల కొలది బాలసాహిత్యం

గురజాడ, గిడుగు, శరత్,
ప్రేమచంద్, టాగూర్,
టాల్‌స్టాయి, గోర్కీ,
గొగోల్, పుష్కిన్ మొదలగు
సాహితీ సామ్రాట్టుల రచనలు

మీరు కోరిన
మీకునచ్చిన
మీరుఎంచుకున్న

మీ అందరి వాంఛలను తీర్చగల వందకు పైగా నున్న ప్రచురణకర్తల రెండువేలకు పైగా నున్న పుస్తకాలనుండి, ఇంగ్లీషు తెలుగు పుస్తకాలను ఈ పథకం ద్వారా పొందవచ్చు.

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!







సరూ ప్రేమగాథ

అనగనగా ఒక ఊరూ
ఊరికి ఉత్తరాన కోనేరూ
కోనేటి గట్టుకు షికారూ
ప్రతిరోజూ వస్తుంది 'సరు.'

మొదట సరూని చూసి బేజారు
ఆ తర్వాత మాటల్లో కంగారు
పరీక్షగా చూశాడు కళ్ళ తీరు
కలిగింది రవిలో హుషారు.

ఇద్దరూ కలిసి వెళ్లారు బజారు
అప్పుడే చూపించింది వానజోరు
వెంటనే ఎక్కేశారు అద్దె కారు
ఆరోజుకు విడిపోయారలా వారు.

శ్రద్ధగా చదువుతున్నారా? మీరు
తర్వాత జరిగిన కథ వేరు
గంటయ్యని సరోజ తండ్రి పేరు
అతగాడు గడించెను లక్షలు ఆరు.

అల్లునికోసం గంటయ్యగారు
గాలిస్తున్నారు ఊరు ఊరు
రవి సరోజల ప్రేమ తీరు
ఆయనకు చెప్పే కవి ఎవరు?

సరోజను ప్రేమించిన దొకరు
సతిగా పొందినది వేరొకరు
ఈరకం కథ లనేకం చదివారు మీరు
ఆ రకం విషాదగాథే ఇది కూడా
అనుకోండి మీరు.

వి. రామకృష్ణంరాజు (పాందువ్వ)


ఎంత తారుమారు?

కలవారి అల్లుడు కలడు కామయ్య
కావిడెత్తుక నీళ్ళకని వెడలబోగా
అంతలో వచ్చెను అతని పెద్దక్క
కాళ్లకు నీళ్లిచ్చి, కన్నీరు నింపె.
"ఎందుకీ కన్నీళ్లు ఏమి కష్టాలు
తుడుచుకో తమ్ముడూ దువ్వుకో జుట్టు
కన్నీళ్లు తుడుచుకొని ఎక్కు సైకిలును
పోయి మీ వారితో చెప్పి రావయ్య."
"పట్టెమంచముపైన పడుకొన్న అత్తా
మా అక్కలొచ్చారు నన్నంపుతారా?"
"నే నెరుగ నే నెరుగ మీ మామ నడుగు."
"పప్పు రుబ్బే తండ్రి ఓ మామగారా!
మా అక్కలొచ్చారు నన్నంపుతారా?
"నే నెరుగ, నే నెరుగ మీ అన్న నడుగు"
"వంటచేసే అయ్య ఓ అన్నగారా!
మా అక్కలొచ్చారు నన్నంపుతారా?"
"నే నెరుగ, నే నెరుగ మీ వదిన నడుగు."
"నావల్సు చదివేటి వదిన! పెదవదిన!!
మా అక్కలొచ్చారు నన్నంపుతారా?"
"నేనెరుగ, నే నెరుగ నీ యిల్లాలి నడుగు"
"టాయిలెట్టవుతున్న రాణీ! నా రాణీ!!
మా అక్కలొచ్చారు నన్నంపుతారా?"
"నాన్సెన్సు", పీల్లేదు కావిడేసుక పో!"
గత్యంతరములేక కామయ్య అపుడు
కావిడేసుకునిపోయె కన్నీటితోడ.

జిడ్డు ఉమాపతిరావు (విశాఖపట్నం)


బ్రతుకు నేర్పు

ఆఫీసరు మనవాడైతే,
అధికారుల ఆదరముంటే
పనిబరువును తప్పించుకుంటాం
ప్రమోషన్లకు ప్లానులు వేస్తాం
కొత్త పిక్చరు రిలీజ్ ఐతే,
క్యూకొండవీటి చేంతాడయితే
చీకట్లో టికెట్లును కొంటాం
ఫస్టు షోకే సినిమా చూస్తాం.



మినిస్టర్ల మచ్చిక ఉంటే
'సంతకం' మాత్రం చేయను వస్తే
ఎలెక్షన్లలో నిలబడిపోతాం,
'ఎమ్మెల్లే'గా చలామణి ఔతాం.
పాకెట్‌లో 'మనీ' కరువైతే,
వీధుల్లో ఓ 'ఫ్రెండ్' అగుపిస్తే
హోటల్లోకి దారితీస్తాం
'బిల్లు' వాడి నెత్తిన వేస్తాం.
'కాలేజీ' బందైపోయి
'పబ్లిక్' పరీక్ష పరుగున వస్తే
'మార్చి'కి మేం బోల్తా కొడతాం
'సెప్టెంబరు'లో మళ్లీ కూర్చుటాం.

—ధ శారదా(ణ (బళ్లారి)



హఠాత్తుగా బస్సు ఆగింది!

విశ్వనాథంగారు ఆ కుదుపుకి తూలిపడి తమాయించుకుని, కళ్లజోడు సవరించుకొంటూ 'ఏం జరిగింది ?' అన్నారు.

ఇందిర తన తలని రోడ్డువైపుకి పెట్టి చూచింది.

"మన బస్సే కాదు. మనముందు నాలుగైదు లారీలుగూడా ఆగిఉన్నాయి నాన్నా!" అన్నది.

కండక్టరు, డ్రైవరుతోపాటు కొంతమంది ప్రయాణీకులు క్రిందికి దిగారు. లారీలు ఆగిన చోటుకి వెళ్లారు.

అయిదు నిమిషాలు జరిగిన సంగతేమిటో తెలీక పోవడంతో బస్సులో మిగిలిఉన్న ప్రయాణీకులు ఆదుర్దా ప్రకటిస్తున్నారు.

బస్సు దిగాను. సిగరెట్టు ముట్టించి అటు వైపు కదలబోతుండగా కమలాకరం ఎదురొచ్చాడు.

"ఆ ముందు రోడ్డుకి గండి పడిందిట చూస్తారూ! అటు బస్సు లటు, ఇటు బస్సు లిటు ఆగిపోయాయి" అన్నాడు.

"మరి అలాగైతే మన ప్రయాణం?"

"అక్కడే కంట్రోలరూ వగైరా లున్నారు. వాళ్లను కనుక్కుని చెప్తానన్నాడు కండక్టరు. రండి. లోపలికెళ్లి కూర్చుందాం."

కమలాకరం ఈవార్త నందజేయగానే నా కేదో దిగు లనిపించింది. హైదరాబాద్‌లో అర్జంటు పనంటూ లేకపోయినా, నాకోసం ఎదురుచూచే పూర్ణంగాడి పని మంచి ఇరకాటంలో పడుతుంది. అనవసరంగా వాడికి చాలా శ్రమ నిస్తున్నానేమో ననిపించింది.

సిగరెట్టు బూటుక్రింద పడేసి నలిపాను. మరికొంతసేపు అక్కడే నిలబడి, బస్సెక్కాను. కమలాకరంబస్సులోవాళ్లందరికీ అక్కడేం జరిగిందోవివరించి చెబుతున్నాడు. అందరూ 'అరెరె'అని ఎంతో ఖిన్నులైపోతున్నారు. పాపం వాళ్ళకి హైద్రాబాద్‌లో ఎన్నెన్ని పనులున్నాయో ఏమో మరి!

విశ్వనాథంగారు కమలాకరానికి విసుగు పుట్టేంతవరకూ ప్రశ్న లడిగి, సరైన సమాధానా లొచ్చాయని తృప్తిపడి—తర్వాత కుమార్తె వైపు తిరిగి తీరుబడిగా పకపకా నవ్వేశారు.

ఆయ నలా నవ్వడం చిత్ర మనిపించింది. ఆయ నవైపు తిరిగాను.

"ఏమోయ్... నీకేమైనా అర్జంటు పనుందా?" నన్నడిగారు.

నవ్వి వూరుకున్నాను.

"దారి మధ్యలో ఇలాంటి అవాంతరా లొస్తుంటేనాకు మహా సరదాగా ఉంటుందనుకో" అని మళ్లీనవ్వేశా రాయన.

"ఊరుకో నాన్నా ... మరీను" ఇందిర విసుక్కుంది

"నిజమమ్మాయ్! అంతెందుకూ ?" నేను సర్వీసులో ఉండగా ఒకసా రేమైందనుకున్నావ్. జీప్‌లో నాతోపాటు ఇద్దరంటే ఇద్దరేకానిస్టేబుల్సు ఉన్నారు. పోతూన్న జీప్ కాస్తా—" ఆయన తన కథంతా చెప్పేవారేగాని — ఎవరూ వినిపించుకోడం లేదనో, లేక దిక్కు మొహాలతో తిరిగొస్తున్న ప్రయాణీకుల్ని ఏం జరిగిందో అడిగి తెలుసుకుందామనో — ఆగిపోయారు.

"ఏం నాయనా! ఏం జరిగిందిట ?" అని వాళ్లల్లో ఎవర్నో అడిగారు.

"జరగవలసినదంతా జరిగింది. గండి పడింది. కొంపతీసింది" అన్నా డతను చేతి రుమాలుతో మొహం తుడుచుకుంటూ.

"కండక్టరేమన్నాడు ?" బస్సులో ఉన్నవా రెవరో అడిగారు.

"అతను మాత్రం ఏం చేస్తాడు చెప్పండి. ఏదో మార్గం ఆలోచిస్తామని చెప్పాడు." దిగిన ప్రయాణీకుల్లో ఒకాయన సమాధానం ఇచ్చాడు.

విశ్వనాథంగారు చుట్ట ముట్టించారు. బస్సంతా ఒక్కసారి కలయజూసి అన్నారు ....



"నేనా రోడ్డుమీద నిలబడతా నమ్మాయ్! ఇక్కడ బొత్తిగా గాలి రావడంలేదు." అని దిగి పోయారు.

"అసలింతకీ ఎవ రీయన ?"

"ఎవరో రిటైర్డు పోలీసాఫీసరుట."

"కనిపిస్తూనే ఉంది నాలకం."

—విశ్వనాథంగారు దిగి వెళ్లిన తర్వాత, ఆయన గురించి గుసగుసలు ప్రారంభ మయినాయి. ఇందిరకు ఇవన్నీ వినిపిస్తూన్నా వినపడనట్టు నటిస్తున్నది.

కమలాకరం తన పక్కనున్నాయన్తో ఈ బస్సుల గురించీ, వాటి లోపాలు గురించీ చెప్తున్నాడు. రోడ్డు మధ్య గండి పడటమేమిటీ ? నెపం కాస్తా బస్సుయాజమాన్యం మీద తొయ్యడ మేమిటీ? అతని వరస చూస్తుంటే నాకు చిరాకనిపించింది.

బస్సులో జరుగుతూన్న ఈ చిన్నసైజు గలాటాలో తనకేమీ పాత్ర లేదన్నట్టు ముభావం వహించాడు, ఇందిర—వాళ్ల సీటు వెనగ్గా కూర్చున్న సూటాయన ! ఇంత ప్రయాణంలోనూ అతను నోరు విప్పి ఒక్క చిన్న మాటైనా అనలేదు. హెమింగ్వే నవల చదవడంలో పూర్తిగా మునిగి పోయాడు. అప్పుడప్పుడూ చుట్టుప్రక్కల చూస్తూ.

మరో పది నిమిషాలు గడిచేసరికి బస్సులో ఉన్నవాళ్లందరూ విసుక్కోడం మొదలెట్టారు.

"ఆ కండక్ట రేమయ్యాడు ? మనల్నిలా వదిలేసి అతని కేవిటా పెత్తనాలూ ?"

"నే చెప్పట్లుంచో చూస్తున్నాను. ఎందుకలా కండక్టరుమీద విరుచుకు పడతారు ? ఓ ప్రక్కనే ఈ ప్రయాణం ఎలా పూర్తిచేయడంరా భగవంతుడా అని—పాపం—అతను. దిగులు పడుతూంటే మరో పక్కన మీరేమోని—"

"కండక్టరు మీకు చుట్టమా ఏమిటయ్యా ? వత్తాసు పలుకుతున్నావ్ ?"

"లేకపోతే ఏమిటండీ ? అతను మాత్రం ఏం చేస్తాడు ?"

"ఏదో చెయ్యాలని ఎవ రేడుస్తున్నాడూ—ఏం జరిగిందో చెపితే చాలదూ ?"

"ఊరుకోండి మాష్టారూ ! మధ్య మీ రెందుకూ పోట్లాడుకుంటారు ?" కమలాకరం పోట్లాడుకుంటూన్న (పొరపాటైతే, మాట్లాడుకుంటూన్న) ఆసాములు ఇద్దర్నీ వారించాడు. ఆ తర్వాత కాసేపటికి యిద్దరూ రాజీపడ్డారు.

సూటూవాలావైపు చూశాను. అతను ఇందిరతో ఏదో నెమ్మదిగా చెప్పాడు. ఆమె వినిపించుకోనట్టు ముభావం వహించి, తర్వాత చిరాకు ప్రదర్శించింది. ఆశ్చర్యపోయాను.

మొత్తానికి అతను ఘటికుడేను. కాకపోతే అలా విశ్వనాథంగారు బస్సు దిగిన సమయం చూచి, ఆమెను మాటాడించడ మేవిటి ? సూటు ధరించి నంత మాత్రాన రాదు సంస్కారం.

"సిగరెట్లు అయిపోయాయి. ఈ అడవిలో ఎంకెక్కడ దొరుకుతాయి. చచ్చాన్రా భగవంతుడా" కమలాకరం నాకు వినిపించేలా భగవంతుడ్ని ఉద్దేశించి స్వగతం లాంటిది పలికాడు.

"కాల్చండి." సిగరెట్టు పాకెట్టు అతని ముందుంచాను.

"వద్దులెండి. బస్సు కదిలిన తర్వాత—"

"ఫర్వాలేదు తీసుకోండి."

"థాంక్సు." అతనో సిగరెట్టు తీసుకుంటూ అన్నాడు.

సిగరెట్టు ముట్టించి గట్టిగా పొగ వదులుతూ. "కాబట్టి—ఇప్పుడీ అవస్థ కూడా ఒకానొక అనుభవం ! ఏమంటారు ?" అన్నాడు.

అవునన్నట్టు తలూపాను.

సూటువాలా చివాలున లేచి నించున్నాడు. కిందికి దిగి వెళ్లిపోయాడు. అతను వెళ్లిన తర్వాత కమలాకరం అన్నాడు—

"బలే చిత్రమైన మనుషు లుంటారు మాష్టారు ! ఆవతల కొంపలంటుకుపోతున్నా మన కెందుకులే అన్నట్టు ఏమీ పట్టనట్టు కూర్చుంటారు. ఈరకం వాళ్లంటే నాకు గిట్టదు. బెజవాడ నుండి చూస్తున్నాను—ఇన్నిసార్లు మన మందరం కలిసి కాఫీలు తాగామా ? కమ్మగా కబుర్లు చెప్పుకున్నామా ? పరిచయాలు చేసుకున్నామా ? —చూడం డతన్ని, పెట్టి బద్ధావతారం ! అక్కడికీ రెండు మూడు మాట్లు నేనే పలుకరించాను. ఎంతవరకు వెడుతున్నారూ, మీ ఆని అడిగినదానికి ఒక్క ముక్కతో సమాధానం తప్ప మళ్లీ నోరెత్తలేదు. దీన్నే మంటారు ? ముభావమా, లేక తలతిక్కా ?"

"పోనిండి. అది అతని తత్త్వం. ఇంతమాత్రానికే మన కొచ్చిపడిన నష్టం మేముంది ?"

"మంచిమాటన్నారు."



ఆ సూటువాలా ఎంత ముభావంగా ఉన్నాడో ఈ కమలాకరం అంత వాగుడుపిట్ట. ఇతనికీ సరైన జోడు విశ్వనాథంగారు. బందరు నుండి ఇంతవరకు వాళ్లిద్దరూ నవ్వుకుంటూ మాటాడుకున్నారు, వాళ్లిద్దరి మధ్యా ఇంతకుమునుపే పరిచయం, చనువూ ఉన్నట్టు. బస్సు రొదలో ఒకళ్లమాట మరొకళ్లకి ఎక్కడ వినిపించదోనన్న దిగులుకొద్దీ గొంతు చించుకుని మాటాడుకున్నారు. కమలాకరం యువకుడు కాబట్టి అంత గట్టిగా మాటాడినా అర్థ మున్నది. విశ్వనాథంగారు అంత వయస్సులోనూ కుర్రాడిలా మాటాడాలంటే ఎంత ఓపిక కావాలి ? ఆశ్చర్యమే మరి !

విశ్వనాథంగారిని గురించి నాకు పెద్దగా తెలీదు. అలాగే మిగతావారి గురించీను. బెజవాడలోనూ, జగ్గయ్యపేటలోనూ, సూర్యాపేటలోనూ కలిసి కాఫీలు తాగడం మూలంగా పరిచయమయ్యారు విశ్వనాథంగారు, ఇందిర, కమలాకరమూను.

విశ్వనాథంగారి స్వీయ చరిత్ర వినేవాడికి నిజంగా ఓ పరీక్షే. ఆదీ, అంతూ ఉండదు. ఎదుటివాడి ఇబ్బందిని గమనించకుండానే మాటాడేస్తుంటారు. ఎవరో కమలాకరంలాటి నిబ్బరంగల మనిషి (నాలాటి మొహమాటస్తుడూ) తప్ప మరొకడైతే ఒక అరగంటలోనే ఆయనకు దూరంగా ఉండాలని కోరుకుంటారు.

ఆయన రిటైర్డ్ పోలీసాఫీసరు. కంటి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదు వెడుతున్నారు రెండో కుమార్తె ఇందిరతోపాటు. హైదరాబాద్‌లో పెద్ద కూతురు (వనజ అని చెప్పినట్లు జ్ఞాపకం) ఉన్నదట. అల్లుడు సెక్రటేరియట్‌లో ఉన్నతోద్యోగిట. మళ్లీ ఓ నెల రోజుల్లో ఇంటి కొచ్చేస్తారట విశ్వనాథంగారు. బందరు దగ్గర ఓ చిన్న పల్లెటూరు ఆయన స్వగ్రామం.

ఇందిర క్రితం ఏడాదే బి. ఏ. పాసయిందిట, అంతకంటె ఇంకో వివరం తెలీదు.

కమలాకరం గురించి తెలుసుకున్నది—అదీ విశ్వనాథం గారితో చెప్పగా విన్నది — అతను బాగా డబ్బూ దస్కం ఉన్న ఓ ధనికుల ముద్దుబిడ్డడు. ఏకైకపుత్రుడు. హైదరాబాద్‌లో సరదాగా ఓ వారం రోజులు 'ఖర్చు' చెయ్యటానికి వస్తున్నాట.

చిత్ర మేమిటంటే—ఈ కాఫీల పరిచయం మమ్మల్ని బాగా దగ్గర చేసింది. ఒకరి చిరునామా ఒకరు పుచ్చుకున్నాం. ఈ స్నేహాన్ని ఇలాగే కొనసాగించాలని అనుకున్నాం.

[నాతోపాటు ప్రయాణం చేస్తున్న వాళ్ల గురించి ఇంత రాయడానికి కారణం లేకపోలేదు. అసలు వాళ్ల గురించే ఈ కథ రాయడం జరుగుతుంది. క్షమించాలి—ఈ కథ శీర్షిక 'నలుగురు'— అని కదూ రాశాను. ఇప్పటి వరకూ మీకు పరి

చయం చేసింది ముగ్గుర్నీ. నాలుగో అతను ఆ సూటువాలా ! అతని గురించి నాకూ తెలీదు గనక కథ మొదట్లో — మీకు చెప్పనేలేదు. ఇక కథ చదవండి.]

—ఉసూరుమంటూ కండక్టర్నూ, తదితరులూ వచ్చారు. బస్సులోనున్న జనమంతా ఒకేసారి అడిగారు.

"ఏం తేల్చారు ?"

"ఈ రాత్రికి ఇక్కడే జాగారం చెయ్యాలి" అన్నాడు కండక్టరు.

"చచ్చాం పో .... ఇంకా వేరే మార్గం లేదుటయ్యా."

"ఉంది. తెల్లవార్లూ ఇక్కడ ఉండటాని కిష్టపడనివాళ్ళూ, అర్జంటు పనులున్నవాళ్ళూ—లారీలు బోల్డు వస్తున్నాయి— ఇక వాటిలో పోవడమే మార్గం" కండక్టరు వెంట ఉన్న ఓ ప్రయాణికుడు అన్నాడు.

"అయితే డబ్బు వాపసు ఇవ్వబడదు" అన్నాడు కండక్టరు.

"డబ్బు సంగతి అలా ఉంచు. లారీలైనా ఈ గండి నెలా దాటి వెడతాయి?"

"భువనగిరి మీద నుండి వెడతాయట. ఎవరైనా నాతోపాటు వచ్చేవాళ్ళుంటే రావచ్చు." అన్నాడు వెనకటి ప్రయాణికుడు.

"పోనీ మన బస్సునే అటునుంచి మరలిస్తే!"

"మా కంట్రోలరు అందుకు వప్పుకోలేదు సార్!" అన్నాడు కండక్టరు.

మిగతా వివరాలన్నీ కండక్టరు వెంట వచ్చిన ప్రయాణికుడు చెప్పి తన వస్తువులేవో చేతో పట్టుకుని వెళ్ళిపోయాడు. అతనో్తపాటు మరో యిద్దరు కూడా వెళ్ళారు. కండక్టరు తన ట్రే వగైరాలను బస్సులో పెట్టి డ్రైవర్‌తోపాటు కలిసి దూరాన ఉన్న ఓ చెట్టుక్రింద కూర్చుని సిగరెట్లు కాల్చుకోవడం మొదలెట్టాడు.

ఈ వరస చూచిన కమలాకరం వళ్ళుమండిపోయింది కాబోలు—

"కండక్టరికేం—నిశ్చింతగా సిగరెట్టు ముట్టిస్తాడు. బాధపడేది మనమేగా. రండి విశ్వనాథంగారూ! మనం కూడా ఏ లారీయో ...."

"నో .... నో .... నే నలా వచ్చేవాణ్ణి కానోయ్ కమలాకరం ! నేను ఛార్జీ చెల్లించాను. రేపు కాదుగదా మరో నాలుగు రోజులకి బయలుదేరినా నే నీ బస్సుమీదనే వెడతాను."

"సరే .... నేనూ అలాగే చేస్తాను." అన్నాడు కమలాకరం.

"నీకు తెలీదు గాని—అనుకోకుండా యిలా దారి మధ్యలో ఓ అడవిలాటి ప్రదేశంలో రాత్రి సమయంలో మజిలీ చెయ్యడమంటే ఎంత సరదా అనుకున్నావ్. బలేగా ఉంటుంది. అమ్మా ఇందూ—ఆ ఫ్లాస్కు ఇల్లా పట్రా తల్లీ."

విశ్వనాథంగారూ, కమలాకరం, ఇందిరా—ముగ్గురూ ఓ చెట్టుక్రింద కూర్చుని మాటలాడుకుంటున్నారు. వాళ్ళ క్కాస్త అవతల ఓ పది అడుగుల దూరంలో మరో చెట్టుక్రింద కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాడు సూటువాలా !

నలుగురు

నాకేం చెయ్యాలో తోచడంలేదు. అలా ఒకసారి గండి పడిన చోటుకి వెళ్ళాను. అక్కడ కంట్రోలరు కూలీలను హడావిడిగా కేక లేస్తున్నాడు. అప్పటి కప్పుడే మట్టి బస్తాలు, రాళ్ళు, ఇసకా తెప్పించేస్తున్నాడు. రెండు లారీలు మాట్లాడుకుని యిసుక తెప్పించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

హైదరాబాద్ ఇక్కడికి దాదాపు ఎనభై మైళ్ళ దూరంలో ఉన్నది. తెల్లవారితేనేగాని మా బస్సు తిరిగి బయలుదేరదు. అంతవరకూ ఈ రోడ్డు మీద ఎక్కడ పడిఉండటం ?

రెండు ఫర్లాంగుల దూరంలో ఆరు, ఏడు పెంకుటిళ్ళు ఓ గుంపుగా ఉన్నాయి. గమ్మత్తేమిటంటే హైదరాబాద్‌కు పోయే దార్లో ప్రతీ పదీ ఇరవై

గుమాస్తాతో ఆఫీసరు :

ఏమోయ్! ఇంతకు క్రితమే ఎవరో వచ్చి, నీకు ఒంట్లో బాగా లేదు. సెలవిప్పించమని చెప్పావని చెప్పి వెళ్ళాడు?

గుమాస్తా : హీ...హీ... వాణ్ణి రేపొచ్చి చెప్పమన్నానండి. మర్చిపోయి ఈ రోజే చెప్పా డనుకుంటానండి.

కె. రంగారావు (మద్రాసు)

మైళ్ళకి డజనిళ్ళు చొప్పున ఒక గుంపుగా ఉంటాయి. అదే ఒక చిన్న గ్రామం అనుకోవలసి వస్తుంది మరి.

రాత్రికంటూ ఉండాల్సివస్తే ఆ యిళ్ళల్లో ఏదో ఒక ఇంట్లో తల దాచుకోక తప్పదు. దాని కోసం తొందరగా ఆ యింటివారి నెవర్నయినా కలుసుకుని మాటాడుకోవాలి.

బస్సుదగ్గరకు వచ్చి, సూటుకేసు తీసుకుని కిందికి దిగాను. విశ్వనాథంగారు చప్పట్లు చరుస్తూ నన్ను పిలిచారు. నా రాకను గమనించిన సూటువాలా నావైపు ఒకసారి చూచి మళ్లీ పుస్తకంలో తల దూర్చాడు. అతని పద్ధతికి నవ్వు వచ్చింది.

"ఏమయ్యా రావూ ! సాక్షాత్తు మమ్మల్నిక్కడ వదిలిపెట్టి ఎటు షికారుకు బయలుదేరావూ ?"

చెప్పాను.

"అప్పుడే ఏం తొందర వచ్చిందనీ ? అందరం కలిసే వెళ్లి ఎవర్నో ఆశ్రయం అడుగుదాం. తప్పుతుందా మరి. కూర్చో."

కూర్చోక తప్పిందికాదు.

"ఆ .... అన్నట్టు హైదరాబాద్‌లో ఎక్కడికెళ్ళాలో ?"

"చిక్కడపల్లి"

"అరే...మేమూ అక్కడికే....ఎవరింటికో ?"

"పూర్ణచంద్రరావని టెలిఫోన్స్ ఆఫీసులో పని చేస్తుంటాడు."

"పూర్ణచంద్రరావా ? అంటే ఆ కరణాల కుర్రాడు. బక్కగా, తెల్లగా"—

అవునని తలూపాను.

"స్నేహితుడా ?"

"బంధువు కూడాను."

"అలా చెప్పు. అతనిల్లు కూడా సరిగ్గా మా అల్లుడిగా రింటి పక్కనే—ఓ డాబాలో పోర్షను తీసుకున్నాడు. ఇంతకీ నీకా ఇల్లు తెలుసునా ?"

"తెలీదు."

"అయినా ఫర్వాలేదులే. నేను తీసు కెడతాను. ఆ .... అన్నట్టు ఏం పనిమీద వెడుతున్నావ్ ?"

"పనంటూ ప్రత్యేకంగా ఏమీ లేకపోయినా—"

"ఏంపనీ లేకపోవడ మేమిటయ్యా ?"

"అక్కడ కొందరు రచయిత లున్నారు. వాళ్లను కలుసుకోవాలని—"

ఈ సమాధానం విని ఆయన గట్టిగా నవ్వేశారు. ఆగి ఆగి నవ్వుతున్నారు. తర్వాత అడిగారు.

"బలే .... ఇదేం పనయ్యా రావూ ! రచయితలను కలుసుకుంటావ్!" మళ్లీ నవ్వారు.

నాకు చిర్రెత్తుకొచ్చింది. ఏమి టీయన ఉద్దేశ్యం! రచయితలంటే ఎందుకూ పనికిరాని వాజమ్మలనా? వాళ్లని కలుసుకోటానికంటే-అంత హేళన చేస్తా రెందుకు ?

"కొంపతీసి నువ్వు కథలు రాస్తావా ఏమిటి ?"

ఆయనకు నిజం చెప్పాలనిపించలేదు. రాయనని అబద్ధం చెప్పాను.

"రక్షించావ్. రచయితవు కాదుగదా ! చూశావు రావూ .... ఈ రాసేవాళ్లల్లో ఏం గొప్పతనం కనిపించిందని వాళ్లని ఆకాశాని కెత్తేస్తున్నావ్ ? రాసే దానికి ఒక ప్రయోజన మంటూ ఉంటే అప్పుడు మెచ్చుకున్నా అర్థముంది. ఈ రాతలవల్ల సంఘానికీ, మనిషికీ లాభం ఏమిటీ ? వీటివల్ల ఏమైనా చైతన్యం కలిగిందా ?— ఇవన్నీ ఆలోచించాలోయ్. అవేం లేనినాడు వాళ్లని గౌరవించడం వృథాయేను. ఇదే విషయమై మా ఇందుకి కూడా చెప్తుంటాను కథలంటే మా అమ్మాయికి కూడా మోజేను." ఆయన ఉపన్యాసం ఆపి, ఫ్లాస్కులో కాఫీ కాస్త నా కిచ్చారు. కాఫీ తీసుకుని, తర్వాత అన్నారు.

"నీ అభిప్రాయం నీది—నా అభిప్రాయం నాది. నే నిలా అని నిన్ను నిరుత్సాహపరచినందుకు కష్టపడకు. నిక్షేపంగా అందర్నీ కలుసుకో. అదిగాక చిక్కడపల్లి పరిసరాల్లో రచయిత లెక్కువ! నాక్కూడా కొందరు తెలుసు. కావలిస్తే పరిచయం చేయిస్తాను. సరా !" అన్నా రాయన నా మౌనాన్ని చూచి బాధపడుతూ.

'ఒకే పడవలో పయనిస్తున్నాం! అప్పుడప్పుడూ ఒకర్నొకరం పరామర్శించుకొనడం, పలుకరించుకోడం ఎంతైనా అవసరం' అన్నారొక ప్రసిద్ధ కథకులు. మళ్లీ ఈ ప్రవచనం ఆయనకు అప్పగించి, దానిమీద నా కిష్టంలేని చర్చ ఆయన ద్వారా రేగడం సహించలేను. అందుచేతనే ఆయ నిచ్చిన కాఫీని గప్‌చిప్‌గా తాగేశాను. నవ్వు తెచ్చుకుని థాంక్స్ చెప్పాను.

ఒకందుకు మాత్రం సంతోషించాను. మావాడి ఇల్లు తెలుసునన్నారు కాబట్టి ఏ వేళకి వెళ్లినా పర్వాలేదు. లేకపోతే రేపుదయం నాడు బస్సు స్టాండుకి నాకోసం వస్తాడో రాడో. అలాంటప్పుడు వాడికోసం ఎక్కడని వెతకను ? సమయానికి దేవుడిలా కలిసి ఆ అవస్థ తప్పించారు విశ్వనాధంగారు.

విశ్వనాధంగారు కొత్త చుట్ట వెలిగించి నాలుగు వైపులా చూచి అడిగారు—"ఇందాక బస్సులో ఏదో విషయం చెబుతూ మధ్యలో ఆగిపోయాను కదూ. అదేమిటంటే, నేనూ మరో యిద్దరు కానిస్టేబిల్సూ కలిసి నూజివీడు దగ్గర ఓ అడవి దారిగుండా జీప్‌మీద పోతున్నాం. దట్టంగా చీకటి. వర్షపు జల్లు. ఉరుములూ, మెరుపులూ. బాగా అడవి మధ్యగా వచ్చిన తర్వాత ఒకచోట హఠాత్తుగా టైర్ పగిలి జీప్ ఆగిపోయింది. సరిగ్గా అదే సమయానికి మా గుండెలదిరేలా ఫెళ్లున ఎక్కడో పిడుగు పడింది." ఆయ నిక్కడ చెప్పడం ఆపారు.

కమలాకరం నా పక్కకి జరిగాడు భయంగా. అతన్నా స్థితిలో చూడగానే నవ్వు పుట్టుకొచ్చింది. అతని భయాన్ని గుర్తించానని గమనించాడు కాబోలు—కాస్త సర్దుకుని అన్నాడు.

"నాకు ఇలాటి విషయాలంటే చాలా ఇష్టం మాస్టారు. చెవి కోసుకుంటాను."

"అలా అన్నావ్ బాగుంది.... పిడుగు పడిందని కదూ చెప్పాను. ఆ పిడుగు ఎక్కడ పడిందను కున్నారు—సరిగ్గా మాకు వంద గజాల దూరంలో ఓ తాటిచెట్టుమీద పడ్డది. అది పడిన మరు క్షణం ఆ తాటిచెట్టు నిలువునా నుసైపోయింది. అది వేరే విషయం. ఇక మా సంగతి. నాతోపాటు ఉన్న ఇద్దరు కానిస్టేబుల్సూ గడగడా వణికిపోతు న్నారు. నేనే గనక అక్కడ లేకపోతే ఘొల్లున ఏడ్చేవారు కూడాను. నాకు మాత్రం బలే సర దాగా ఉన్నది. జీప్‌లో కూర్చొని కనిపించని వర్షాన్ని చూస్తున్నాను. మీకు తెలుసో తెలీదో గాని అడవిలో వర్షం బహు అందంగా కురుస్తుంది. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపుల వెలుగులో వర్షం ఎంత కురుస్తుందో స్పష్టంగా కనుపిస్తోంది. ఓ పక్కన ఉరుములు, మరో పక్కన వెలుగు, ఇంకోపక్కన వర్షం—కాసేపు కిందికి దిగి గంతులేదా మను కున్నాను."

"ఆ అడవిలో పులులుండవా సార్ ?" అన్నాడు కమలాకరం మరింత దగ్గరకు జరుగుతూ.

"ఎందుకుండవూ ? ఇప్పుడు కాబట్టి ఆ ప్రాంతాల్లో ఊళ్లు వెలిశాయి గాని అప్పుడు ఆ ప్రాంతాలన్నీ పులులు తిరిగేవేగా. ఈ విషయం గురించే మా కానిస్టేబుల్స్ భయపడి 'రాత్రంతా ఇక్కడే గడపాలా సార్?' అన్నారు. చివరి కెలాగైతే నేం, వాళ్లిద్దరికీ ధైర్యం చెప్పి ఓదార్చాను. తుపాకి తీసుకుని ఆ రాత్రంతా నే నొక్కడ్నే పహరా ఉన్నాను."

"బలే .... మంచి ధైర్యవంతులే" అన్నాడు కమలాకరం. తుపాకీ విషయం విన్న తర్వాత ఇంకెంత ఘోరం వినాల్సివస్తుందోనన్న భయం కొద్దీ విశ్వనాధంగారి మాటకి అడ్డు తగిలాడు.

"సరిగ్గా ఇలాగే అన్నారు మా పోలీసులు. తర్వాత ఆ చుట్టుపక్కల నేను చాలా ధైర్యవంతు ణ్ణని పేరు సంపాయించుకున్నాను. పెద్ద పెద్ద దొమ్మీలు గట్రా జరిగితే నేనే వెళ్లేవాణ్ణి. అలా వెలిగించాను సర్వీసంతా. అలాంటివాడికి ఈ చిన్న ఆటంకం ఓ లెక్కా జమా !"

"అవును మరి." విశ్వనాధంగారి కథ అయి పోయిందన్న ధీమాకొద్దీ గట్టిగా గాలి పీల్చుకుని అన్నాడు కమలాకరం.

సూటువాలా మాతో నిమిత్తంలేకుండానే పుస్తకం చదువుకుంటున్నాడు చాలా సీరియస్‌గా. పుస్తకంపైన వో మూలగా 'ఆనందరావు' అని చక్కగా రాసివున్నది. కాబట్టి అతని పేరు ఆనంద రావు. కాని పేరుకుతగ్గ మనిషి కాదు. ఒంటరి తనం, మధనంలోనే అమితమైన ఆనందం ఉంటుం దని ఎవరైనా అంటే మాత్రం, వాళ్లకే అతను సార్థక నామధేయుడిలా కనుపిస్తాడు.


"ఈనాటి కుర్రాళ్లమీద వా కసలు సదభిప్రాయమంటూ లేనే లేదోయ్ రావూ !" విశ్వనాధం గారు అక్కడ కూర్చున్న మా నలుగురికీ వినిపించేలా అన్నారు.

"ప్రేమా ప్రేమా అని వట్టి నోటి దూలేగాని, ప్రేమించి పెళ్లి చేసుకుని సుఖ మనుభవిస్తోన్న యువకుడు ఒక్కడూ కనుపించడంలేదు. అధవా ప్రేమించి పెళ్లిచేసుకున్నా ఆ సంసారం కాస్తా రెండు మూడు సంవత్సరాల్లో ముక్కలై ఊరు కుంటుంది. మనిషికి ధైర్యం, సాహసం లేకపోతే ఇలాగే తగులడుతుంది మరి." విశ్వనాధంగారు సందర్భమంటూ ప్రత్యేకంగా ఏదీ లేకుండా ప్రయోగించిన ఈ వ్యాఖ్యానానికి మాతోబాటు ఆనందరావు కూడా చలించాడు.

"నేను ప్రేమించి పెళ్లిచేసుకున్నాను. అదీ వర్ణాంతర వివాహం." అన్నా రాయన మాతో సంబంధం లేనట్టూ, మమ్మల్నుద్దేశించి మాటాడ నట్టూను.

ఆయనకున్న ఈ 'క్వాలిఫికేషన్' నన్ను ఆకర్షించింది. ఆయన చెప్పబోయే విషయాన్ని శ్రద్ధగా వినాలన్న ఉద్దేశ్యంతో కొస్త ముందుకు జరిగాను.

"మా బంధువులందరూ మమ్మల్ని వెలివేశారు. పోనీలే అని సరిపెట్టుకున్నాను. పెద్దపిల్లని నా కులంవాడే చేసుకున్నాడు. ఇప్పుడు ఈ ఇందిరకు పెళ్లికావాలి. ఇందిరంటే ప్రాణాలు పెడతాడు మా మేనల్లుడు. అయితేనేం వాడు తండ్రిమాట జన దాటని శ్రీరామచంద్రుడు. వయస్సుంది, ఆలోచించే జ్ఞానముంది — అలాంటప్పుడు తండ్రి చెప్పుచేతల్లో నడవడం నా కిష్టంలేదు. అందుకనే అతనంటే నాకు అసహ్యం. వాడు ప్రస్తుతం హైద్రాబాద్‌లో మెడిసిన్ చదువుతున్నాడు. ఇటు ఇందిరమీద ప్రేమా, అటు తండ్రిఅంటే భయం—ఈ రెంటిమధ్యా నలిగిపోతున్నాడు. అలాంటి వారికి నాదొక హెచ్చరిక. నువ్వు చేసేది మంచిదని తోస్తే ఈ చుట్టాలూ పక్కాలూ, అనుబంధాలూ అభిమానాలూ అవతలికి తోసిపారేసి నీకు నచ్చింది చెయ్యి. అంతేగాని ఏం చేతగాని చవటలా ధైర్యానికి వాయిదా వేస్తూ బ్రతకడం నా కిష్టంలేదు. నన్ను చూడండి—మా నాన్న, అన్నయ్య, తల్లిలా పెంచిన వదిన—యిందరు కాదంటున్నా మనసిచ్చిన యువతిని పెళ్లిచేసుకున్నాను. సుఖాన్ని అనుభవించాను. దేనికైనా సరే—కొంత సాహసం, తెగింపు కావాలి. అందుచేత నే చెప్తాను, జీవితమంతా అడుగడుక్కీ 'అడ్వంచర్స్' తో నిండిపోతూంటే అంతకంటె



ఆనందం ఇంకోటి ఉండదని." ఆయన చుట్టని అవతలికి గిరాటు వేశారు.

జీవితమ్మీద ఆయనకున్న అభిప్రాయానికి మనస్సులో అభినందనలు అర్పించాను. నిజమే మరి— ఆయన చెప్పిన జీవితం ఎంతమంది అదృష్టవంతుల కున్నది? విశ్వనాథంగారిమీద గౌరవ భావం విపరీతంగా కలిగింది.

మరో అయిదు నిమిషాల వరకూ ఆయన తన జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు గురించి చెప్పారు.

ఆ పావుగంటా ఇందిర తల వంచుకుని నేలమీద ఏదో పిచ్చిగీతలు గీస్తూ కూర్చున్నది. తన గురించీ, తమ కుటుంబం గురించీ ఆయనలా చెప్పడం ఆమె కిష్టంలేదు కాబోలు.

ఇదేమీ గమనించే స్థితిలో లేరు విశ్వనాథం. పిరికివాళ్ళనీ, అవకాశవాదుల్నీ విమర్శించేస్తున్నారు దారుణంగా. ఇప్పటివరకూ—ఏమీ తోచని రిటైర్డ్ ఆఫీసరుగానే ఆయన్ను భావించాను. జీవితంపైన ఆయన కిన్ని చక్కటి అభిప్రాయా లున్నాయని ఇప్పుడే తెలుసుకున్నాను.

—చీకటిపడ్డ తరువాత ఆయన లేస్తూ అన్నారు.

'ఇక పదండి. ఏదైనా ఇల్లు చూసుకుని ఈ రాత్రి అక్కడే గడిపేద్దాము. మరో చిన్నమాట— ఏదో నాకున్న అభిప్రాయాల్తో మిమ్మల్ని బాధిస్తే—'

"బలేవారు సార్. మాకు తెలీని విషయాలు చాలా చెప్పారు" అన్నాడు కమలాకరం.

విశ్వనాథం అతని భుజాన్ని లాలనగా తట్టారు.

—అందరం కలిసి కండక్టరు దగ్గరకు వెళ్ళాం. అతను ఉదయం ఆరు గంటలకి గాని బస్సు కదలదని చెప్పాడు. ఏమీ అభ్యంతరంలేకపోతే బస్సులోనే ఉండమన్నాడు. కాని—విశ్వనాథంగారు, దగ్గరున్న ఆ ఇండ్లలో ఎక్కడైనా ఉంటామని, బస్సు కదిలే ముందు ఓసారి మమ్మల్ని పిలవమనీ చెప్పారు. సరేనని తలూపాడు కండక్టరు.

ఆనందరావు కూడా మా వెనకనే నెమ్మదిగా నడుస్తూ వస్తున్నాడు. కాస్త ముందుగా విశ్వనాథంగారూ, ఇందిరా నడుస్తున్నారు. ఆయనేదో ఇందిరకు చెప్తున్నాడు. వాళ్లకు వెనగ్గా నేనూ, కమలాకరం నడుస్తున్నాము.

కొంత దూరం వచ్చిన తర్వాత కమలాకరం అన్నాడు.

"నాకు ఆకలిగా ఉంది మాష్టారూ !" అని.

—విశ్వనాథంగారు ఓ ఇంటిముందు నిలబడి ఇంటివారిని పిలిచాడు. ఓ నల్లటి పొడుగాటి మనిషి బయటకొచ్చాడు.

"నీ పేరేమిటయ్యా" అని అడిగాడు విశ్వనాథం.

"యాదగిరి."

"గూడ్ .... చూడు యాదగిరీ. మా బస్సు రోడ్డుమీద ఆగిపోయింది. తెల్లవారితేనేగాని కదలదట. కాబట్టి ఈ రాత్రికి మీ ఇంట్లో కాస్త జాగా ఇస్తావూ—"

యాదగిరి మా అందరివంకా ఓ రెండు నిమిషాలపాటు చూచి ఒకసారి ఇంట్లోకి వెళ్ళి తిరిగొచ్చి "రండి" అన్నాడు.

అందరం లోనికి వెళ్ళాము. యాదగిరి మాకు రెండు గదులు చూపించాడు. విశ్వనాథంగారూ, ఇందిరా ఒక గదీ — నేనూ, కమలాకరం, ఆనందరావూ ఒక గదీ తీసుకున్నాము.

కాసేపు అందరం చావిట్లో కూర్చుని పిచ్చాపాటీ మాటాడుతున్నాము. ఆనందరావు వో మూలగా గోడకి చేరగిలబడి ఏదో ఆలోచిస్తున్నాడు.

యాదగిరి వచ్చి అడిగాడు—

"పాపం .... మీకు ఆకలిగా ఉందేమో .... ఇంట్లో పళ్ళూ, పాలున్నాయి. పుచ్చుకుంటారా?"

"నీ కెందు కీ శ్రమ. ఇప్పుడు మాకేమీ అక్కర్లేదులే యాదగిరీ !" అన్నారు విశ్వనాథం.

కమలాకరం నన్ను కళ్లతో హెచ్చరించాడు 'ఏమిటిది' అన్నట్టు.

"శ్రమేముందండీ. పాలూ, పళ్లేగా."

గబగబా ఇంట్లోకి వెళ్లి అరటిపళ్లు తీసుకొచ్చి మా అందరికీ ఇచ్చాడు. అవి తిన్న తర్వాత పాలు తీసుకొచ్చాడు. పాలు తాగుతూ కమలాకరం అన్నాడు:

దొంగనోట్ లేవో మంచి నోట్లేవో నీకు తెలుసా? అడిగాడు సాంబం, శంకరాన్ని. అసలు నోట్లంటూ వుంటే వాటిని దొంగవైనా దొరవైనా మార్చుకోగలరన్నాడు శంకరం.

పి. శ్రీనివాస్ రావు.

"దేవుడు దొరికాడు !"

"పిచ్చోడా—అవసరం వచ్చినప్పుడు ఒక మనిషిని మరో మనిషి ఆదుకోడం దైవత్వం కాదోయ్ సిసలైన మానవత్వం. కాబట్టి యాదగిరీ! మీకు మా హృదయపూర్వక ధన్యవాదా లర్పించుకుంటున్నాం" విశ్వనాథంగారు అన్నారు.

యాదగిరి చిన్నగా నవ్వి పూరుకున్నాడు. పడుకునేందుకు చాపలు తెచ్చి మా కిచ్చాడు.

దాదాపు పది గంటలక్కాబోలు నిద్రపట్టింది.

* * *

నాకు మెలకువ వచ్చేసరికి కోడి కూసింది.

వాచీ చూసుకున్నాను. అయిదున్నరయింది. గదిలో నే నొక్కణ్ణే ఉన్నాను. కమలాకరం గానీ ఆనందరావుగానీ లేరు. వాళ్ల వస్తువులేవీ కనుపించకపోవడంతో మరీ ఆశ్చర్య మనిపించింది. లేచి కూర్చుని మళ్లీ ఓమాటు గదినంతా పరికించి చూశాను. నా తలవైపున ఓ కాగితం మడతపెట్టి ఉన్నది. ఆత్రంగా విప్పి చదివాను.

ప్రియమైన స్నేహితులు రావ్‌గార్కి,

ఇప్పుడు పన్నెండయింది. ఉదయం పది గంటలకు నాకు హైద్రాబాద్‌లో ఇంటర్వ్యూ ఉన్నది. ఈ బస్సుమీదనే వెడితే ఇంటర్వ్యూకి అందుకోడం కష్టం. లారీమీద వెళ్లటానికి నిశ్చయించుకున్నాను.

బి. ఏ పాసయ్యి మూడు సంవత్సరా లయింది. దురదృష్టం వెంటాడుతోంది. ఇంటిదగ్గర వయసు ముదిరిన తల్లీ, పెళ్లికాని ఇద్దరు చెల్లెళ్లు నన్నే నమ్ముకుని ఆశలు పెంచుకుంటున్నారు. ఇంటర్వ్యూలతో విసిగిపోయాను. నాలుగుసార్లు హైద్రాబాద్ తిరిగాను. ఈమాటు ఇంటర్వ్యూకి హాజరవ్వడానికి డబ్బులేదు. అమ్మ దాచుకున్న పదిహేను రూపాయలు అవసరానికి అడ్డపడ్డాయి. ఆవిడ కన్నీళ్లతో నన్ను ఆశీర్వదించి పంపింది. వస్తున్నాను. ఇదే తుది ప్రయత్నం రావుగారూ

ఇలాంటి పరిస్థితుల్లో ఏం చెయ్యాలో వొ పట్టాన తోచిందికాదు. ఇప్పుడే నిద్రనుండి లేచి చుట్టూ చూశాను. ఆనందరావూ, ఇందిర దూరంగా నిలబడి ఏదో మాటాడుకుంటున్నారు. విశ్వనాథంగారి గురక స్పష్టంగా వినిపిస్తోంది. మీరు వళ్ళుమరచి నిద్రపోతున్నారు. మంచి సమయం. దొంగనయ్యాను.. మీ పర్సులో రెండు పదులు దొంగిలించాను. అదృష్టవంతుణ్ణయితే మీచేత మంచివాణ్ణనిపించుకోడానికి ఈ జన్మలోనే మీ పైకం మీకు ముట్టచెబుతాను. లేదూ— ఏం రాయాలో తోచడంలేదు. నేనంటూ మిగలకపోతే మీ పైకం ఇంకెలా ఇస్తాను ?

కాలక్షేపం కొరకు, మీ అందరి స్నేహం కోసం ధనికుణ్ణని చెప్పాను. అలా చెప్పకపోతే మీ అందర్లోనూ అలుసైపోతానని నా భయం. ఇది ఒక రకమైన 'న్యూనతా భావం.'

నేను నిర్భాగ్యుణ్ణి. ఒక్కోసారి నాకు నేనే అర్థం గాను. నా గురించి విపులంగా మీకేం చెప్పుకోగలను? విశ్వనాథంగార్కి నా నమస్కారాలందజేయండి. అదృష్టం పండితే మళ్లీ కనుపించి క్షమాభిక్ష వేడుకుంటాను. మీ పరిచయభాగ్యం లభించిన ఒకానొక అభాగ్యుడు,

కమలాకరం.

ఆశ్చర్యపోయాను ! అతనిమీద జాలి కలిగింది.

పక్కమీద నుండి లేచి విశ్వనాథంగారి గదికేసి వెళ్లాను. ఆయనకూడా అప్పుడే లేచారు కాబోలు నన్ను చూసి నవ్వుతూ అన్నారు :

"ఆనందరావ్ ఉత్తరం రాసిపెట్టి వెళ్లాడోయ్ రావూ—మా అమ్మాయిని రిజిష్టర్ మారేజి చేసుకుంటాట్ట. మనం హైదరాబాద్ చేరుకునేసరికి రిజిస్ట్రారాఫీసులో వాళ్ల పెళ్లి జరుగుతూంటుందిట. వచ్చి ఆశీర్వదించమంటున్నాడు."

అదిరిపడ్డాను. వయస్సొచ్చిన తన పిల్లని, ఎవరో ముక్కూ, మొగం తెలీని పరాయి యువకుడు ఇలా అర్ధరాత్రి చడీచప్పుడు కాకుండా తీసికెళ్లి పెళ్లి చేసుకోబోతున్నానని ఉత్తరం రాస్తే ఈయనింకా నవ్వుతూ నిలబడ్డాడేమిటాని ఆశ్చర్యపోయాను.

"ఆనందరావ్ ఎవరో కాదోయ్ రావూ !— మావాడే, మేనల్లుడు. నిన్న నా ఉపన్యాసం బాగా పనిచేసింది కాబోలు .... ధైర్యంచేశాడు."

మళ్లీ నవ్వేశా రాయన.

దూరంగా బస్సు హారను వినిపించింది.

వాళ్లను ఇళ్లు కదలకుండా జేశా డన్నాళ్లుగా. ఇక ఒకడు వేరుబోతే మిగతా ఇద్దరు కూడ వేరుబోతే తన కీ వృద్ధాప్యంలో కావలసింది లేక ఎంతగా దుఃఖించవలసి వస్తుందో. తనకు కావలసింది నలుగురు తనకు దగ్గరగా ఉండటమే; అంతా బుల్లెమ్మదే తప్పు. దాందేం బుద్ధో గాని కోడళ్ళ గావి రంపాన బెడ్తుంది. అడ్డు చెబితే "మీరు మంచి, నేను చెడు కాబోలు, మీరేం పట్టించుకోద్దు" అంటుంది. ఈ అత్తా కోడళ్ళ చరిత్ర అంతం ఎప్పుడుంటుందో గాని త నామెను పల్లెత్తు మాటనలేకుండా ఉన్నాడు. అతను ఆలోచిస్తూ కూచున్నాడు.

బుల్లెమ్మకు కోపం తగ్గింది. గబగబ వెళ్లిపోయింది. గర్వంతో కూడిన చిరునవ్వు ఆమె ముఖంలో తాండవమాడింది.

ఆ సాయంత్రమే గోదావరొడ్డున ముగ్గు రన్నదమ్ములు మాట్లాడుకుంటున్నారు. గోదావరి నీళ్లతో నిండుగా ఉంది. ముక్కోటి ప్రజలకు అన్నదానం చేసే అన్నపూర్ణలా హడావిడిగా పోతోంది. నీటి గలగల ధ్వనులు, చల్లని గాలి వారికి కొంత ఉపశమనం గల్గించినవి. పెద్దన్నయ్య అంటున్నాడు "ఇంట్లో నరకమనే ఇలా వస్తుంటానురా. ఏం చేయాలో తోచదు."

"మాకు మాత్రం తెలిదేమిటి? చూస్తూ చూస్తూ వేరు బోలేము. ముగ్గుర్లో ఒక్కరమైనా డిగ్రీ సంపాదించామా? చదవండ్రా బాబూ అని మొత్తుకున్నా అందరం చిల్లర మొల్లరగా తిరిగి ఇలా ఇంటర్‌తో ఏడుస్తున్నాము. వచ్చే జీతాలు అద్దెకు, బియ్యానికే చాలవు. అప్పుడే ముగ్గురు పిల్లలు తయారు .... అయినా నాన్న మంచి దిట్టమైన కంచె వేశాడు మన చుట్టూ ...." రెండోవా డన్నాడు.

శంకర్ కిదంతా నచ్చలేదు. "ఏమో! నా కీ సుడిగుండంనించి బయటపడే మార్గం ఒక్కటే తోస్తోంది. ఆఫీసులో బోలెడు పని, ఇంటికొస్తే కోడళ్ల బాధలు; నళిని చెబుతుంటే విసుగేస్తుంది. వేరుపోదా మంటుంది. అలాగే చేయాలి. మీరు కూడా అలాగే అనండి. నాన్న భయపడి ఒకవేళ లొంగుతాడేమో—

"పిచ్చిపుల్లయ్యా—నాన్నదగ్గరా పప్పులేమీ ఉడకవ్. చూస్తావుగా—ముగ్గురి కొక్క చిల్లిగవ్వయినా రానివ్వకుండా అంతా చెల్లెలి కిచ్చేస్తే ఏం చేయగలం? ఈ సంసారకూపంల బడి గిలగిల తన్నుకోవాల్సిందే." పెద్దవా డన్నాడు విచారంతో.

"ముగ్గురం అమ్మ దగ్గర కెళ్లి కోడళ్లని ప్రేమగా చూడమని చెబితేనో . . . ." రెండో అన్నయ్య మాటల కడ్డు తగిలాడు శంకర్: 'గయ్‌మని లేచి మన ముగ్గుర్ని తిట్టిపొయ్యదూ? కోడండ్రను నే నేం కష్టపెడుతున్నానురా, మంచి అలవాట్లను, పొదుపును నేర్పుతూ, కాస్త గద్దిస్తే తప్పేనా, • తప్పుజేస్తే వాళ్లమ్మలుతిట్టరూ? .... ఎందుకులే ఇలాంటి వెన్నో చెబుతుంది."

"ఈ అత్తా కోడండ్లను సృష్టించిం దెవర్రా ...."

"ఏమో .... లేకుండా ఉన్నా బావుండేది."

బంగారు పంజరం

24-వ పేజీ తరువాయి

"అసలన్నయ్యా! అమ్మ ఇలా వదినెలను కష్టపెట్టటం ఎలా మొదలెట్టింది? ముందు ప్రేమగానే ఉండేదిగా ...."

"ఏమో శంకరం .... ఎప్పటినించో తెలీదు. అసలు మన మెలా ఒప్పుకుంటున్నాం" పెద్దన్నయ్యన్నాడు

"అది కూడ 'ఏమో' నే—తెలీదు—అంటే మనం చవటలం, చేతకానివాళ్లం — అన్నమాట" రెండోవా డన్నాడు.

"అది కాదు కారణం .... అమ్మఎదురుగా నించుని మాట్లాడలేక పోవటం ..... అంతేలే—నీ వన్నట్లు—చేతకానితనం అన్నమాట."

ముగ్గురూ పేలవంగా నవ్వారు. "నాన్న మాత్రం తక్కువా, తను సంపాదించిన ఆస్తిని గూర్చి చెబుతూ తన మాట వినకపోతే మనకొచ్చే కష్టాలను మాటిమాటికి చెబుతూ మానని పుండ్లను తయారుజేశాడుగా" శంకర్ అన్నాడు.

కొత్తగా పనిలో పెట్టుకున్న కుర్రవానితో గృహిణి:

అబ్బాయ్! ఇంట్లో చెప్పిన పనులన్నీ జాగ్రత్తగా చెయ్యి. ఈనెల రూ 30లు లిస్తాను. బాగా చేశావంటే వచ్చే నెలనుంచీ రూ. 50లు లిస్తాను.

కుర్రవాడు: అయితే వచ్చే నెలనుంచే పన్లోకి వస్తానండి.

కె. రంగారావ్, (మద్రాస్)

"మనలాంటి కుటుంబా లెన్నో ఉన్నాయి. అలా కష్టాలనుభవిస్తూనే దినాలు, సంవత్సరాలు గడిపేస్తారు. ఆతరం అంతమైపోతుంది. పుట్టుట గిట్టుట కొరకే—అనే సూక్తి ఎంత నిజమో అలానే ఇలాంటి కుటుంబాలు తయారై పెరిగి పెద్దవై అంతమొందుతాయి. ఆ కుటుంబంలోని వ్యక్తులు కూడ అందుకు తగ్గట్టే ప్రవర్తించాలి. ఏ ఒక్కరం మన పాత్ర సరిగా నటించమో అప్పుడే విప్లవం లేస్తుంది. కాని ఆ 'ఒక్కరు' గా ఎవ్వరూ ఉండటాని కిష్టపడరు. అందుకే జీవితంలో దుఃఖం, నిస్పృహ, పతనం కల్గుతుంటాయి." పెద్దన్నయ్య దూరంగా తేలిపోతున్న పడవలకేసి చూస్తు అన్నాడు.

కొన్ని క్షణాలు గడిచినై. "ఆ ఒక్కరుగా నేనుంటా నన్నయ్యా" అన్నాడు శంకరం గబుక్కున. ఇద్దరన్నలు తమ్ముడికేసి వింతగా చూశారు. వా రిద్దరికీ తెలుసు. శంకరం మంచి తెలివిగలవాడని, కొన్ని క్లిష్ట సమస్యల నెమ్మోనే మనస్థైర్యం గలవాడని. సరిగా చదువుకో లేదు గానీ లేకపోతే ఎమ్మే పాసయ్యేవాడిక్కెళ్లే వాడు గాడూ?

పెద్దన్నయ్య శంకరం భుజం తట్టుతూ ఆప్యాయంగా అన్నాడు: "నువ్వు చిన్నవాడివిరా శంకరం. ఈ విషయంలో జోక్యం కలిగించుకోకు. వేరుబోయాక పడే కష్టాలు ఇప్పటివాటితో పోల్చి చూస్తే వెయ్యి రెట్లు పెద్దవిగా ఉంటాయి. చదువు లేదు, పలుకుబడి లేదు, అసలైంది డబ్బు లేదు — తలిదండ్రుల జాలి, ప్రేమలకు దూరమైతే జీవితం కంటక భూయిష్టమై, నానా యాతనలు పడాలి. మన దగ్గర లేందేది—అమ్మ, నాన్న దగ్గరున్నాయి. నళినికి నచ్చజెప్పు. మనం చేయగలిగిందేమీ లేదు."

"సదేలే అన్నయ్యా—నేనేం చిన్నవాడిని కాదు—ఇరవైనాలుగేళ్లు దాటాయి. కష్టాల నెదుర్కొని ధైర్యంతో జీవితయాత్రను సాగించాలనే ఉద్దేశం నాలో నాటుకుపోయింది. ఈ వయస్సులో అలాంటి కోర్కె కల్గటం ఆశ్చర్యం కాదు. ఎందుకో నా ప్రయత్నంలో సఫలుడనవుతాననే నమ్మకం నాకుంది" శంకరం అన్నాడు.

"నీ ఇష్టం."

ముగ్గురూ ఇల్లు చేరేవేళకి ఎప్పుడూ చూడని దృశ్యం వారి కంట బడింది. గుమ్మానికి కవతలివైపు నళిని వెక్కివెక్కి ఏడుస్తోంది. రెండో కోడలు చేతికి కట్టు కడుతోంది. పెద్దావిడ పెరటి గుమ్మాని కానుకుని కన్నీరు కారుస్తోంది. ఆడబిడ్డ వంట దినుసులు, బియ్యం ఉండే గదికి తాళం వేస్తోంది. అత్తగారు అందర్నీ పరిశీలనగా చూస్తోంది. హాలు వాకిట్లోంచి చూస్తే ఈ దృశ్యం కళ్ల కెదురుగా స్పష్టంగా కనిపిస్తోంది. స్వతహాగా శాంతపరుడైన పెద్దవాడు ముఖం చిట్లించి తిరిగి బయటికెళ్లిపోయాడు. రెండోవాడు హాలులో ఉన్న ఈజీచెయిర్‌లో పడుకుని భారంగా కళ్లు మూసుకున్నాడు.

శంకర్ తిన్నగా పెద్దవదినదగ్గర కెళ్ళాడు. శంకర్‌ను చూచి ఆమె మరీ దుఃఖంతో కన్నీరు కారుస్తోంది.

"ఇలా వచ్చి ఈ అరుగుమీద కూచో వదినా" అన్నాడు.

ఆమె మాట్లాడకుండా వచ్చి కూచుంది. "ఇప్పుడు చెప్పు ఏమైందో." తల్లి, చెల్లెలు వెళ్లిపోబోయారు గాని శంకరం వాళ్లని గూడ కూచోమన్నాడు. "ఈ గదికి తాళంవేసే పరిస్థితి ఎందు కొచ్చిందో తెలుసుకోవాలి. మీరూ కూచోండి."

"ఇక చెప్పు వదినా. ఉన్నదున్నట్లు చెప్పు."

"ఏంలేదు శంకరం .... రోజూ ఉండేదేగా ...."

"అబ్బ—అ[illegible] సంగతి చెప్పమంటుంటే" శంకరం కోపంతో అరిచాడు.

"నాకు బియ్యం తినటం అలవాటుకదూ శంకరం—నిన్నటినించి నోట్లో బియ్యం పడలేదు. తినాలనిపించింది. నళినికి చెప్పాను. అత్తయ్య నడిగి సిగరెట్లు కొచ్చాడు బియ్యం తెమ్మనమని. నళిని అత్తయ్య కోసం చూస్తే లేదు. ప్రక్కింటి

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!



కుటుంబంలో అందరి బట్టలను ఇంట్లో ఉతకండి ... షర్టులు, రవికెలు, చీరలు, పిల్లల దుస్తులు, తువ్వాళ్లు, ప్రతి బట్టనూ ! కుటుంబంలో అందరి బట్టలనూ సర్ఫ్‌తో ఉతకండి. సర్ఫ్ యొక్క ఉతికే అధిక శక్తివల్ల సులభంగా మీ బట్టలు అమిత తెల్లగాను పరిశుభ్రంగాను వుంటాయి. నేడే సర్ఫ్ వాడి చూడండి ! అది బట్టలను ఇంట్లో ఉతుక్కొనే అత్యుత్తమ విధానం.

సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి. SU. 24 X52 TL

కెళ్లారు. డబ్బాడు బియ్యమే కదా తెస్తానని గొళ్లెం తీసి లోపలి కెళ్లింది. మరెందుకో త్వరగా రాలేదు. నే నిక్కడే చిన్నవాడిని నిద్రబుచ్చుతున్నా. ఇంతలో 'అక్కయ్యోవ్' అంటూ నళిని గావుకేకే సింది. పరుగెత్తుకొచ్చాను. చేతినిండా రక్తంతో బయటి కొచ్చింది ...." ఆమె ఆపుజేసి కన్నీళ్ళ తుడుచుకుంటోంది. పాపం వదినె మళ్లీ— అన్నమాట.

"తర్వాత సంగతి నువ్వు చెప్పు" భార్య నుద్దే శించి అన్నాడు.

"బస్తాలో—బియ్యం—లేవు—క్రొత్త బస్తా విప్పాలని ఎంత ప్రయత్నించినా ముడి విడలేదు. ఎంతోసేపటికి గాని ముడి రాలేదు—ఇంతలో అత్తయ్యొచ్చి—ఏం దొంగిలిస్తున్నావే—అంటూ కొట్టారు—వీపుమీద, చేతిమీద" నళిని ఆపు జేస్తూ చెప్పింది.

"ఉట్టిదే అన్నాయ్. బియ్యంవేసి వస్తువులు కొనొద్దంటుం దమ్మ. వదినె వాళ్లేమో రేగి పళ్లు కొనాలని బియ్యంకోసం......."

"వదినా అబద్దా లాడకు" నళిని గట్టిగాఅంది.

"ఎవరే అబద్దా లాడేది?" బుల్లెమ్మ గయ్ మని లేచింది.

"అమ్మా, చెల్లాయే అబద్ధమాడుతోంది. ఇది రేగిపండ్ల కాలంగాదు. సరిగదా ఈ సంధ్య వేళప్పుడు ఇలాంటి చిరుతిండ్లను అమ్మరు .... ఐతే పెద్ద వదినెకు బియ్యం తినే తాహతుకూడా లేదన్నమాట. ఇలాంటి ఇంటి బియ్యం తింటూ కూచోలేను. నళినీ లే.... వెడదాము...."

'ఎక్కడికిరా వెళ్ళేది" కాలిజోళ్ళిప్పుతూ అడిగాడు తండ్రి అప్పుడే వచ్చి.

"నళినిని వాళ్లమ్మగా రింట్లో విడిచి వస్తాను. ఇల్లు దొరికాక పిలుచుకు వస్తాను" శంకరం స్పష్టంగా అన్నాడు.

"నీ కొచ్చే రాబడిలో ఇల్లు గడుస్తుందనే ?" వెటకారంతో అన్నా డాయన కుర్చీలో కూచుంటూ.

"నాకంటే తక్కువ జీతగాళ్లు లేరూ ? మీకు తెలీదూ ?" అన్నాడు శంకరం తాపీగా.

"తెలుసులే. అందుకే అడుగుతున్నాను. నా గుమ్మం దిగావంటే మళ్లీ ఎక్కనియ్యను. తెలి సిందా ?"

"అలా అని తెలుసు నాన్నా ముందే" గంభీరంగా అన్నాడు.

తెలుసా ? ఏమిటా తెలుసుకొన్నది ?" హేళ నగా అడిగా రాయన.

"వేరుబోతే ఇంట్లో గాని, భూమిలో గాని భాగం లేదని. అంతేకాదు ఈ ఇంట్లో నరకం అనుభవిస్తున్న వదినె లిద్దరికి మోక్షంలేదని, ఎంతో సహించి మిమ్మల్ని సంతోషపెట్టే అన్నయ్యొ గోదావరిలో ఒడ్డున కూచుని తన కన్నీటితో గోదావరిల వరద లేపుతున్నాడని, మీరు చూపుతున్న ఎరను చూస్తూ శోధింపబడుతూ ఇన్నాళ్లుగా అంధకారంలో ఉన్న మాకు ఈరోజు సంఘటనతో కనువిప్పు గల్గిందని. అంతేకాదు; ఎప్పటికైనా వదినె లిద్దరికి కూడ సుఖశాంతులు లభించేలా చూస్తాను ...."

"హేడి మాటలు వినండి. భార్యా వదినెలు దేవ తలు. నే నేం ధాచి రంపాన్న బెడుతున్నానా ? కన్న

కొడుకు తల్లి సనే మాటలు వినండి. బాబోయ్. ఈకాలం పిల్ల లింతేనమ్మా ....

బుల్లెమ్మ గొల్లుమంది.

"నువ్వూరుకోవే" భర్త బిగ్గరగా అరిచాడు. "మరి ఇదంతా ఎవరికోసం సంపాదించా నను కొన్నావురా ?" కాస్త నెమ్మదిగా అన్నాడు కొడు కుతో. ఈ సమయంలో నెమ్మదిగా మంచి మాట లతో కుమారుని లొంగదీసుకోవాలనే ఎత్తు వేశా డాయన. "కొద్దిగా మాత్రం భూమి ఉండేది. ఎంతో కృషిచేసి కష్టపడి ఆ భగవంతుని దయవల్ల ఇరవై ఎకరాలు చేశాను. పల్లెలో పెద్ద ఇల్లు, ఈ ఇల్లు కట్టించాను. మీకు తెలియదు గానీ మీ అమ్మ, నేను ఎంతో జాగ్రత్తగా డబ్బు ఖర్చు చేశాము. వరదలవల్ల ఎన్నిసార్లు పంట పాడైనా చేతిలో డబ్బుండబట్టి మాకంత కష్టం కల్గ లేదు. అలాగే మీరూ జాగ్రత్తగా ఉండాలని, డబ్బు వెనకేయాలనీ, పొదుపుగా వాడాలని చెబు తాము. అదీ తప్పేనా ? ఉమ్మడిగా ఉంటే అన్నీ కలిసొస్తాయి. కష్టానికి, సుఖానికి, రోగం రొష్టులో ఒకరి కొకరు చేదోడు వాదోడుగా ఉంటారు. ముఖ్యంగా ముసలితనంలో మా ఇద్దరి కళ్లెదురుగా మీరుంటే చూస్తూ ఆనందించాలని మా కోర్కె. కుటుంబమన్నాక చిన్న చిన్న తుఫాను లొస్తూ పోతూంటాయి. అంత మాత్రానికే ఉద్రేకంతో వేరు పడి కష్టాలు కోరి తెచ్చుకోవటం తెలివితక్కువతనంరా నాయనా. . . . నీకు తెలీదు గానీ మా నాన్నకు పదెక రాల భూమి; చిన్న పెంకుటిల్లుండేది. మే మెంద రమో తెలుసా ? నలుగురం. మా అమ్మ చిన్న ప్పుడే పోయింది. నాకూ జ్ఞాపకం లేదులే. మా నాన్న మమ్మల్ని ఎంతో ప్రేమగా పెంచి పెద్ద జేశాడు. మళ్లీ పెళ్ళి చేసుకోలేదు. తను బ్రతి కుండగా మమ్మల్ని వేరుబోనియ్యలేదు. ఆయన ప్రేమ అలాంటిది. అందరం ఆ ప్రేమకు కట్టు బడిపోయి ఎవరికి కూడ వేరుపోవాలని తోచలేదు. కోడళ్లమధ్య చిన్న చిన్న పొట్లాట లొచ్చినా వాటి నెలాగో సర్దేసేవాళ్లం. అసలు మా నాన్నంటే కోడళ్లకు కూడ ప్రేమే. తండ్రిలా చూచుకునే వారు. నాన్నఎదురుగా దెబ్బలాడేవారుకారు. ఇంతా ఎందుకులే నాయనా .... మా తరం అలా గడిచింది .... ఇది మీ కాలం .... మీ కేం తక్కువ జేశానని ఇలా పోతానంటావురా ...." ముసలాయ నకు నిజంగా దుఃఖం ముంచుకొచ్చింది.

శంకర్ తండ్రివైపు జాలిగా చూచాడు. తన కళ్లు కూడ ఆర్ద్రా లయ్యాయి. తండ్రికి

అయ్యో! ఆరుగంటల రైలు ఎప్పుడు వస్తుంది?

అదే తెలీదా? అయిదుగంటలు అరవై నిమిషాలకు వస్తుంది.

వెంకటేశ్వర్లు (మన్నడి)

సమీపంగా వెళ్లాడు. ఇంటిల్లిపాది గుడ్లప్పగించి చూస్తున్నారు.

"నువ్వు నా కొక్కటే తక్కువ చేశావు నాన్నా—మా తాతగారు మిమ్మల్నందర్నీ తన ప్రేమతో బంధిస్తే—నువ్వేమో నీ డబ్బుతో మమ్మల్ని బంధింప తల్చావు. బంధించావు గూడ. ప్రేమను డబ్బుతో కొనదల్చావు నాన్నా" గబగబ అనేసి విసురుగా వెళ్లిపోయాడు.

శంకరం కన్నీరొత్తుకోవటం తండ్రి, మిగతా అందరూ గమనించారు.

కొడుకు వెళ్లిన దిక్కునే నిశ్చల దృష్టితో చూస్తూండిపోయాడు శంకరం—తండ్రి. అతని కళ్లనుంచి కన్నీరు ధారగా కారిపోతోంది. తుడుచు కోటానికి ప్రయత్నం కూడ చేయలేదు. రెండు కొడుకు తలుపు దగ్గరకు వేసి "నాన్నా లోపలి కెళ్దాం రండి" అన్నాడు.

ఆ క్షణంలో అతనిలోని వృద్ధాప్యమంతా ముఖంలో కరుడుగట్టింది. ఎంతో పెద్దవాడిలా అగుపించాడు. అంగవస్త్రంతో కళ్లు తుడుచు కుంటూ నెమ్మదిగా అడుగులేస్తూ కొడుకు చేయి పట్టుకుని లోపలికెళ్లాడు. చేతికి కట్టుతో నళిని ఎదురొచ్చి మామగారిని చూచి తప్పుకుంది.

"చేతి కేమైందమ్మా" అని మెల్లిగా అడిగాడు.

నళిని తటపటాయించింది—ఏదైన చెప్పాలి "పంచదార డబ్బా అలమారలోంచి తీస్తుంటే పడిందండి ...."

పెద్ద దెబ్బే తగిలిందే ...." అన్నా రాయన 'పాపం' అన్నట్లు.

"కాస్త తెగిందండి అంతే. అదే పోతుంది" నళిని మామగారి పరామర్శన కాశ్చర్యపోతోంది.

"జాగ్రత్తమ్మా, జాగ్రత్త. మందు వేసుకో" అంటూ వెళ్లిపోయారు. నళిని జవాబు కందరూ విస్తుపోయారు.

ఐదుగురాడవాళ్ళ మామగారిలో మార్పు చూచి ఏం అర్థంకాక అలా నించుండిపోయారు. కాసేపు తాళి బుల్లెమ్మ ఆలోచిస్తూ వెళ్ళిపోయింది.

5

చిన్న కసరత్తులాటిది చేస్తూ, పెదిమలు అష్ట వంకరలుతిప్పి ఏడుస్తూ, కెంపుల మూటల్లాంటి బుగ్గల్ని ముత్యాల్లాంటి కన్నీటితో తడుపుతూ నిర్మల హృదయాన్ని సంతుష్టిపరుస్తోంది చిన్నారి పాపాయి స్వర్ణలత.

దాన్నెంత సముదాయించాలని చూస్తున్నా పాప మాత్రం ఏడుపు మానటంలేదు. ఎత్తుకుందా మని నిర్మల ముందుకెళ్తుంటే పాప గునగున వెనక్కు వెడుతోంది. నిర్మల త్వరగా వెళ్ళి అమాం తంగా ఎత్తుకుని ముద్దులవర్షం కురిపిస్తోంది.

"ఆ....ఆ.... అన్నే" అంటూ ప్రకాశ్ వచ్చాడు.

పాప ఏడ్పు మానలేదు. "ఏమిటిట...." ప్రకాశ్ అడిగాడు.

"ఇందాక చూపించారే గాజుతొట్టి గోల్డ్ ఫిష్. అవి కావాలట. చేయిపెట్టి తీసుకోబోతుంటే వారించానని ఈ ఏడుపంతా"

"ఉష్ ఇంతేనా. నా దగ్గరకు రా తల్లీ......" అంటూ కూతురి నెత్తుకుని జేబులోంచి చిన్న రబ్బరు చేపలు పాపకిచ్చాడు. ఎరుపుగా బంగారువన్నెలతో

[illegible]
తం(డిదగ్గరనుంచి దిగిపోయి (క్రింద కూచుని ఆడుకుంటోంది.

నరసు నిర్మలకు ఉత్తరం తెచ్చింది. దస్తూరీని బట్టి నళినిదని పోల్చుకుంది. పెద్ద ఉత్తరం. ఆ(తంగా విప్పి చదివింది. చదువుతూ ఉంటే ఆమె ముఖంలో ద్యోతకమయ్యే మార్పులను గమనిస్తున్నాడు (పకాశ్. ఉత్తరం ముగించింది. ఎంతో దిగులుగా మారు మాట్లాడకుండా ఉత్తరాన్ని భర్త కిచ్చింది. (పకాశ్ చదివాడు.

"పాపం. ఎంతో దిగులుగా (వాసింది. మానవులో కూడ ఇంత రాక్షసత్వం ఎలాఉంటుందో అనిపిస్తుంది...." నిర్మల విచారంతో నిట్టూర్చింది.

"కొన్నాళ్లకంతా చక్క బడుతుందిలే. ముఖ్యంగా గమనింపదగ్గ విషయం శంకర్‌కు భార్యమీద మిక్కుటమైన (పేముంది. మిగతా వాళ్ళేలా ఉంటేనేం? వేరే ఇల్లు దొరక్కపోతుందా? మహా అయితే నెలరోజులు పడుతుందేమో...."

"నిజమే కాని నళిని ఎప్పుడుకూడ చదువుకోలేదే—అని బాధపడలేదు. యావరేజ్ స్టూడెంటు. వసంత అలాకాదు. హిందీమీద (శద్ధతో ఎస్సెల్సీని నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు పాసయిందనుకోండి. విద్యలేక పోవటంతో కుటుంబానికి కాస్తయినా సాయం చేయలేకపోబట్టి కదా ఇన్ని బాధలుపడాలి అని ఎంత దిగులుగా (వాసిందో చూడండి. ఎప్పుడూ ఎదిరిస్తూ, కనబడిన చిల్లర సాహిత్య రచనలు చదువుతూ కాలం వృథాచేసేది. ఇప్పుడెంతమార్పో. పెద్ద ఆరిందాలా మాట్లాడుతుంది. అంతే కాదండీ — దాని హృదయంలో ఇంకోబాధ కూడా ఉంది. మళ్ళీ తల్లిదం(డులు శంకరంను ఒప్పిస్తే తిరిగి ఆ కత్తుల భావిలో పడాలే అని. భర్త నెంత పోరుపెట్టినా అతను ఒప్పుకోవద్దా? తీరా ఒప్పుకున్నాక తిరిగి మనసు మారదన్న నమ్మకమేమిటి?"

"హైదరాబాద్‌లో చిన్న ఉద్యోగం దొరుకుతుంది గానీ, ఈ నగరంలో జీతం చాలక నానా కష్టాలు పడవలసివస్తుంది. ఎంతైనా అక్కడక్కడే (పయత్నం చేయాలి. స్నేహితులకు (వాశాగా— చూద్దాం—మనం (పయత్నంచేయకుండాలేముగా?"

ఆ రోజంతా నిర్మల మనసు బాగాలేదు. కారణం తెలుసుకున్నాక అందరూ ఆ విషయంమీద చర్చ (పారంభించారు గానీ, వారు చేయగల్గింది మా(తమేముంది?

రెండు రోజులు గడిచి పోయాయి.

మూడవరోజు నిర్మల తం(డి (వాశారు. ఆ ఉత్తరం చదివిన నిర్మల హృదయం ఆనందంతో తేలికపడింది. తన సంతోషంలో ఇతరులు పాలుపంచుకోవా లనిపించింది. నిర్మల గబగబ మాలతి దగ్గర కెళ్ళింది. సావి(తమ్మ పాపం అక్కడే వున్నారు.

"అత్తయ్యా—నళినిని పిలుచుకు వెళ్ళాడట శంకరం!"

"శుభవార్త చెప్పావు .... ఏం జరిగిందిట."

"వాళ్ళింట్లో ఏం జరిగిందోగాని మొన్న శంకరం వచ్చి నళినిని పిలుచుకు వెళ్ళాడట."

"వేరే కాపురం పెట్టారా?" సావి(తమ్మ అంది.

"లేదట" —

బంగారు పంజరం

"లేదూ" అంది మాలతి ఆశ్చర్యంతో.

"వాళ్ళమ్మ, నాన్న కొన్నాళ్ళపాటుకని పల్లె కెళ్ళారట. ధాన్యం వచ్చే సమయంకదా? పొలం పనులయ్యాక తిగిగి వస్తారట కోడళ్ళను సరిగా చూచుకుంటూనని చెప్పిందట శంకరంతో."

"నమ్మగలమూ?" అంది మాలతి చిరునవ్వుతో.

"నిజమేకాని కొన్నాళ్ళపాటైనా వాళ్ళు సంతోషంగా కాలం గడుపుతారు. అత్త, మామ, ఆడబిడ్డ ముగ్గురూ లేకపోతే ఇంట్లో కాస్త నెమ్మదిని చవిచూస్తారు."

మాలతి పకపక నవ్వింది. "వదినా! ఎంత అమాయకురాలివమ్మా—కొన్నాళ్ళయ్యాక కథ అడ్డం తిరగదూ" నిర్మల, మాలతి ముఖంలోకి సాలోచనగా చూస్తూ అంది.

"నాకు తెలుసు మాలతి! ఇంత కాలం అత్త పోరుండబట్టి కోడళ్ళు ముగ్గురూ ఒకరి కొకరు సాయంచేసుకుంటూ కట్టుగా వున్నారు. అత్తగా రెళ్ళిపోతే ఎవరిమటుకు వారు ఇతరుల తప్పు లెన్నుతూ కయ్యానికి కాలుదువ్వుతారు. అందుకే

ఒకడు: ఏమయ్యా అలా మేఘాల్లోనికి చూస్తున్నావ్!

రెండోవాడు: (పేయసి గురించి కవిత్వం చెబుదామని.

అమ్మణి (బాపట్ల)

అత్తగారు వాళ్ళదగ్గరే వుండి కోడళ్ళను కనిపెట్టుకుని వుండాలి. లేకపోతే వేరు కాపురాలు పెడితేనే మంచిది."

"నాకు అదే ఆలోచన తట్టింది. కానీ మనదేముందిలే.... పోనీలే నళిని సుఖపడుతుంది. అంతే చాలు!" మాలతి అంది.

ఈ సంఘటన కొన్నాళ్ళుపోయాక యెటువంటి మలుపు దిరిగి నడుస్తుందో ఆలోచించుకుంటూ నిర్మల టిఫిన్ సిద్ధం చేయించటానికెళ్ళిపోయింది.

తర్వాత కొన్నాళ్ళకు నళిని వుత్తరం (వాసింది. అక్కడ జరిగిన సంగతులు విపులీకరిస్తూ. వాళ్ళ మామగారు చాలా కుమిలిపోయారట 'మమ్మల్ని డబ్బుతో కట్టేశావు' '(పేమను కొనలేవు' అన్న మాటలను పదేపదే మననం చేసుకుంటూ. కొన్నాళ్ళ పల్లె కెళ్ళివస్తానని వెళ్ళారట. బహుశః రారేమో కూడ. ధాన్యం తీసుకొచ్చి పాతరవేయించి అందరూ వారంరోజుల పాటుండి వెళ్ళిపోయారట. ఆ వారం లోను అత్తగారెంతో ఆప్యాయంగా పల్కరించిందట. అక్కడే వుండి పొమ్మంటే కొన్నాళ్ళు పల్లెలో వుండి తర్వాత వస్తామని చెప్పివెళ్ళారట. నిజంగానే వారిలోని పరివర్తనను చూచాక అందరికీ వారు ముగ్గురక్కడే వుండాలనిపించిందట గానీ వారుండలేదు.

అత్తగారి అండలేని ఆయింట్లో చిన్న చిన్న కలత లప్పుడే (పారంభమయ్యాయట. పర్యవసానం ఎలా వుంటుందో. వేరువేరు వంటలు చేసుకుంటే ఏ గొడవ వుండదంటూ ముగించింది నళిని.

(పసాద్‌గారి జీవితం సాఫీగా గడుస్తోంది. నలుగు రాడపిల్లలకు పెళ్ళయింది. ఎవరి కాపురాలు వారు సుఖంగా చేసుకుంటున్నారు. ముగ్గు రబ్బాయిలు చక్కగా చదువుకుంటున్నారు. పొలాలు 'సస్యశ్యామలంగా' వున్నాయి. మనవడు, మనమరాలు వచ్చీరాని మాటలతో, బోసినోటి నవ్వులతో, తాత, అమ్మమ్మ గార్ల హృదయా లా(కమించుకున్నారు. సంతృప్తితో గూడిన చిరునవ్వు అతని పెదాలపై నాట్యమాడుతుంటే వి(శాంతిగా కళ్ళు మూసుకున్నాడు.

ఎవరో వచ్చి పిల్చారు.

గబగబ కండువ మీదేసుకుని తలుపు తెరచాడు. యెదురుగా తన స్నేహితుని కొడుకు మాధవరావు నించునివున్నాడు.

'రావోయ్. నాగార్జునసాగర్ నించేనా? ఏమిటి విశేషాలు"

రావు, (పసాద్‌గారి ముఖంలో మూర్తీభవించిన సంతృప్తిని, (పశాంతతను చూస్తూ కాస్త తటపటాయించాడు. లోపలికి వెళ్ళి కుర్చీలో కూచున్నారు. కమలమ్మ చేటలో బియ్యం పోసుకుని గుమ్మంలో కూచుంది కూతురి కబుర్లు వినేందుకు.

అది సాయం సమయము. కిటికీల్లోంచి నీరెండ గదినంతా బంగారు ఛాయతో నింపింది. పరిమళవంతమైన (పకృతి, అస్పష్టంగా వినిపిస్తున్న మంజుల రవాలు, విరజాజి సుగంధ మిళితమైన చల్లటి గాలి, ఆ భార్యా భర్తల ముఖాలలోని పౌర్ణమి వెన్నెల్లా (పకాశిస్తున్న ఆనందం, అతను వచ్చిన పని కంతరాయం గల్గించినై. కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడిచినై.

"ఏం నాయనా? ఎప్పుడు రావటం? అమ్మాయిని కలుసుకున్నావా?" కమలమ్మ తాళలేక (పశ్నించింది.

"మధ్యాహ్నం బస్సులో వచ్చాను పిన్నీ. కుసుమను కలుసుకునే వచ్చాను. మిమ్మల్నందర్నీ చూడాలని వుందట. అందర్నీ అడిగానని చెప్పమంది."

కమలమ్మ కళ్ళు అ(శుపూరితాలైనై. "ఏమన్నా నాయనా. అందర్లోకి చిన్నది. దూరంగా వెళ్ళింది. అబ్బాయి కులాసానా? ఇంకా కబుర్లు చెప్పు. ఎప్పుడూ మాపమ్మంటూవుగా? ఇల్లు, వసతులు, అల్లుడుగారి పని, అంతా చెప్పునాయనా — ఒక్కత్తి యెలా వుంటుందో— ఇరుగుపొరుగు......"

"ఆపవే. అబ్బాయికి తెలుసులే— చెప్పనీయ్."

"ఇంటివసతి అంతా బావుంటుందండీ. పనివాళ్ళు దొరకరుగానీ చక్కని చిన్నయిళ్ళు. మనమే చేసుకోవచ్చు. డబ్బుపెడితే పనివాళ్ళు సైతం దొరుకుతారు. (పక్కింటివారెంతో స్నేహంగా వుంటారు. బాగానేవుంది కానీ......"

"కానీ యేమిటోయ్" అన్నారిద్దరూ ఆ(తంగా.

"నెల(కితం అత్తగారు, మామగారు, బావగారు అబ్బాయి, వాళ్ళింటికి వచ్చేశారు. అక్కడే వుంటారుట"

"పోనీయ్‌లే— యెవరో సాయంగా ......"

"పోనీలే కాదుపిన్నీ ...... అందుకే వచ్చింది

యిమ్మల్ని కలుసుకొమ్మని మరీమరీ చెప్పింది"

"ఏతే— నా తల్లికి సుఖం లేదన్నమాట" దుఃఖంతో గొంతుపూడింది.

"ఊఁ" అన్నాడు రావు.

ప్రసాద్‌గారి ముఖం పాలిపోయింది. నుదుటిమీది స్వేదబిందువులు సంధ్య కాంతుల్లో సన్నగా మెరుస్తున్నాయి. తడబడుతున్న చేతులతో నెమ్మదిగా తుడుచుకున్నాడు.

"ఏం జరిగింది నాయనా? అంతా చెప్పు" అన్నారు.

"ఏదో లంచం తీసుకున్న నెపంమీద వారిబావగారికి పనిపోయిందట. అత్తగారి ఆరోగ్యం సరిగా లేదట. అందరూకలసి రెండో కొడుకు దగ్గరకొచ్చేశారు."

"మేష్టారు లంచాలుదీయుట మేమిటోయ్"

"ఫస్టు ఫారంలో చేర్చుకోటానికి పెద్ద హంగామా, పరీక్షలు వున్నాయిగా? ఒక్కో సీటుకు రెండుమూడొందలు డబ్బుతీసుకుని ఉట్టి బండరాముడినిగూడ పాస్ చేయిస్తుంటేమరి!"

"ఛీ — ఛీ — పాడుపని. తర్వాత సంగతి" ప్రసాద్‌గారన్నారు.

"వచ్చిన క్రొత్తలో బాగానేవుంది. పెద్దవాడికిగూడ అక్కడే పనికోసం ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ట్యూషన్లు చెబుతున్నాడు. భారమంతా కుసుమ, సుబ్బారావులపై బడింది. అంతా బాగానే సర్దుకుపోతున్నారు. ఒకరోజు సాయంత్రం భోజనాల వేళకు సుబ్బారావు పరుగెత్తుకొచ్చాడు. సంగతేమిటంటే నాలుగేళ్ళ కుర్రాడు కుసుమ బొట్టుపెట్టెలో రూపాయి తీస్తుంటే కుసుమ చూచిందట. అంతకు ముందుగూడ కొంత చిల్లరపోతే తనంతగా పట్టించుకోలేదట. నెలాఖరు రెండే రూపాయ లున్నాయట. తీసుకునిపోతుంటే కుసుమ కోపంపట్టలేక రెండు తగిలించి కేకలేసిందట. ఇంట్లో సుబ్బారావులేడు. ఆపిల్లవాడు చిన్నవాడుగా — ఎదిరించలేక— అబద్ధం చెప్పటం చేతకాక అలానించుని యేడుస్తూ "మా నాన్న తెమ్మన్నాడు" అని చెప్పాడట. కుర్రాడి మాటలు నమ్మాలి. కాని యెవరూ నమ్మలేదు. పెద్దవాడలాటి వెధవలాగే వున్నాడు. చిన్నవాడికిగూడ వాట్ని అంటించి వాడబద్ధం చెబుతున్నాడని సర్ది చెప్పుకున్నారట. ఆ మరుసటి రోజునుంచీ మరదలు మీద తల్లి కేమోమో చెప్పటం, ప్రక్కింటి కూరికే వెళ్తుందని చెప్పటంతో ప్రారంభించి తనకుసరిగా వడ్డించటంలేదని, బిడ్డకు సరిగా పెట్టదని హెచ్చరించేవాడు. అసలుచూస్తే కుసుమకి వాడంటే యెంతో ప్రేమ, వాడికిగూడ కుసుమంటే చెప్పరాని ప్రేమ. ఎక్కడికెళ్ళినా వాడిని వెంటదీసుకు పోతుంది. అత్త మంచంలోవుంది మరి అన్నీ నమ్మేసింది.

నాల్గు రోజులనుంచి ఆమె లేచి తిరుగుతోంది. మరేం జేస్తోందో నాకుమాత్రం తెలీదుగానీ, సెలవు పెట్టాను, ఊరికెళ్తున్నానని చెప్పటానికెళ్తే బోసిమెడతో, పాతచీరతో పీక్కుపోయిన కుసుమ ముఖంతో కనబడింది. నాతో మాట్లాడేందుకుకూడ భయపడింది. "నాన్న ఒకసారి రమ్మన్నయ్యా" అంటూ గబగబ వెళ్ళింది. సుబ్బారావు లేడు. టైం [illegible]తే వచ్చేశాను. మీరు వెంటనే కదలాలి. చాలా కథ-జరిగినట్లుంది." అతను బాధగా అన్నాడు.

కమలమ్మ దుఃఖం కట్టలు త్రెంచుకుంది.

ప్రసాదరావు కాళ్ళు పైకెత్తుకుని తలపట్టుకుని కూచున్నాడు. ఎవ్వరూ మాట్లాడటంలేదు.

"ఇదేం ఖర్మండీ...... వళిని సంబంధాన్నిగూర్చి రోజుల తరబడి ఆలోచించాము. ఎంతో భయపడ్డాము. ఇప్పుడంతా చక్కబడి సుఖంగావుంది నాయనా.... చిన్నదని, నోరులేనిదని, అత్తపోరుండదని ఈ సంబంధాన్ని జేసుకున్నాము. ఎంతో మంచి కుటుంబమట. అబ్బాయి కాస్తోమీ లేకపోయినా మంచి జీతగాడేఅని, నాతల్లి సుఖపడిపోతుందని ఎంతో సంబరపడ్డాము...... దాని జీవితాన్నిలా వెలగబెట్టాము. త్వరగా వెళ్ళండీ.... నాతల్లి యెంత కష్టపడుతుందో?"

కమలమ్మ కొంగు నోటికడ్డం బెట్టుకుని ఏడుస్తోంది.

"దీనికంతా కారకుడు సుబ్బారావు అన్నయ్యే పిన్నీ. అతనికేదో ఒక పని దొరికి వెళ్ళిపోతే అంతా చక్కబడుతుంది."

తండ్రి : ఒరేబాబూ! అమ్మకు మరి కొంచెం రోజుల్లో పాప పుడుతుంది. నీకు చెల్లికావాలా? తమ్ముడా?

కొడుకు : నాకు మేక పిల్ల కావాలి నాన్నా ఆడుకొంటాను.

క. శర్మ.

మాచెర్ల స్టేషన్‌లో దిగి అటు ఇటు చూచారు ప్రసాద్‌గారు అల్లుడికోసం. ఆయన ఊహకు తట్టనేలే దుత్తరం వ్రాయలేదని. స్టేషన్‌లో పూలు, పండ్లు కొనుక్కొని బయలుదేరారు. అందర్నీ కనుక్కొంటూ కూతురింటి తలుపుదగ్గరాగారు. వారి హృదయంలో వేయి రైళ్ళు పరుగెత్తాయి. కుసుమ నిజంగా కుసుమే, చీర నలగనివ్వదు, తల చెరగనివ్వదు, ముఖం వాడనివ్వదు. చదువుకోటానికిమాత్రం బుద్ధి పుట్టలేదు గాని, లేకపోతే నిర్మలలా పైకి చదివేదే. రాజమండ్రి స్టేషన్‌లో భర్తతో వెడుతూ లక్ష్మీదేవిలా నవ్వుతూ తన కానంద భాష్పాలు రప్పించింది. కుసుమపై, చిన్నదని, ఎంతో ప్రేమ. ఒక్కటే ఒక్క చెడు గుణం— మొండిఘటం. మొదటిసారి వచ్చినప్పుడు "నాన్నా —నాన్నా—నాన్నా" అంటూ నవ్వుతూ బోలెడు కబుర్లు చెప్పింది. ఏదో పాత కుట్టుమిషన్ కొని తన భర్త యెంచక్కా రిపేర్ చేశారో, తనకు ఎంత బాగా కుట్టటం చేతవునో పెద్దమనిషిలా చెప్పేసింది. ఈ ఆడపిల్లలే అంత. పెళ్ళవగానే ఆరిందాల్లా అయిపోతారు. ఇదంతా ఆలోచిస్తూ ఆయన తలుపు తట్టి, లోపలికెళ్ళటానికి వెనుదీస్తున్నాడు. తం, పూర్వపు కుసుమనుగూర్చిన తీయటి తలపులకు, ప్రస్తుతం కుసుమ దుఃఖమయ జీవితానికి ఆ తలుపులే అడ్డంగా వున్నాయి. దాన్ని త్రోసి అత వాదుఃఖాన్ని చూడలేడు.

లోపలినించి మాటలు వినిపిస్తున్నాయి, "వెళ్ళు —వెళ్ళు. నీ ముఖం చూపించక" అంటోంది ఒక స్త్రీ కంఠం.

ప్రసాద్‌గా రాగలేకపోయారు తలుపుతట్టారు. అత్తగారు తలుపుతెరచి అకస్మాత్తుగా వచ్చిన వియ్యంకుని చూచి క్షణంసేపు దిగ్భ్రాంతయ్యి, వెంటనే తెప్పరిల్లి ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించింది. ప్రసాద్‌గారు మౌనంగా లోపలికెళ్ళారు. ఆమె కుశలప్రశ్నలేసింది. ముభావంగా జవాబు లిచ్చాడు. వియ్యంకుడొచ్చాడు. అందరూ కనబడ్డారు గానీ కావలసిన ఇద్దరూ కనిపించలేదు.

"అమ్మాయిని చూచిపోదామని వచ్చాను". అన్నారు.

"తలనొప్పిగా వుందని ఇంకా తలన్నా దువ్వుకో లేదు. స్నానంచేయకుండానే పడుకునివుంది. పిలుస్తానుండండి" అంటూ లోపలికెళ్ళింది.

"కుసుమ, బంగారుతల్లి, యెలావుందో " అనుకుంటూ గుమ్మంకేసి ప్రేమపొంగి కాలువలై పారుతుంటే చూస్తూ కూచున్నాడు.

బాగా చిక్కిపోయి, కళ్ళచుట్టూ యేర్పడ్డ నలుపుదనాన్ని ప్రస్ఫుటంగా దెలియజేస్తున్న తెల్లని కళ్ళు. ఆ కళ్ళలో మునుపటి తళుకులేదు. ఆచూపుల్లో భావంలేదు. వెర్రిచూపులవి. ముఖంనిండా తెల్ల కళ్ళే వున్నాయి. ప్రసాద్‌గారు కూతురి వాలకం చూచి స్తంభించిపోయారు. గుమ్మాని కానుకుని నించున్న కుసుమను చూస్తుంటే పితృహృదయం దుఃఖంతోకుంచించుకు పోయింది. కళ్ళలో నీళ్ళుసుళ్ళు తిరుగుతున్నాయి.

అమాంతంగాలేచి బిడ్డతలను రెండుచేతులతో పట్టుకుని తననుదురు ఆమె తలకానించి "తల్లీ — కుసుమా—యిలా గయిపోయా వేమమ్మా" అంటూ కన్నీరు కారుస్తున్నాడు.

"అన్నగారూ, వేవిళ్ళయ్యె, ఒక్క మెతుకైన దిగటంలేదు. మరిచిక్కి శల్యం యింకెలా వుంటుంది" అందామె.

ప్రసాద్‌గారు కూతురినివిడిచి కన్నీళ్ళు తుడుచుకుని కుర్చీలో కూలబడి ఆమెవైపు వింతగాచూచాడు. తనకుతెలీదూ, ఒక్కమెతుకు దినకపోయినా రూపంలోని నిండుదనం, కళ్ళలోని కాంతి, దేహంలోని లోని నునుపుదనం, ఎరుపుదనం — అన్నింటికన్నా తండ్రివస్తే సంతోషంతో ఆహ్వానించే ఆ తీరు!

"అక్కగారు— నాకుతెలుసండీ— బిడ్డ అందుకేగాదు అలాగయింది. ఏదో కారణముండాలి" అన్నాడు.

ఆమెనిష్కల్మషంగా నవ్వినట్లు నవ్వింది "కారణమేముంటుంది. మేమిక్కడుండటం సుతరామూ దానికిష్టంలేదు. తనస్వేచ్ఛకు భంగం......"

గుమ్మంలో అడుగిడుతున్న కొడుకునుజూచి గబుక్కున ఆపేసింది. కుసుమ భర్తరాకను గమనించి వాకిటవతలివైపు వెళ్ళి తండ్రిమాత్రం కనబడేలా నించుంది. మామగారినిచూచి ఆశ్చర్యపడ్డాడు. అతను నోరుతెరవకముందే ప్రసాద్‌గారు రుద్రేకంతో అల్లునిభుజం ఒకచేత్తో పట్టుకుని రెండవచేత్తో కుసుమను చూపుతూ "నా చిన్న కూతుర్ని, పుత్తడిబొమ్మను నీ చేతిలోపెట్టి యేలుకోవయ్యా అంటే యిలాగేనా చేసేది.! నా బిడ్డ సుఖపడుతుందని యెన్నోకలలు కన్నానే, అన్నీ నిజంగా

పగటి కలలైపోయాయి. ఎందుకిలా జేశావు. నాతల్లి చేసిన తప్పేమిటి" అనేశారు.

కుసుమకు దుఃఖం ఆగటంలేదు. తనేడిస్తే తండ్రి మరీ కృంగిపోతాడు. బలవంతాన అణచు కొంటోంది. తత్ఫలితంగా హృదయం భారంగా త్వరితగతిని లేస్తూపడ్తూవుంది. కళ్ళు రెపరెపలాడు తన్నాయి. అమాంతంగా పరుగెత్తి నాన్న హృదయంలో తల దాచుకోవాలనేకోర్కె నతి ప్రయత్నంమీద యెదు ర్కుంటోంది.

సుబ్బారావు మాట్లాడలేదు. జాలిగా భార్యవైపు చూచాడు. మామగారి ముఖంలోకి చూస్తూ వుండి పోయాడు.

ప్రసాద్‌గారు గ్రహించారు. ఒంటరిగా కలుసు కుని అడగాలి, తలిదండ్రుల సమక్షంలో చెప్పడు.

ప్రసాద్‌గారిక వుండలేక గబగబ బైటికివెళ్ళి పోయారు. అతని చిన్ననాటి స్నేహితుడొకడు ఆ వూళ్ళోనే వున్నట్లు మాధవరావు చెప్పాడు. అందర్నీ కనుక్కుంటూ ఆ యిల్లు చేరేవేళకి సంధ్య దాటిపోయింది.

స్నేహితులిద్దరు కొన్నేళ్ళనంతరం కలుసు కున్నారు. కుశలప్రశ్నలైనై. అసలు సంగతికొచ్చారు.

ప్రసాద్‌గారంతా విశద ర్చారు. అతను ప్రసాద్ వైపు జాలిగాచూచాడు. "ఏం చేయాలనే నా నీ సమస్య?" అవునన్నట్లు తలూపాడు.

"ఏముందోయ్ వెంటనే తీసుకెళ్ళిపో......"

"ప్చ్" అంటూ తలఅడ్డంగా ఆడించాడు ప్రసాద్‌గారు.

"మరి?"

"సుబ్బారావు బుద్ధిమంతుడు. భార్యాభర్తల్లో లేశమైన లోపంలేదు. ఎంతో అనురాగంతో ప్రేమగా వుంటాడట. భర్తనొదలి రమ్మంటేరాదు. సరిగదా వారిద్దర్నీ వేరుచేసినపాపం మనకు జుట్టుకుంటుంది. భర్తసరైనవాడు కాకపోతేగదా పిల్ల నమాంతంగా తీసుకుపోయేందుకు......"

"ఐతే అల్లుడు మంచాడన్నమాట......" అతను ఆలోచనా పూర్వకంగా అడిగాడు.

ప్రసాద్‌గారు అలాస్నేహితుని ముఖంలోకి చూస్తుండిపోయారు.

"ప్రసాద్! తెలీకడుగుతాగానీ యీ సంబంధం యెలా చేసుకున్నారంట?"

"అందరూ మంచి కుటుంబం అన్నారు. పిల్లో డిది మంచిపని. అందరికీ పెళ్ళయిపోయాయి. అత్తమామలు మర్యాదస్థులు మంచివారన్నారు. ఇక యిందులో యేలోపంవుంది చెప్పు వద్దనుకో టానికి"

"ఔన్లే. మంచివారని చెప్పినవాళ్లెవరు?"

"ఎందుకు? సంబంధం చూపిన ఫలానాపేరయ్యా మాతోవచ్చిన యింకో మధ్యవర్తి. అతనిది రాజమండ్రిలే. చాలా వాళ్ళుగా మాకుబాగా పరిచయం."

"నిజమేలే పెళ్ళి చేయాల్సొస్తే యెన్నైనా అబద్ధాలాడొచ్చు........"

ప్రసాద్ నోటంట మాటరాలేదు. నోరుతెరచు కుని స్నేహితునివైపు కన్నార్పకుండా చూస్తుండి పోయాడు.

"అందరూ మంచాళ్లాలే. కంగారుపడకు. కానీ ఆపెద్దా డున్నాడే వాడు యముడే అనుకో, రాక్షసు లున్నారా యీ లోకంలోఅంటే, వాడిపేరు ముందు జెప్పవచ్చు. వాడిభార్య, మా పెద్దకోడలు ఒక ఊరి వారే. స్నేహితులుగూడ. పాపం ఆపిల్లభర్తనుగూర్చి చెప్పుకుని యేడ్చేదిట. వాడెంత నీచాని కొడిగట్టా డంటే, కట్నం సరిగా తేలేదన్నకోపంతో ఆమె నవ మానించటం మొదలెట్టాడట. భార్య అలాంటిది కాదని తెలిసిగూడ యిలాంటి మాటలని ఆమెను నానా బాధలు పెట్టాడట. అలాఅని ఆపిల్లను పుట్టింటికి పంపేస్తే వేరేపెళ్ళిచేసుకుని మళ్ళీ కట్నం గుంజుకుందామనిట. ఆ పిల్ల పురిటికనివచ్చి పురిటిలోనే పోయిందిగానీ, ఆపిల్ల సామాన్యమైన చావు చావలేదు. ఆత్మహత్య చేసుకుందట. అంటే వాళ్ళన్నయ్య నాటువైద్యంచేస్తాడులే. సర్పవిషం త్రాగిందట. అని మాకోడలు జెప్పింది. ఎంతవరకుని నిజమోగాని, యిలాంటి సందర్భంలో త్రాగినా త్రాగుండవచ్చు. బ్రతికి సుఖపడే దేముంది? ఇలాటి చావులెన్నోలే.... అందుకే కుసుమని తీసు కెళ్ళిపో, వాడికి పెళ్ళయ్యాక ఉద్యోగం దొరకాక పంపిస్తాననిచెప్పు. మీఅల్లుడికిగూడ నచ్చజెప్పు. నీళ్ళుపోసుకుందన్నావు. పంపిస్తాడులే. ఈ నెపం మీదైనా తీసుకునివెళ్ళు."

ఉపాధ్యాయుడు: కోడికి గుడ్డుకూ గల తేడా ఏమిరా?

విద్యార్థి: కోడి గుడ్డుపెట్టను. గుడ్డు కోడిని పెట్టను. అంతే సార్.

నాగేశ్వరరావ్.

ప్రసాద్‌గారు గుండెదడదడ లాడుతుంటే పాలి పోయినముఖంతో నేలకేసి చూస్తుండిపోయారు. అతన్ని చూస్తున్న స్నేహితుని హృదయం జాలి ప్రేమలతో నిండిపోయాయి.

"అలా బెంబేలు పడిపోతావేం ప్రసాదూ. పెద్దవాళ్ళం ధైర్యంగా వుండాలి. ఒకవేళ యీ సంగతి ముందే తెలిసినా, అల్లుడుమంచాడు, దూరంగా వుంటారు, బావకు భయపడాల్సినవుస రం యేమొచ్చిందని భావించి పెళ్ళిచేసే వుంధురు. ఇలా పనిపోగొట్టుకుని తమ్ముడిదగ్గర తిష్టవేస్తాడని అనుకుంటామా చెప్పు. అల్లుడు మంచాడు కాక పోతేగదా బాధపడాలి."

"ఔను. పెద్దవాడిచేత వేరేకాపురం పెట్టిస్తే"

"నీమతి సరిగాపనిచేయటంలేదోయ్. ఒకేవూళ్లో వేరేఅన్నా ఒకటేఅన్నమాట. చిన్నవాడింటి సామా నంతా పెద్దవాడింటికి రవాణాచేస్తారు. అది వట్టి పనికిమాలిన పనైపోతుంది. అంగవైకల్యం గలవారిపై తలిదండ్రులకందరిపైకన్నా ఓమెట్టు ప్రేమెక్కువగా వుంటుంది. అలాగే దుష్టులపైన, చిల్లరగాతిరిగే వెధవలపైన, పని నిలకడగా చేయ లేని వారిపైన, అంటే యెంచేతకానివారిపై యెక్కువ ప్రేమవుంటుంది. అంతమాత్రానికే వాళ్ళుకొడుకు దుష్టత్వాన్నంగీకరిస్తున్నారనుకోకు. అది మాతాపితల ప్రేమ. ఆ ప్రేమకు విచ క్షణ వుండదు. పెద్దవాడు, బ్రతుకుతెరువులేక అల్లాడిపోతాడనే ఆందోళనతో వాడిని పోషిస్తారు. వాడు మారడని తెలుసు. అందుకే ఒకడు సుఖి స్తుంటే, రెండోవాడు తిండిలేక బాధపడుతుంటే చూడలేక వున్నవాడినుంచి తీసి లేనివాడి కిస్తారు అది మానవనైజం. రోజూ చూస్తుండే విషయమే."

ప్రసాద్ ఆలోచిస్తున్నాడు. ఏదో స్ఫురించింది. అన్నాడు "పోనీ అందరినీ యెక్కడికేనా వెళ్ళివుండ మని, నెలనెల డబ్బుపంపుతారని చెబితేనో".

అతను నవ్వాడు. ఆ నవ్వులో యేదో లోటవి పించింది. "చెప్పానుగా, నీ మనస్సులో, కూతురు సుఖంగా వుండాలనే భావాన్ని పై అంతస్థులో వుంచావు. ఈ లోపుగా వుండే బండరాళ్ళు, అగాధాలు నీదృష్టిలో పడటంలేదు. చేతిలోవున్న కామధేనువు నొదిలేసి యెక్కడికో వెళ్ళి ఒక గోవును నమ్ముకో మంటే యెవరిష్టపడ్తారోయ్. ఇక్కడైతే చేతి నిండా డబ్బుంటుంది. కోడల్ని అదుపులో వుంచవచ్చు. చిన్నవాడి నాడించవచ్చు. మీరిక్కడనుంచి పంపే ఏభైరాళ్ళు వాడి సిగరెట్లకైనా చాలవు. అందుకే కుసుమని తీసుకెళ్ళిపో. అల్లుడికిచెప్పు వారు వెళ్ళేదాక భార్యను పంపనని. అపార్థం చేసుకునేవు. బావ ఒక్కడినే పంపుతామంటారేమో. అంగీకరించకు. బావకు సరఫరా జేసే తల్లివుంది. అది జ్ఞాపకం పెట్టుకో."

"ఇలాటివారు చిన్నాడి కెందుకు జేయాలట పెళ్ళి?"

అతను బిగ్గరగా నవ్వాడు "పెద్దవాడు పని పోగొట్టుకుని తమపై ఆధారపడ్డాడని వాళ్ళకిమటుకు తెలుసేవిటి?"

ప్రసాద్‌గారు లేచారు. "వెళ్ళొస్తా" అంటూ సెలవుతీసుకుని రెండడుగులు వేసి చటుక్కున ఆగి స్నేహితుని చేయిపుచ్చుకుని "నీవుకూడా రావాలి. కుసుమని చూస్తుంటే నా బుర్ర తిరిగిపోతుంది. నాకండగా వుంటే అల్లుడిని ఒప్పించగలను."

అతను కాదనలేదు. అక్కడే యిద్దరు భోంజేసి బయలుదేరారు.

ఇల్లు చేరేసరికంతా నిశ్శబ్దంగావుంది. కుసుమ నీళ్ళుతెచ్చింది. చీరమార్చుకుని, తలదువ్వుకుని పూలు పెట్టుకుంది. ఎందుకో ఆమెముఖంలో సన్నటికాంతి మెరుస్తోంది. బహుశః తండ్రి తమ సమస్యను పరిష్కరించగలడన్న ఆశ కాబోలది. తండ్రి స్నేహి తునికి నమస్కరించింది.

"అబ్బాయేడీ...." అన్నారు ప్రసాద్

"మీకోసం చూస్తున్నారు. ఇంకా భోంచెయ్య లేదు"

"నా భోజనమైందమ్మా. త్వరగా భోంచేసి రమ్మను" అంటూ కుర్చీలో కూర్చున్నారు.

కుసుమ తండ్రివైపు దుఃఖంతో చూచింది. "తన యింటికి వచ్చినా చేతులారా తండ్రికి భోజనం పెట్టేయోగం తనకులేదనే భావం" ఆ చూపుల్లో వ్యక్తమైంది.

"ఫరవాలేదమ్మా. బాబాయిగారింట్లో తిన్నాను" అన్నారు.

అల్లుడుగానీ, వియ్యంకుడుగానీ భోజనం ప్రసక్తి తేనేలేదు. గుమ్మంలోకొచ్చి అత్తగారే

రమ్మంది. "మీకోసం కాచుకుని కూచున్నామరి. కాస్త......"

"వద్దండీ....అక్కడ మా చెల్లి బలవంతంచేస్తే తినక తప్పిందికాదు"

ఆమె ఫరవాలేదంది. కాసేపటికెళ్ళిపోయింది. కొన్ని క్షణాలు గడిచినై. ఒక కంచం అంగణంలోకి పడింది. మరుక్షణంలో అంగణంలో మంచాలమీద దుప్పట్లు పరుస్తున్న కుసుమ గజగజ ఒణికిపోతూ చప్పున తండ్రిదగ్గరున్న టేబిల్ దగ్గరకెళ్ళి యేదో సర్దుతున్నట్లు నటించింది. ఆమె ముఖంలోని భయాందోళనలు, తడబడుతున్న చేతులు, పాలిపోయిన ముఖం చూస్తుంటే—సింహంబారినించి రక్షించుకో జూచిన హరిణంలా బెదరిపోయింది. అక్కడ కూచున్న ఇద్దరు వ్యక్తులు కుసుమని చూస్తూ స్తంభించిపోయారు.

వెంటనే "రాళ్ళు, రాళ్ళు.... పెట్టేది అన్నమా, సున్నమా.... రాళ్ళా .... ఛీ ఛీ .... కుసుమా...." అంటూ ఒక వ్యక్తి దూసుకుంటూ హాల్లోకి వచ్చాడు. నిర్మల బెదరిపోతూ నుంచుంది. అక్కడున్న వారిద్దర్ని చూచి గబుక్కున తలుపు తెరచుకుని వెళ్ళిపోయాడు.

"మళ్ళీ వడ్డించాను రారా...." అంటోంది తల్లి. అంతా, కన్నుమూసి కన్ను తెరచేలోగా అయిపోయింది. అందరూ తేరుకునేలోగా గుమ్మాని కవతల ఆమె మాట్లాడుతోంది "అన్నగారూ, కుసుమకు చెప్పేదల్లా పైపనులే. అంతా నేనే చూచుకుంటాను. బియ్యంకూడ యేరటం, గాలించటం రాకపోతే యెలా చెప్పండి."

ప్రసాద్‌గారికోపం జడలు విప్పుకుంది "అక్కగారూ, దానిలో లోపంవుంటే మీరు గద్దించాలిగానీ, నాముందు, నా కూతుర్నలా అనొచ్చా! భర్త, అత్తమామగార్లుండగా అతనలా ప్రవర్తించవచ్చా. అతని కేం అధికారముందీ యింట్లో!"

బయటినుంచి యెవరో వెకిలిగా నవ్వుతున్నట్లనిపించింది. ప్రసాద్‌గారు కోపంతో తలుపు తెరచిచూచారు.

ఎవరో దూరంగా గబగబ వెళ్ళిపోతున్నాడు.

"ముగ్గురి నోట పడని రాళ్ళు వాడ నోట్లోనే పడ్డాయా?"

ఆమె అక్కడలేదు. కుసుమ కన్నీరు తుడుచుకుంటోంది.

"ఎప్పుడైన నీమీద చెయ్యివేశాడా తల్లీ" అన్నాడతను.

"లేదు బాబాయ్. కానీ చేతిలో యేదన్నావుంటే విసిరేస్తారు! నాల్గురోజుల్నుంచి యిలానా." అత్తగారి పిలుపుతో కుసుమ వెళ్ళిపోయింది. ...

"పాపం స్వతహాగా అత్త మంచిదిలానే వుంది. కొడుకు బాధపడటం, తినకపోవటం కుసుమ మూలానే అని కుసుమమీద కోపం. కొడుకు మాటలువిని కుసుమని హింసించుతోంది కాబోలు" అన్నాడు అతను.

కాసేపటికి సుబ్బారావొచ్చాడు. అందరు కలిసి నాలుగైదిండ్లు దాటి అక్కడొక యింటికి తాళం వేసివుంటే ఆ యింటి వరాండాలో కూచున్నారు.

"అంతా చూస్తున్నాను. అసలు సంగతిచెప్పు" ప్రసాద్ అడిగారు. సుబ్బారావు బాధగా మామగారిని చూచాడు, "కుసుమకు సుఖంలేదండి. నేను ప్రొద్దుట వెళ్ళి సాయంత్రానికొస్తాను. ఈ లోపుగా యింట్లో యేం జరుగుతుందో తెలియదు. కుసుమ నడిగితే మా అమ్మ సాధిస్తోందని చెబుతుంది. అన్నయ్యసంగతి నాకుతెలుసు— చిన్నప్పటినుంచి తన యిష్టాని కడ్డులేదు. తనసెదిరించేశక్తి ధైర్యం నాకు లేవు. తనదొంగ చేష్టల్ని కుసుమ కనిపెట్టిందని దానిమీద కోపం. తెలుసుగా అంతా మాధవ్ చెప్పి వుండాలి. క్లర్కుపని దొరికిందిగాని, డబ్బువిషయంలో అతనికోర్కెల కంతంవుండదని ఆపని నేనే ఇవ్వవద్దని ఆఫీసర్‌ను బ్రతిమాలాను. అదొహందుకు మంచిదే, లేకపోతే వేలకు వేలు గవర్నమెంటు డబ్బు కాజేస్తే, అమ్మనాన్న నాదగ్గరనుంచే వసూలు చేస్తారు. అందుకే ట్యూషన్స్‌తో తృప్తిపడమంటుంది అమ్మ. కుసుమనుగూర్చి చాడీలు చెబుతాడు. అంతా అబద్ధమంటాను. చివరికి కుసుమ పనుల్లో గూడ లోటుంటోంది. చిన్నవాడికి గ్లాసుడు పాలివ్వవలసింది అర్ధగ్లాసే వుంటాయి. మిగతా సగం యేమైనవో మనం గ్రహింపగలం గానీ అమ్మ గ్రహించదు. కోడలిపనే అంటుంది.

చూచారుగా యివ్వాళ తనకంచంలో రాళ్ళున్నాయి మా అన్నంలోలేవు. బాబుగాడి కెన్ని లడ్లిచ్చావే అంటాడు. అమ్మరెండో మూడో అంటుంది. ఒక్కటే చూపించాడు. అంటాడు. అంటే ఇక ఆ మిగతవి కుసుమ కాజేసిందన్నమాట. ఇవన్నీ మన

మణి : నువ్వు నిద్రలో కూని రాగాలు తీస్తావెందకూ?

రత్నం : అది నేను కాదు... దోమగారని ఓ సంగీత విద్వాం సుడున్నాడు. వారిదీ ఆ గానం.

కె. గోపాల్.

కెంతో విడ్డూరంగా కనిపిస్తాయిగానీ అమ్మఅర్థం చేసుకోదు. సహజంగా అత్తలకు కోడళ్ళమీద త్వరగా కోపం వస్తుందికదా? అన్నయ్యమాట లక్షరాలలా నిజం అంటుంది. వచ్చిన చిక్కేమిటంటే కుసుమ ఎదురుగా యేఫిర్యాదుచేయదు. నాలుగైదు రోజుల్నుంచీ యివ్వాళ ప్రవర్తించినట్లుగా ప్రవర్తిస్తున్నాడు. అది సహింపరానిది. ఏదో అగోచరశక్తి మమ్మల్నీవిధంగా ఆడిస్తోంది. ఎదిరించే శక్తిలేక ఈ నాటకంలో అందరం మామా పాత్రలను మేమె లాగో పోషిస్తున్నాము. మాకు నిష్కృతిలేదు. అన్నయ్య సన్మార్గం లోక్కాలి, అమ్మ సత్యాన్ని చూడగల్గే శక్తి సంపాదించాలి, అప్పటికిగాని మాకు సంతోషం, శాంతి వుండదు.... మీరేం చేసినా సరే...." అతని కంఠంలోంచి మాటలు ఆగినై. ఆ కొద్ది వెలుతురులో అతని కళ్ళలోని అశ్రువులు తళుక్కున మెరిసినై.

అతను కుసుమను పంపితే మంచిదని చెప్పాడు. ఈ వాతావరణంలో పిల్లవుండటం మంచిదికాదు. కుసుమకు భోజనంపెట్టరా? అన్న ప్రశ్నకు సుబ్బారావు అర్థంలేని నవ్వు నవ్వాడు. "మొన్నొకసారి ఒక మెషిన్ రిపేర్ చేయవలసి వచ్చింది, కాంక్రీటు కలిపేది. కంకర బోలెడంత యిసుక, బస్తాలకొద్ది సిమెంటు, కూలీలు అందరున్నారుగాని ఆ మెషినే తిరగనంటుంది. తొట్టిలో నిండుగా కాంక్రీటు సమపాళ్ళలోవుంది గాని ఆ మెషినులో తప్పుంది. అది పనిచేయటంలేదు. మానసికంగా బాధపడుతూ తిట్లుతింటుంటే తినటాని కెంతున్నా తినబుద్ధి వేస్తేగా? అందులో తనకిష్టమైనవి చేసిపెట్టడాని కమ్మకు ఓపికలేదు. తనుచేసుకు తినలేదు"

"అన్నట్లు— అమ్మాయి నగలేమయ్యాయి...." ప్రసాద్‌గారుత్సుకతతో అడిగారు.

"ఏదోపనికి డిపాజిట్ కట్టాలని, వేయికిపైగా డబ్బుకావాలని అమ్మతో చెబుతుంటే కుసుమ విన్నది. నాకప్పుడే అర్థమైంది. వదినె నగలుకూడ ఇలాగే కాజేశాడు. కుసుమ నగలమీద కన్నుబడిందని గ్రహించి స్నేహితుని ఇంట్లో దాచేశాను."

ఇంతమెలుకువగా ప్రవర్తించేవాడిని, అమాయకుడ్నిచేసి పాపం యెంత తిప్పలు పెడుతున్నారో వారిద్దరలా ఆలోచిస్తూ కూచుండిపోయారు. చివరి కతనన్నాడు.

"ఏంలేదు నాయనా. ఈ సందర్భంలో అమ్మాయిని పంపిస్తే మంచిది. పురుడుపోసుకుని వచ్చేలోగా ఏడాది వెడుతుంది. ఈమధ్యలో యేదైనా మార్పువచ్చి, రోజులు బాగుపడక పోతాయా?"

"అలాగే ననిపిస్తోంది నాకూను. మీరెప్పుడు వెళ్ళేది చెబితే కుసుమను సిద్ధంగా వుండమంటాను. అమ్మను ఒప్పిస్తాను."

కుసుమను పంపటం సామాన్య విషయమే. ఆమెవెళ్తే అన్నకు కావలసినంత స్వేచ్ఛ. ఇందులో అడ్డంకులేమీ వుండవు.

ఇంతలో వారికేదో స్ఫురించింది. చాలాసేపు నేమేమో చెప్పారతను. ప్రసాద్‌గారు, అల్లుడు మౌనంగా విన్నారు. అదికూడ ఒకందుకు మంచిదే అనిపించింది.

ఇల్లుచేరేసరికి అన్నతప్ప అందరు మేలుకునే వున్నారు. కుసుమను తండ్రితో పంపిస్తున్నానని చెప్పాడు. తల్లి అడ్డేమి చెప్పలేదు. ఆమె సరేఅంది. కుసుమ ఆనందాని కంతులేదు. అమ్మ హృదయంలో తలదాచుకుని ఒక్కసారి తనలోని దుఃఖాన్నంతా వెళ్ళగ్రక్కాలని కోరుతోంది. ఎన్నాళ్ళనుంచో లభించని ప్రశాంతనిద్ర ఆనాటిరేయి భర్త హృదయంపై లభించింది.

కానీ యిద్దరి హృదయాలు భారంగావున్నై. ఏ బెడదలు లేకండా సుఖంగావుండటం యెన్నడైన కాలేదు. అప్పుడే యెడబాటు. గాఢానురాగంతో పెనవేసికొన్న ఆ రెండుహృదయాలకిది భరింపరానిదిగా వుంది.

"మీరు వస్తుంటారుగా" అంది కళ్ళనిండా నీళ్ళు క్రుక్కుకుంటూ.

సుబ్బారావు చిరుగా నవ్వాడు. ఆమె యేడుస్తుంటే యెన్నోసార్లు ఆప్యాయంగా తుడిచాడు గానీ యీసారిమాత్రం అతనిచేయి వణికింది. పెదాలు సన్నగా కంపించినై.

"నేనుమాత్రం నిన్ను చూడకుండా వుండే గలనా కుసుం? అప్పుడప్పుడు వస్తుంటాను."

ఆమె అతన్ని విశ్వసించింది. రేపే ప్రయాణం. కుసుమ గుడ్డలు సర్దుకుంటోంది. అత్తగారు గది

గుమ్మందగ్గరకొచ్చి కొడుకుతో అంది "నాకనిపిస్తోంది— యింత త్వరగా పంపటం దేనికిరా? ఏడో నెలలో పోవచ్చులే. ముసిలిదాన్ని, రోగిష్టిని, యింటి చాకిరి యెవరు చేసుకుంటారురా? అదుంటే కాస్త వేయిసాయం......"

కుసుమ గుండెల్లో రాయిపడ్డది. భర్తవైపు దిగులుగా చూచింది.

"పనిపిల్లను చూస్తానులే. ఇదిమాత్రం యీ స్థితిలో యేం చేస్తుంది."

"పోనీలేరా. ఇంత త్వరగా......"

"ఫరవాలేదులేమ్మా. నాల్గు నెలలు నిముషంలో గిరుక్కున తిరిగిపోవూ?" అన్నాడు సుబ్బారావు.

సుబ్బారావుకు తెలుసు అన్న తల్లినిలా అనమని, కుసుమను పంపవద్దని ఆమెను ప్రేరేపించాడని. అన్న మీద కోపంవచ్చింది. కానీ....

అన్నలక్ష్యం యిప్పు డొకటే. తను పెళ్ళాడడు. సంసారభారం మోయలేడు. డబ్బంటే ఆశ, పిచ్చి. తత్ఫలితంగా తనకుద్యోగం స్థిరంగా వుండటం హుళక్కే అన్నమాట. ఈ జీవిత విధానం ఎంతో బావుంది. తల్లి దండ్రులున్నంతవరకే లోటూ ఉండదు. ఇప్పుడుండే ఆటంకం, పానకంలో పుడకలా కుసుమ మాత్రమే. భార్యా భర్తల మధ్య మనస్పర్ధలు లేవదీస్తే వారిద్దరిమధ్య శాశ్వతమైన యెడబాటు సృష్టిస్తే ఆ అవాంతరం తొలిగిపోతుంది. తమ్ముడిడబ్బుతో తనూ, బిడ్డా బ్రతికిపోవచ్చు.

వారిద్దర్నీ వెరు జేయాలంటే కుసుమ కేదైన ఘోరమైన తప్పునంటగట్టాలి. తమ్ముడు నమ్మాలి. ఇది నెరవేరాలంటే కుసుమ యిక్కడుంటేనే మంచిది.

కానీ అతను కట్టిన మేడలన్నీ పేకమేడలైనై. కుసుమ ప్రయాణం స్థిరపడి పోయింది. అనవసరంగా తల్లిని కేకలేసి నాల్గగిన్నెల్ని తన్ని గబగబ వెళ్ళి పోయాడు.

తల్లి నిద్రపోతున్నప్పుడు సుబ్బారావు వంటింట్లోకెళ్ళి చెక్కపెట్టెలోని స్టీలు సామాను, టిఫిన్ క్యారియర్, స్టౌవ్, వేరేపెట్టెలోపెటి తన మంచంక్రింద పెటాడు. అల్మైరాలోని వెండి సామాను, కుసుమ సరదాపడి కొనుక్కున్న ఫ్యాన్సీ సామాన్లంతా మరొక చెక్కపెట్టెలో పెట్టేసి బీరువాను యధాప్రకారం తాళంవేశాడు. నిర్మల యిచ్చినరేడియోను జాగ్రత్తగా అట్టపెట్టెలో కట్టేశాడు. కుసుమ కిదంతా అయోమయంగా వుంది.

"ఇవంతా యెందుకండీ.... నన్ను శాశ్వతంగా పంపిస్తున్నారా?" అంటూ భర్తహృదయంలో ముఖందాచుకుని వెక్కివెక్కి యేడుస్తోంది. అతని హృదయం కరిగిపోయింది. ఎంతో బాధపడ్డాడు. కుసుమ కన్నీటిని తుడుస్తూ అన్నాడు.

"అంతటి మూర్ఖుడ్నింకా కాలేదు కుసుమా? ఇక యింట్లో నీవుండవు. అన్న నడ్డగించేశక్తి అమ్మకులేదు. ఒక్కొక్కసామాను అమ్ముకుంటాడు. తీరా మంచిరోజులొచ్చి నిన్ను తీసుకొచ్చినప్పుడు యిల్లంతా ఖాళీగావుంటే.... గతజలసేతు

బంగారుపంజరం

బంధనం....లా అంతా అయిపోయాక యేమేమో చేస్తాముగానీ, అసలైనవాటిని పొందలేము. ఈవెండిగిన్నెలున్నట్లింతవరకు తెలీదు. నీ వెళ్ళాక యింటి నంతా భూతద్దంతో పరీక్షిస్తాడు.

ఈ బుద్ధి ముందునించీ వుండేదే, నా గుడ్డలు గూడ వాడుకుంటాడు. తీసుకెళ్ళి మా స్టోర్ రూంలో పెట్టుకోవాలి. ఇదంతా మొన్నరాత్రి మామయ్య, మీ బాబాయి నేను చర్చించుకున్నదే. మీ బాబాయే చాలా తెలివిగలవాడు.... కుసుమా యీ బిందె, గంగాళం, ఈ యిత్తడిగిన్నెలు గూడ నీతోపంపాలనివుంది... కానీ.... మరిక్కడ కావలసిన వస్తువులయ్యె. చూస్తుంటావుగా? నీవు, బాబుతో తిరిగొచ్చేసరికి.... యిల్లంతా ఖాళీగా వుంటుంది. మరి మళ్ళీసారె తేవాలి...." బుగ్గను సన్నగాగిల్లాడు.

అత్త మామలకు నమస్కరించి బండెక్కింది కుసుమ.

ఒక అమెరికను మరో రష్యను తాజ్ మహల్ ముందు తార సిల్లారు. రష్యన్ అమెరికన్‌తో 'ఎలా వుంది? తాజ్ మహల్' అన్నాడు.

"ఆశ్చర్యంగా వుంది. విదేశీ సాయం లేని రోజుల్లో కూడా భారతీయులు ఇలాంటిది కట్ట కలిగారంటే గొప్పవాళ్ళేనని సందేహం వస్తోంది."

భానుదుర్గాప్రసాద్.

"అదేమిటిరా? రేడియోకూడ పంపుతున్నావా? ఆరెండుచెక్కపెట్టెల్లో యేవుంది? ఐనా అంత సామానెందుకురా, కూలీలకి బోలెడుఖర్చు, యేదైన పత్రాని కెళ్తోందా యేమిటి?" అంది అత్తయ్య.

కుసుమ గతుక్కుమంది. బండికదిలి, ట్రైనెక్కి అది కదిలేదాకా తనకు స్థిమితం వుండదు. బావవచ్చి యేం రభస చేస్తాడో అని బిక్కుబిక్కుమంటూ కూచుంది. వెంటముగ్గురు మగాళ్ళున్నా ఆమెకు తీరని భయంగావుంది.

ట్రైన్‌లో కూచుంది. భర్త కళ్ళలోకి చూడలేకపోతోంది. ఏదో భయం, దిగులు నామెనావరించి వున్నాయి. భర్తకళ్ళలోకిచూస్తే యెక్కడ దుఃఖం కట్టలు త్రెంచుకుంటుందోఅని అటు యిటు చూస్తోంది. ఇనుపచువ్వ పట్టుకుని ప్లాట్‌ఫారమ్‌కేసి చూస్తోంది.

సుబ్బారావు మామగారితో కొద్దిదూరంలో మాట్లాడుతున్నాడు.

"మీతో ముఖ్య విషయం మాట్లాడాలి." అన్నాడు.

ప్రసాద్‌గారు "చెప్పునాయనా—అది గూడ చెప్పు" అన్నారు ఉత్తరీయంతో ముఖంతుడుచుకుంటూ. ప్రసాద్‌గారి స్నేహితుడు అల్లాదూరంగా వెళ్ళిపోయాడు.

సుబ్బారావు కంఠంలోంచి మాటపెకిలి రాలేదు. ఏదోబాధ అతని మాటల్ని కరుడుకట్టేలా జేసింది. నెమ్మదిగా అన్నాడు. "మీకు తెలుసను కుంటా కుసుమను యిప్పట్లో తిరిగి తీసుకురావటం యెంత బుద్ధితక్కువో......"

ప్రసాద్‌గారు మౌనంగా ఔనన్నట్లు తలాడించారు.

"ఇలాంటి పరిస్థితికి లొంగిపోయి, యిలా ప్రవర్తిస్తున్నందుకు నన్ను మీరు క్షమించాలి. దుస్తరమైన యీ పరిస్థితినుంచి బయటపడే మార్గాన్వేషణలో నేనే మాత్రం వెనుకంజవేయను. కొన్ని మాసాలు, సంవత్సరాలు గడిచి పోవచ్చేమో.... కానీ కుసుమ మీదగ్గరుంటే నాకొక విధమైన ధైర్యం, మనశ్శాంతి వుంటాయి. కుసుమగూడ యీ వాతావరణం నుంచి దూరంగా వుండటం మేలేలని త్వరలో గ్రహిస్తుంది...... మీకు తెలుసో లేదోగాని. అన్నయ్య యెంత నీచాతి నీచమైన పనికైనా దిగజారి పోగలడు. మావదినె యెంతో సాధ్వి, ఆమె మరణానికి కారకుడన్నయ్యే. ఏవిధమైన కళంకం కుసుమ కాపాదించకుండా వుండాలంటే అతనికి దూరంలో వుండాలి.... అతనినుంచి విముక్తిపొందే సమయం దగ్గర కొస్తోందని నా వూహకి తడ్తోంది. అమ్మానాన్నా బ్రతికుండగా అన్నయ్య నెదిరించలేను. అయినా, నాలో నిసహానం నశించి అమ్మకు కనువిప్పుకల్గించి, కుసుమను తెచ్చుకునే గడియకోసం నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. అది త్వరలో జరిగేలా చూస్తాను......"

మంచినీళ్ళు పోసే అతను కుండలను బండిమీద తెస్తున్నా, సుబ్బారావా కుండలవైపు దీక్షగా చూచాడు.

"మావయ్యా.... ఈ కుండల్లో నీరుంచి గట్టిగా మూతబిగిస్తే యేమీకాదుగానీ ఆ నీరు గడ్డగడితే కుండలు పెళ్ళున పగిలిపోతాయి."

అల్లుని మాటల్లోని అంతరార్థం గ్రహించలేక అతను కనుబొమలు చిట్లించి చూస్తున్నాడు.

ఎవ్వరేం మాట్లాడలేదు.

రైలు కూతేసింది. ప్రసాద్‌గారు బండెక్కారు. మిగతాయిద్దరు కిటికీదగ్గర నించున్నారు.

"నాయనా.... విలువచూచుకుని వస్తూ పోతుండాలి మరి. లోకమంత చెడ్డది లోకంలోనే లేదు" అన్నాడు.

సుబ్బారావు అర్థంలేని నవ్వునవ్వాడు.

"వస్తారుకదూ" అన్నలా చూచింది కుసుమ, ఆ కళ్ళలో నీటిపొరలు వత్తుగా క్రమ్ముతున్నాయి. ఊచ పట్టుకున్న ఆమెచేతిని మృదువుగా వత్తుతుంటే బండి కదిలింది. (సశేషం)

అడుగులు ఎడ ఎడగా పడుతున్నాయి....అస్థిమితంగా ముందుకు వెళ్ళిపోతున్నారు. మనస్సు, మనస్సులో లేదు. తెలివిమాలిన ఆలోచనలు.......తెలియని వ్యూహాలు.......

రమాకాంతరావుగారు పిచ్చివారయ్యారు.

తాను పట్టుబడితే......?

కళ్ళముందు కటకటాల వెనుక చీకటిగది వూహా మాత్రంగా గోచరించింది !

—ఎవరూ చూడకుండా ఆ పర్సును ఎక్కడైనా పారెయ్యాలి !

ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఆ పాపిష్టి వస్తువును తనునుండి దూరం చేసుకోవాలి....

ఇదెక్కడి ఖర్మ తనకు......?

కాకినిక్కరేసుకున్న బలిష్టుడు తన వంకే చూస్తూ సైకిల్‌మీద పోతున్నాడు.

"సి. ఐ. డి. కాదుగదా?"

చటుక్కున ప్రక్కనున్న పార్కులోకి అడుగులు వేశారు. గుబురుగావున్న చెట్లు బరువుగా వూగుతున్నాయి. ఒక్కక్షణం అటూ, ఇటూ చూచి, ఒకగుబురువెనుకగావున్న సిమెంటుబెంచీమీద కూలబడి భుజంమీదనున్న ఉత్తరీయంతో ముఖంపై జారుతున్న చెమట బిందువులను తుడుచుకున్నారు రమాకాంతరావుగారు.

"అనుమానంలేదు! దొంగిలించి పట్టుబడబోయే సమయంలో అది తన జేబులోకి జారవిడిచి తప్పుకున్నాడు ఆ దొంగ!"

ఒక్కసారి కళ్ళెత్తి నలువైపులా పరికించారు. దూరాన ఒక మూల ఇద్దరు యువకులు ఏదో విషయంమీద తీవ్రంగా చర్చించుకుంటున్నారు. పార్కు మధ్యలోఉన్న నీటికుండీవద్ద పిల్లలు గోలగా ఆడుకుంటున్నారు. ఆ చిన్నపార్కులోని రేడియోగొంతు వికృతంగా ఉన్నది.

పక్కజేబులోని పర్సు చేతిలోకి తీసుకుని విసిరివేయబోయారు. ప్రక్కనున్న గుబురు అల్లల్లాడింది.

చేయి వణికింది. పిడికిలి గుండెకు బలంగా హత్తుకుంది.

పొదలోని కుక్క రమాకాంతరావుగారివంక వింతగా చూస్తూ పరుగెత్తింది.

ఆయన దీర్ఘ నిశ్వాస మిడిచారు. "హమ్మయ్య! మనిషేమోననుకున్నాను!" అని గొణుక్కున్నారు.

పిడికిలిలోని పర్సు బరువుగా ఉన్నది.

మళ్ళా దానిని పారవేయటానికి చేయెత్తబోయారు. కాని, ఆ పర్సులోని 'బరువు' ఆయనలో 'ఏదో' ఆలోచనను కలిగించింది.

"దాంట్లో ఏవుంది?"

"ఒక్కసారి చూస్తేను?"

ఆయన కళ్ళల్లోని చూపులు ఆయనలోని వింత వింత ఆలోచనలకు ప్రాణం పోస్తున్నాయి.

"తానెందుకు చూడగూడదు?"

ఆయన కొన్నిక్షణాలు స్తబ్ధంగా ఉండిపోయారు. ఆయన మొఖంలో వివిధ భావాలు దొర్లినయి. నుదుటి ముడతలు ఆలోచనాశక్తిని ఇనుమడింపజేసినయి. అవే ఆయనలోని భావ సంచలనానికి హేతువయ్యాయి.

నలుమూలలా పరిశీలించి చూచారు.......ఇంకా ఆ యువకులు వారి వాగ్వివాదంలోనే ఉన్నారు....

అదృష్టవంతుడు

23-వ పేజీ తరువాయి

తోట మధ్యనున్న నీటికుండీ దగ్గర పిల్లలు గోల చేస్తునే ఉన్నారు......ఎవరువని వారిది!

"ఒట్టి తన భయంతప్ప మరేవీ లేదేవో?"

"అవ్వచ్చు......"

"అవును!"

కుడిచేత్తో ఆలావైన పర్సును బలంగా పట్టుకొని ఎడంచేత్తో భుజంమీద ఉత్తరీయం తీసుకొని మరొకసారి మొఖం తుడుచుకున్నారు.

అకస్మాత్తుగా తన మిత్రుడు చలపతి కళ్ళముందు మెదిలాడు. ఆయనలోని ఆలోచనలు మరొక్కసారి తీవ్రరూపం దాల్చినయి......చలపతి!......బట్టతల, ఆరడుగుల మనిషి, గ్లాస్కోపంచెమీద గ్లాస్కో లాల్చీ వేసుక్కొని, ఎప్పుడూ నోటినిండా కారాకిళ్ళీతో గంభీరమైన మొఖంమీద చిరునవ్వు చిందుస్తుండేవాడు..... ఆచలపతి ఇప్పుడు తన ఎదుట నిలబడిఉన్నట్లుగా అనిపించింది!

అతడు గుర్తుకొచ్చినప్పుడల్లా తన మొఖం చిన్నబోతుంది......తనకేగాదు.....అభిమానమున్న ఎవరికైనా అంతే!

ఒకరోజా! రెండు రోజులా?......రేపు శ్రావణ మాసానికి మూడు సంవత్సరాలు పూర్తిగా నిండుతయి. రాధ పెండ్లికి లగ్నాలు పెట్టించాడు, ఏదో తనకు తగిన సంబంధంచూచి. అనుకున్న సమయానికి డబ్బు అందకపోవటంతో పెండ్లికి చలపతిని తప్పక రమ్మనమని ప్రత్యేకంగా వ్రాస్తూ, "వచ్చేటప్పుడు ఒక నాలుగొందలు పట్టుకురా చలపతీ!" అని జాబు వ్రాశాడు.

నిజంగా ఆరోజు చలపతి ఆ సహాయం చేయకపోయినట్లయితే తను నలుగురులో అభాసై ఉండేవాడు!

కాని, అప్పటినుండి ఇప్పటివరకు ఆ బాకీ తీరుద్దామని ఎంత ప్రయత్నించినా తీర్చలేకపోతున్నాడు.

ఇంతకాలమైంది....ఏవనుకుంటున్నాడో ఏమో ? అలా అనుకుండే వాడుగాదని తనకు బాగా తెలుసు....

అయినా తను ఇవ్వవలసిన ఆ డబ్బు అతడిలోని తన మీద గౌరవం తగ్గటానికి ఒకప్పుడు కాకపోయినా ఒకప్పుడైనా హేతువవుతుందనేది నిస్సందేహం!

ఈ పర్సులోని డబ్బుతో ఆ బాకీ తీరిస్తేనో?

అప్రయత్నంగా భార్య బోసిమెడతో కళ్ళముందు సాక్షాత్కరించింది.....

రాధ పెళ్లయిన కొత్తల్లో ఏదో పండగ వచ్చింది... ఏదో గుర్తుకురావటంలేదు. తను అల్లుణ్ణీ, కూతుర్నీ పండక్కి ఆహ్వానింపవెళ్ళగా, జాలిగొలిపే మొఖంతో రాధ తనతో చాటుగా చెప్పింది......"ఈసారి మీ అల్లుడికి గడియారం కొనిపెడితేగాని రారట!" అని. దాని కళ్ళల్లో తిరుగుతున్న నీటినిచూచి విచలితుడయ్యాడు. ఫలితం తన భార్య మెడలోని రెండు పేటల గొలుసు మార్వాడీ భోషాణంలోకి వెళ్ళిపోయింది.

దానిని ఎప్పటికప్పుడు విడిపిద్దామనే అనుకుంటున్నాడు.

కాని ఎక్కడినుంచి డబ్బు తేగలడు?

ఎనభై రూపాయిల బడిపంతులు జీతం ఈ రోజుల్లో మామూలు తిండికే గగనమవగా, పైన వచ్చే నాలుగు ట్యూషన్ డబ్బులు పండగ పబ్బాలకు సరిపోతున్నయి!

ప్రస్తుతం ఆదాయానికి ఖర్చు సరిసమానంగా ఉన్నది.

చలపతి బాకీ తీర్చగా, ఏమైనా మిగిలితే దాని గొలుసు గూడా విడిపించాలి!

అనుకోకుండా హృదయం తేలికపడింది.


పర్సు తెరిచి చూడాలనిపించింది.

పర్సు తెరవబోతుండగా చేయబోయేపనికి మొఖం నల్లబడింది. తను తప్పు చేస్తున్నాడేమో?

ఈ రోజుల్లో ఏది తప్పు? ఏది న్యాయం?

న్యాయం న్యాయం అనుకోబట్టే తను పైలా పచ్చీసుగాఉన్న రోజుల్లో తనచుట్టూ తన చిరునవ్వు కోసం, చేతి విదిలింపు కోసరమూ, తిరిగినవాళ్ళు ఈ రోజున తననిచూచి, ముఖం ప్రక్కకు తిప్పుకుంటున్నారు.

ఒక్కసారి తన గడిచిన జీవితం గుర్తుకొచ్చింది. తన చుట్టూ తిరిగిన వ్యక్తులు గుర్తుకొచ్చారు. ఆయనలో ఏదో తెలియని ధైర్యం ఏర్పడింది. మన



అదృష్టవంతుడు

న్నును ధ్రువపరుచుకున్నారు.

తను ఈ అవకాశాన్ని జారవిడుచుకోలేడు. ఇప్పుడు తన చేతిలో ఉన్నది.

ఈలాంటి అవకాశం జీవితంలో తన కెన్నడు రాకపోవచ్చును!

నిశ్చయంతో ఆ పర్సు తెరిచారు. ఆయన కళ్ళు జిగేలుమన్నాయి. అన్నీ వంద రూపాయల నోట్లు!

త్వర త్వరగా తీసి లెక్క వేశారు—ఎనిమిది వందలు. ఆయన అమితానందం జెందారు.

తానెంతో అదృష్టవంతుడు. ఈ రోజు సుదినం తన జీవితంలో ఇవి మరువలేని ఘడియలు!

ఆనంద హృదయంతో ఆయనలేచి నిలబడ్డారు. డబ్బుతీసి విడిగా జేబులో కుక్కుకున్నారు. పర్సును పక్క పొదలోకి పారవేయబోయి, ఒక్కక్షణం ఆలోచించి, "ఇక్కడకాదు!" అనుకొని తిరిగి దానిని జేబులోనే వేసుకున్నారు.

రమాకాంతరావుగారు చిరునవ్వు మొఖంతో ఇంటివైపుకు వడి వడిగా అడుగులు వేశారు.

రోడ్డుమీద దీపాలు వింత వింత కాంతులను ప్రసరింపజేస్తూ, ఒక్కసారిగా వెలిగినయ్.

ఆయన మనస్సు ప్రఫుల్లమయింది!

ఇందాక సంఘటన జరిగిన ప్రదేశంవద్దకు వచ్చినప్పుడు కొస్త మనస్సు కలత బారింది. చటుక్కున తలవంచుకొని, గట్టిగా అడుగులు ముందుకు వేశారు.

అంత డబ్బు ఆ పర్సులో ఉండగా, పర్సు పోగొట్టుకున్న ఆ సిల్కు లాల్చీవ్యక్తి అతి నిర్లక్ష్యంగా కారు ఎక్కి కూర్చొని 'పోనీయ్' అని ఎందుకన్నాడో ఎంత ఆలోచించినా, రమాకాంతరావుగారికి అర్థం కాలేదు! అటు ఎనిమిది వందల రూపాయలను నిర్లిప్తంగా చూచిన అతని అంతస్థును ఒక పట్టాన వూహించుకోలేకపోయారు!!

హుషారుగా హాలులో కాలుపెట్టిన రమాకాంతరావుగారికి, "మీ సుపుత్రుడు! ఉత్తరం వ్రాశాడు" అంటూ జాబు అందించింది పేలవంగా నవ్వుతూ భార్య.

"ఏమని వ్రాశాడు?"

"చదువుకోండి......తెలుస్తుందిగా!" అని మొఖం ప్రక్కకుతిప్పుకొని వంటింట్లోకి వెళ్ళిపోయింది.

రమాకాంతరావుగారు ఆత్రంగా చదవసాగారు.

"ప్రియమైన నాన్నగారికి నమస్కరించి శేషగిరి వ్రాయునది—

నా ఒంట్లో కులాసాగా ఉంటున్నది. నేను ఉంటున్న గదినుండి ట్రైనింగ్ స్కూలుకు వెళ్ళాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది. వాళ్ళు ఇచ్చే 'స్టైఫండ్'ను జాగ్రత్తగానే సర్దుకుంటున్నాను. అక్కడి పరిస్థితులు నాకు తెలిసినప్పటికి, మిమ్మల్ని ఒక కోరిక కోరకుండా ఉండలేకపోతున్నాను. ఇక్కడ ఒక సెకండ్‌హాండ్ సైకిల్ అమ్మకానికి వచ్చింది. ఎనభై రూపాయలట్లో ఇస్తానన్నాడు. ఏలాగైనా మీరు ఆ డబ్బు పంపగలిగితే కొనుక్కుందామనుకుంటున్నాను. దగ్గరి గది ఎంత ప్రయత్నించినా దొరకలేదు. రోజూ మూడు మైళ్లు నడకవలన ఎంతగా బాధ పడుతున్నా

వో నేను చెప్పలేను. నన్ను అపార్థం చేసుకోవద్దు. అమ్మగారికి నమస్కారములు. —శేషగిరి."

ఆ ఉత్తరం చదివేటప్పటికి ఆయన హృదయం ద్రవించింది. తనస్థితి తనకు గుర్తుకొచ్చి ఒక్క క్షణం దుఃఖించారు. "పిచ్చినాన్నా!" అనుకున్నారు ఆర్ద్రనయనాలతో.

రుద్ధకంఠంతో, "విశాలా!" అని పిలిచారు భార్యను.

అలాపిలిచి ఎన్ని సంవత్సరాలైందో ఆయనకే గుర్తులేదు. ఈరోజు అప్రయత్నంగా అలా పిలిచారు. ఎందుకనో తన పిలుపు తనకే వెగటనిపించింది.

లోపలినుండి భార్యవచ్చి తలవంచుకు నిలబడింది.

"నాకు తెలుసు విశాలా! నీవు లోపలికి ఎందుకు వెళ్ళిపోయింది......ఈ ఉత్తరంచూచి, వాడిని తిడతా నని వూహించావుగదూ?......లేదు విశాలా లేదు! నేను నీవనుకున్నంత మూర్ఖుడినిగాదు ..... నన్ను పరిస్థితులే అలా చేస్తున్నాయి......ఏం చేస్తాం చెప్పు! కాని, ఈసారి వాడికోరిక తప్పకుండా తీరుస్తాను. రేపే ఒకవంద రూపాయిలు వాడిపేర పంపిస్తాను! ఇది నిజం విశాలా! తప్పకుండా పంపిస్తాను!" చాలా ఆవేశంగా అన్నారు రమాకాంతరావుగారు.

ఆమె ఆయన మాటలకు ఆశ్చర్యపోయింది!

తిరిగి ఆనందంగా తలఎత్తి భర్త మొఖంలోని వెలుగునుచూచి తృప్తిగా లోపలికి అడుగులు వేసింది.

వింత వింత ఆలోచనలతో ఆరాత్రి రమాకాంతరావుగారికి ఆయన జీవితంలో ఒక మరువలేని రాత్రి అయింది. జరిగిన సంగతంతా భార్యకు విపులీకరించారు.

"అలాచేయటం తప్పుగాదా? మీరూ నేరస్థుల క్రిందనే రావటంలేదా?......" అన్నది సంశయంగా.

దానిమీద ఒకగంటసేపు రమాకాంతరావుగారు భార్యకు ఏవేవో చెప్పారు. అలా చెబుతున్నప్పుడు ఆయనలో ఎన్నో భావాలు దొర్లినయి. ఆవేదనకు లోనయ్యారు. ఆవేశానికి పాత్రులయ్యారు. రాత్రి పన్నెండు గంటల సమయంలో ఆమె దీర్ఘ నిశ్వాసం విడిచి నిద్ర కుపక్రమించింది.

తెల్లవారి ఎనిమిది గంటలకల్లా అన్ని పనులూ పూర్తి చేసుకొని, ఉతికిన గుడ్డలు కట్టుకున్నారు రమాకాంతరావుగారు. ఇక పోస్టాఫీసుకువెళ్ళి, మిత్రుడు చలపతికి, శేషగిరికి డబ్బు పంపివేయాలి.

"ఆలస్యమయినందుకుగాను ఏమీ అనుకోవద్దని చలపతికి వ్రాయాలి!" అనుకున్నారు ఆయన.

తాను ఎన్నటికీ చేయలేనేమో అని భయపడుతున్న ఒకపని ఈరోజు అప్రయత్నంగా జరిగిపోతోంది.

తను ఒక తప్పు పని చేస్తున్నాడు. కాని, అలా చేయటానికి గూడా ఆయనలో తెలియని ఆత్మవిశ్వాసం, ధైర్యం పైన వైచుకొని, ఆ పనిలో ఆయనను ముందంజ వేయనిస్తున్నాయి.

రాత్రి డబ్బు పెట్టిన పెట్టెవద్దకు వెళ్ళారు. విడిగా పడేసిన ఎనిమిది వందరూపాయిల నోట్లలో ఐదు, విడిగా తన దగ్గరవున్న కొన్ని చిల్లర కాగితాలు తీసుకొని జేబులో పెట్టుకున్నారు.

కాలికి చెప్పులు తొడుక్కోబోతూ, ఎదురుగా వున్న దేవుని పటానికి నమస్కరించి, చెప్పులు తొడుక్కొని, "విశాలా! వెళుతున్నాను...... తలుపేసుకో!" అని హాలు తలుపు తీశారు.

కాని తలుపు తీసినవారు తీసినట్లే చలనరహితంగా వాకిట్లోకిచూస్తూ నిలబడిపోయారు!

వాకిట్లో గళ్ళచొక్కా తొడుక్కుని, జుట్టు చిందర వందరగా పడివున్న ఒక యువకుడు బెంచీ మీద కూర్చొనివున్నాడు.

తలుపులు తీసిన రమాకాంతరావుగారిని చూస్తూనే లేచి నిలబడి, "నమస్కారమండీ!" అన్నాడు.

రమాకాంతరావుగారు అచేతనులయ్యారు...... ఆయన మేనుభయంతో కంపించింది.....

అతడిని ఎక్కడో తను చూచాడు.

ఎక్కడ?

అవును......నిన్న సాయంత్రం బజారులో ఆ సిల్కులాల్చీవ్యక్తి పర్సుపోయిందని అరచిన సమయంలో, పోలీసులు ఇతడినే గాబోలు యక్షప్రశ్నలతో దబాయించారు!

ఆ దృశ్యం గుర్తుకొచ్చిన మరుక్షణంలో ఆయన మొఖం పాలిపోయింది. తడబడ్డారు.

"ఎవరు......ఎవరు మీరు?"

అతడు చిరునవ్వు మొఖంతోనే, "నే నెవరో మీకు తెలియకపోవచ్చుగాని, మీరు నాకు బాగా తెలుసు! అన్నాడు.

"అయితే......?" అన్నారు భయంగా. ఆయన కనులు లోతుకుపోయినయి. ఆయన హృదయమేదో కీడు శంకిస్తోంది.

"ఆహార వ్యవహారాల్లో మానుడు పనికిరాదనేది నా అభిమతం రమాకాంతరావుగారు!......నిన్న సాయంత్రం ఒక విచిత్ర సంఘటన జరిగింది......అది విచిత్రం అనేందుకు మీరే సాక్షులు!"

అతడి మాటలకు రమాకాంతరావుగారు మరింతగా ప్రమాన్పడిపోయారు.

"నా నేర్పును చెప్పుకోవటానికి రాలేదుగాని, నా హస్తలాఘవంతో నిన్న ఒక బరువైన పర్సును నా దానిని చేసుకున్నాను......కాని నా దురదృష్టం—అతడు పసిగట్టి, "దొంగ దొంగ" అని అరిచాడు. అది నా సహచరులవద్దకుజేరే వ్యవధి గూడా లేకుండా నా పథకమంతా తారుమారైంది......ఆ సమయంలోనే ఆ పద్బాంధవుడిలా మా వీధిలోఉన్న మీరు నాకు కనబడ్డారు......ఫలితంగా నా చేతిలోది మీ జేబులోకి మీ అనుజ్ఞ లేకుండానే మారింది...... నే నెవరినో పోలీసువాళ్ళకు బాగా తెలుసు......నా దగ్గర పర్సు లేకపోయినప్పటికీ, వారితో రాత్రి పదిగంటల వరకు గడపవలసి వచ్చింది ...... అలాంటి బాంధవ్యం మాది!" నిర్లక్ష్యంగా ఆ యువకుడు నవ్వాడు.

"అబద్ధం!......వచ్చి అబద్ధం......!"

"అబద్ధం మాత్రంకాదు......అది పచ్చినిజం.... పోతే ఆ విషయం మీకు తెలియకపోవచ్చు......ఇంతవరకు మీరు మీ పక్కజేబులోకి చేయిపెట్టి ఉండకపోవచ్చు......తొందరేమీలేదు......ఇప్పుడైనా చూడండి! మీది నిప్పులాంటి స్వభావం అని నాకు తెలుసు!" అన్నాడు.

"నీ అనవసరపు మాటలు కట్టిపెట్టు...... నా జేబులో ఏలాంటి పర్సులేదని నాకు బాగా తెలుసు... నీవు నాకేం పాఠాలు చెప్పనక్కరలేదు!" కాస్త



…ందొక్కుకొని రమాకాంతరావుగారు హెచ్చుస్వరంతో అన్నారు.

తను కట్టుకున్న మేడలన్నీ కూలిపోవుగదా?

అలాంటి ఆలోచనకు ఆయన భయకంపితు లయ్యారు.

అతడు ఒక్కక్షణం నిశ్శబ్దంగా వూరుకొని, తల ఎత్తాడు. సూటిగా తనవంకే చూస్తున్న రమాకాంత రావుగారి మొఖంలోకి చూచాడు. అతడిమొఖంలో రమాకాంతరావుగారికి ఏదో మార్పు గోచరించింది.

అతడు గొంతు హెచ్చించి, "మర్యాదగా ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోలేకపోయారని చెప్పటా నికి విచారిస్తున్నాను రమాకాంతరావుగారూ!...... ఇక చెప్పవలసిన నాలుగు మాటలు చెబుతాను వినండి... అనవసర కాలయాపన చేయటం నా అభిమతంకాదు... మీ రెప్పుడైనా రౌడీ రంగడిపేరు విన్నారా?"

"విన్నాను!" అన్నారు పెగుల్చుకొని భయంగా.

"అయితే అతడినే ......నేను!" ఆ కంఠం భయంకరంగా ఉన్నది.

రమాకాంతరావుగారు ఉలిక్కిపడి తలెత్తి అతడి మొఖంలోకి చూచి, మరుక్షణంలోనే తలదించు కున్నారు.

అతడి కళ్ళు నిప్పులు కురిపిస్తున్నాయి!

ఆ కళ్ళవెనుకవున్న చూపులు అతడు చేసిన అత్యా చారాలను ప్రతిబింబిస్తున్నాయి.

తను ఇప్పుడు రౌడీ రంగడిముందు నిలబడి ఉన్నాడు అని అనుకున్నప్పుడు ఆయనకాళ్ళు వణికి నయ్!

రౌడీ రంగడు!

కళ్ళు గిర్రున తిరిగినయ్!

రెండు నిముషాలు అతి భయంకర నిశ్శబ్దం ఆ వరండాలో ఆవరించింది.

అతడు గొంతు తగ్గించి, "ఇక నేనేమీ చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను......ఇంత చిన్న విషయం కోసరంగాను మిమ్మల్ని మీరు నాశనం చేసుకునేం దుకు నిర్ణయించుకుంటారని నేను అనుకోను...... ఇచ్చేది, లేంది ఒక్కమాట చెప్పండి!" అన్నాడు.

అంత భయంకర రూపం మరుక్షణంలోనే చిరు నవ్వుతో ఫక్కుమన్నది!

రమాకాంతరావుగారితల తిరిగిపోయింది.

తన నాశనం?!

రౌడీ రంగడు ఎంతకైనా సమర్థుడు!

మిత్రుడు చలపతి మదిలో మెదిలాడు. బోసి మెడతో భార్య దీనంగా చూచింది. జాలిగొలిపే శేషగిరి మాటలు కళ్ళముందు కదిలినయి.

తను ఏంచేయాలి!

ఇక తను ఏ విధంగానూ అతడిని బుకాయించ లేడు......తనకేలాంటి అన్యాయం చేయాలనుకున్నా అతడి కది గోటితో మీటినంత పని!

చూస్తూ, చూస్తూ చేతికొచ్చిన ఎనిమిదివంద రూపాయిలు ఎలా వదులుకోగలడు?

మనస్సు అర్థహీనంగా విలపించింది. తను ఏలాంటి విషమపరిస్థితిలో ఉన్నాడు?

అంతా తన ఖర్మ!

ఈరోజు ఈ అనుకోని ధనార్జనతో జీవితంలోని ఈ కాస్త ప్రశాంతతను గూడా పోగొట్టుకోలేడు!

అదృష్టవంతుడు

తిరిగి మరోసారి మిత్రుడు చలపతి గంభీర విగ్రహం కళ్ళముందు కదిలింది. విశాలమొఖం తనవంకే దీనంగా చూస్తోంది. శేషగిరి జాలిగొలిపే నేత్రాలు తనవంకే చూస్తున్నయి—వీటన్నిటిని కనుమరుగుచేసే రౌడీరంగడి చూపులను తను మరువ లేడు!

క్షణంలో గంభీరులయ్యారు. మనిషి నిట్ట నిటా రుగా నిలబడి వెనుదిరిగారు. ఆయన మొఖం ఎర్ర బారింది. ఆయన దృఢచిత్తులయ్యారు.

ఆ పాపిష్టి డబ్బు తన కక్కరలేదు! తన స్వశక్తిమీద తన జీవితా జీవితాన్ని సుఖప్రదం చేసుకోగలడు.

అడుగులు లోపలికి వేశారు.

అప్పటివరకు తలుపు వెనుక నిలబడివున్న విశాలక్ష్మి చటుక్కున వెనుదిరిగి తలవంచుకొని వంట ఇంటిలోనికి వెళ్ళిపోయింది.

ఒక ప్రఖ్యాత రచయిత దయ్యాల కథలు రాస్తాడని పేరు పొందాడు. ఒకనాడు రెండో ఆటనించి వస్తున్నాడు అతను. ఒక పాఠకుడు రచయితను అమాంతం సందు మలుపులో కౌగలించుకున్నాడు. రచయిత గుండె ఝల్లుమంది. దయ్య మనుకుని హడలిపోయి పారి పోయాడు. ఆ మర్నాడు జ్వరం తోనే ఓ కథ రాశాడు. ఆ కథకి తొలి బహుమానం వచ్చింది.

రాజరాజు (రాజమండ్రి)

ఆమె మొఖం చూచినప్పుడు రమాకాంతరావు గారు నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. "నేను అసమర్థుడను విశాలా! ఎందుకూ పనికిరాను!" అనుకున్నారు నిట్టూరుస్తూ, నీరసంగా.

"రమాకాంతరావుగారు! మీమీద నమ్మకున్నప్ప టికీ, మరోసారి హెచ్చరిస్తున్నాను......దానిలో ఎంత ఉన్నదో నాకు తెలుసు. మరింక కాలయాపనకు అవకాశమివ్వకుండా అంతా ఇస్తారనే ఆశిస్తున్నాను!"

రమాకాంతరావుగారు ఒక్కసారి వెనుదిరిగి ఏహ్యంగా అతడివంకచూచి, వడివడిగా లోపలికి అడుగులువేసి, పెట్టెమూత తెరిచారు. జేబులోని ఐదొందలు, విడిగావున్న మూడువందలు పర్సులో పెట్టి, పెద్ద పెద్ద అంగలతోవెళ్ళి అతడి చేతిలో పెట్టి, "చూచుకో!" అన్నారు క్రోధంగా.

అతడు లేచి నిలబడుతూ, "చూచేందుకు అందులో ఎంత ఉన్నదో నాకు తెలిస్తేగదా రమా కాంతరావుగారూ!" అని పెద్దపెట్టునవ్వి, "వస్తా నండీ!" అని నమస్కారంచేసి, హడావుడిగా వాకి ట్లోకి వెళ్ళిపోయాడు.

అతడు పోతున్నవైపే నోరు తెరుచుకొని, అలాగే చూస్తూ, నిర్లిప్తంగా ఆ బెంచీమీద కూలబడి పోయాడు రమాకాంతరావుగారు ఆ క్షణంలోనే!

పది గంటలకు ఇంకా పావుగంట ఉండనగా విశా లక్ష్మి గొంతువిని, కలతబారిన హృదయంతో మౌనంగా నాలుగు మెతుకులు నంజి, మ్లానవదనం తోనే బడికి బయల్దేరారు రమాకాంతరావుగారు.

ఆయన మనస్సు మనస్సులోలేదు. పూర్తిగా కలత జెందింది.

ఆ సొమ్ము తనదిగాదని తెలుసు......కాని, అది తనకు దక్కలేదనే నీరసభావంలోకి దిగజారిపోతు న్నారు.

"అన్యాయార్జితం నిలవదనేది నిరూపించబడింది!" అనుకున్నారు.

అసలు ఆ సొమ్ము తన దరిజేరకుండా ఉండ వల్సింది.

లేనిపోని మానసిక కల్లోలం!

తల దిమ్మెక్కే ఆలోచనలతో అలాగే నడుస్తు న్నారు.

బజారులో కాలుపెట్టి తలవంచుకొని, దాటి పోబోతూ, దూరానవున్న గుంపుగా కూడిన జనాన్ని ఆసక్తిగా చూడకుండా ఉండలేకపోయారు.

మరేమైనా దొంగతనం జరిగిందా?

ఆ చికాకులో గూడా నవ్వుకోకుండా ఉండలేక పోయారు!

అయినా చూదామనే ఉద్దేశ్యంతో అటు నాలుగు అడుగులువేసి, ఆ గుంపులోకి చూచి, అమి తాశ్చర్యం జెందారు!

అతడే!!

ఉదయం తన ఇంటికివచ్చి, దబాయించి, ఎని మిదివందల రూపాయిలతోవున్న పర్సును తీసుకు వెళ్ళిన ఆ గళ్ళచొక్కా యువకుడే!

ఇద్దరు పోలీసులు అతడి చేతులను చెరొకపక్క పట్టుకొని బలంగా లాక్కువెళుతున్నారు!

రమాకాంతరావుగారు నిశ్చేష్టులై తేరుకొని, అక్క డే నిలబడివున్న ఒక వ్యక్తిని "ఏమిజరిగింది?" అని అడిగారు.

"వందరూపాయిల దొంగనోట్లను మారు స్తుంటే పోలీసులు పట్టుకున్నారు!"

తాను ఎలాంటి గండంనుండి బయటపడ్డాడు?... నిజంగా తానెంత అదృష్టవంతుడు!

రమాకాంతరావుగారికి అప్పు డర్థమయింది — అంత డబ్బు పర్సులో ఉన్నప్పటికీ, పర్సు పోగొట్టు కున్న ఆ సిల్కులాల్చీ వ్యక్తి అతి నిర్లక్ష్యంగా కారు ఎక్కి కూర్చుని, "పోనియ్!" అని ఎందుకన్నాడో!

ఒక్కక్షణం గుండె అమితవేగంగా కొట్టుకొని మరుక్షణంలోనే తేలికయింది. శాంతికి కరువైన మనస్సు ఆహ్లాదంతో నిండిపోయింది! ★

రామకృష్ణ

15 వ పేజీ తరువాయి


ఇట్లా ఉండగా—దర్శక నిర్మాత ప్రసాద్‌గారు భీమవరం ప్రకృతి చికిత్సాలయంలో—చికిత్స చేసుకుని, విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ సమయంలో ప్రసాద్‌గారిని చూసే అవకాశం రామకృష్ణకు లభించింది. "మీరు అవకాశం ఇస్తే సినిమాలలో నటించాలని....." అన్నాడు రామకృష్ణ, ఆఖరున. "చూదాం—నేనూ కొత్తవాళ్ళకోసం చూస్తున్నాను. వాళ్ళందరితోపాటు నీకూ 'స్క్రీన్ టెస్ట్' పెట్టిచూస్తాను. పెట్టేముందు నీకు తెలియజేస్తాను" అన్నారు ప్రసాద్‌గారు. ఆరోజునుంచీ రామకృష్ణ సినిమా ఛాన్సుకోసం ఎదురుచూడసాగాడు. ప్రసాద్‌గారు ఎప్పుడు పిలుస్తారా అని నిరీక్షించసాగాడు. వీధిలో ఖాకీబట్టల మనిషి కనిపిస్తేచాలు—"మద్రాస్‌నుంచి ఉత్తరం వచ్చిందా?" అని ఆత్రుతగా అడిగేవాడు.



'రమాసుందరి'లో విజయసేనునిగా

రామకృష్ణకు "పల్లెపడుచు" నాటక రచయిత పినిశెట్టి శ్రీరామమూర్తిగారు బాగా తెలుసును. రామకృష్ణమీద పినిశెట్టిగారికి చాలా అభిమానం ఉన్నది. ఒక సమయంలో పినిశెట్టిగారు మద్రాసునుంచి భీమవరం వెళ్ళారు. రామకృష్ణ పినిశెట్టిగారిని కలుసుకుని, తాను ప్రసాద్‌గారిని చూసినట్టుగా చెప్పాడు. అప్పుడు ప్రసాద్‌గారు "ఇలవేలుపు" చిత్రాన్ని నిర్మించే సన్నాహాల్లో ఉన్నారు. ఆ చిత్రానికి పినిశెట్టిగారే రచయిత. ఆ తర్వాత, ఆయన మద్రాసు రాగానే రామకృష్ణ విషయం ప్రసాద్‌గారికి గుర్తుచేశారు.

ప్రసాద్‌గారు చాలామందికి టెస్టులు ఏర్పాటు చేశారు—ఆ సమయంలోనే రామకృష్ణనూ రమ్మన్నారు. ఈ ఉత్తరం రాగానే అతను ఎగిరి గంతేశాడు; ఆదరా బాదరాగా సామాన్లన్నీ సర్దుకుని రైలెక్కాడు. రామకృష్ణ సంతోషానికి పట్టపగ్గాలు లేకపోయినా,




ఎ. జి. ఫిలింస వారి "ఏక్ రాజ్"లో జమున — కిషోర్ కుమార్.

ఆ సంతోషంతో ఒక మూల భయం కూడా మిళితమై ఉన్నది. తాను పెద్ద దర్శకుని దగ్గరకు వెళుతున్నాడు! తనను ఏం చెయ్యమంటారో, ఏంచెయ్యాలో, ఎట్లాగోనని మథనపడసాగాడు. ఐతే అతనిలో ఉరకలు వేస్తున్న 'ఉత్సాహం'—ఈభయాన్ని కొంతవరకూ భయపెట్టింది.

'స్క్రీన్ టెస్టు' ఐపోయాక, రామకృష్ణ తన ఊరు వెళ్ళిపోయినాడు. తన 'టెస్టు' సంతృప్తికరంగానే ఉన్నదనీ, అవకాశం రాగానే కబురు చేస్తానని ప్రసాద్‌గారు అన్నారు.

1957 లో మద్రాసులో 'పల్లెపడుచు' నాటక ప్రదర్శనం జరిగింది. పినిశెట్టిగారే ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. అందులో చంద్రంపాత్ర ధరించేందుకని రామకృష్ణ మద్రాసు వచ్చాడు. ఈ ప్రదర్శన ఐపోయినతర్వాత, అతను తిరిగి తన ఊరు వెళ్ళిపోవటమా—మద్రాసులో ఉండటమా అని ఆలో



'వారసత్వం' షూటింగులో విరామకాలంలో పి. మాలతి, గిరిజలతో ఎం.ఆర్., ఫోటో: రూప

రామకృష్ణ

నించుకుంటూఉండగా, పినిశెట్టిగారు మద్రాసులోనే ఉండమని సలహా ఇచ్చారు. అంచేత రామకృష్ణ మద్రాసులోనే మకాం పెట్టాడు.


ఏ శాఖలోనయినా, ఎందులోనయినా ప్రయత్నించనిదే ఏదీ లభ్యంకాదు. అడక్కుండా అమ్మే పెట్టదు! ఆ కారణంగానే రామకృష్ణ అందరు దర్శకులనూ, నిర్మాతలనూ చూడసాగాడు. ఈ 'చూడటం' సంవత్సరంపాటు కొనసాగింది. ఐతే రామకృష్ణ అంతలో నిరుత్సాహపడలేదు. ఎన్ని సంవత్సరాలైనా సరే, కష్టపడి—ప్రయత్నించి సాధించాలని అతను నిర్ణయించుకున్నాడు.

అప్పుడు కోవెలమూడి భాస్కరరావుగారు 'మనోరమ' నిర్మిస్తున్నారు. రామకృష్ణకు ప్రథమంగా అందులో చిన్నపాత్ర లభించింది. ఈ వేషంఐన తర్వాత, అతను సుఖీభవవారి 'శబరి' లో లక్ష్మణుని పాత్రను ధరించాడు. ఈ రెండు చిత్రాల్లోనూ నటించి, రామకృష్ణ సినిమాల్లో నటించటంఅంటే ఏమిటో నేర్చుకున్నాడు. ఆ తర్వాత అతని అదృష్టం అన్నట్టు పినిశెట్టిగారే స్వంతంగా చిత్రాన్ని నిర్మించటానికి ఉద్యమించి—ఆ చిత్రంలో రామకృష్ణకు మంచి అవకాశం ఇచ్చారు. 'నిత్యకల్యాణం పచ్చతోరణం'లో అతను రాముం పాత్ర ధరించాడు. ఆ పాత్రతోనే అతను నలుగురిదృష్టిలోనూ పడ్డాడు—నలుగురి నోట్లోనూ పడ్డాడు. "కొత్తనటుడు రామకృష్ణ బాగా చేశాడు." అని చాలామంది అనుకున్నారు. 'అమ్మయ్య' అనుకున్నాడు అతను. ఐతే అంతటితో తానేదో పెద్ద నటుడినైపోయినట్టు భావించుకోరాదు—భగవంతుని దయవల్ల మున్ముందు ఇంకా మంచిపాత్రలూ, రక రకాల పాత్రలూ రావాలి, వాటిల్లో మెప్పు పొందాలి—అని కూడా అనుకున్నాడు.

'కన్నకొడుకు', 'మాంగల్యం' చిత్రాల్లో కూడా అతనికి మంచి అవకాశాలు వచ్చాయి. ఆతర్వాత అతనికి భావనారాయణగారు 'రమాసుందరి' చిత్రంలో నాయకుని పాత్రను ఇచ్చారు! 'సతీ సులోచన', 'పెళ్ళికాని పిల్లలు', 'దక్షయజ్ఞం' మున్నగు చిత్రాలలో కూడా రామకృష్ణ నటించాడు. ప్రస్తుతం అతను 'తల్లిలేని పిల్లలు'లోనూ, 'చిట్టితమ్ముడు'లోనూ నటిస్తున్నాడు.

"నేను మదరాసు రావటానికి, రాగలగటానికి కారణం మా గనిరాజుగారే. మద్రాసు వచ్చినతర్వాత నన్ను పినిశెట్టిగారూ, నటుడు చలంగారూ చాలా ఆదరించారు. వారి ఆదరణతో నన్ను నించోపెట్టాయి. వారంటే నాకు అమితమైన భక్తిశ్రద్ధ లున్నాయి. ప్రసాదుగారి ప్రోత్సాహంవల్లనే నాకు సినిమా అంటే ఏమిటో తెలిసింది. ఐతే వారిదగ్గర నటించే అవకాశం నాకుకలగలేదు; త్వరలో కలుగుతుందని ఆశిస్తున్నాను" అన్నాడు రామకృష్ణ. రామకృష్ణ కూడా ఒక నాటకం 'ప్రాక్టీసు' చేస్తున్నాడు. ఊరూరా ఈ నాటకాన్ని ప్రదర్శించాలని అతనూ తలపోస్తున్నాడు. తీరిక దొరికినప్పుడల్లా అతను 'డిటెక్టివ్ పుస్తకాలు' చదువుతాడు; లేకపోతే ఆ రకం చిత్రాలు చూస్తాడు!

—'సు'



విశాలనేత్రాలు

16-వ పేజీ తరువాయి

మేళకువ కలిగించింది. తంజావూరి వీణతో తన కలకంఠం మేళవించి, ఆమె కళ్యాణిరాగంలో గీతాలాపన కొనసాగించింది.

"కావేటిరంగా!...
కలనైన కనరావుగా!
కలికి ఎవ్వతె నిన్ను
కనులార గాంచెనో!"...
కౌగిలింతలుసోలి
కనుమూసి నిదురించెనో!...
కావేటిరంగా! కలనైన కనరావుగా!

ఆ సంగీతం క్రమక్రమంగా రంగనాయకునికి ఎవంత మైకం కలిగించింది. ఇంటి ఆవరణలో, పూలతోటలో అతని కళ్ళెదుట ముద్దబంతిపూలు, బొగడలు, చేమంతులు వేర్వేరు రంగుల చంద్రకాంతాలు, మందారాలు బారులుతీర్చి నిలిచి ఆ గాన మాధుర్యంతో మైమరచి తలలూగిస్తున్నట్టు గోచరించాయి! అప్పటికి మధ్యాహ్నం మూడోయామం కొంతవరకు గడిచిపోయింది. మందారపూవులమీద వాలిన రంగు రంగుల పిట్టలు రేకులమీద నిలిచి, తీయని తీయని తేనె బిందువులాస్వాదిస్తున్నాయి. ద్వారబంధంమీద ఆహారం కోసం పొంచిఉన్న బల్లి నీరెండ పొడపడి బంగారుపూత పూసినట్టు తళతళలాడింది.

ఎన్నాళ్ళక్రితమో తలపెట్టిన మొక్కుబడి ఆనాటికయినా చెల్లించుకో గలిగినందుకు రంగనాయకునికెంతో సంతృప్తి కలిగింది. శ్రీరంగశాయిని సందర్శించిన క్షణంలో అతని శరీరం జలదరించింది! ఆయన కృపా కటాక్షంవల్లనే తన కంతటి అపురాగవతి, గాయనీమణి, నర్తకి లభించినదని ఆలోచించి ఎంతయినా ఆనందించాడు. 'లేకపోతే అడుగడుగునా కష్టాల పరంపరలెన్నోదాటి ఇలాగ ఒడ్డున పడగలనా! ఇదంతా ఆ స్వామి చలవే! మరి సందేహంలేదు!' అని సంతృప్తిపడ్డాడు.

అంతలోనే హేమసుందరి ఆనందభైరవి రాగంలో ఇంకొక సరికొత్త గీతాలాపన ప్రారంభించింది. క్రమక్రమంగా ఆ రాగాలాపనలో పరిసర వస్తు లోకలోకమే కరిగి సురిగి పోతున్నట్టు రంగనాయకునికి స్ఫురించింది! వీణాస్వరాల జడివాన జల్లులా నలువైపుల అలము కొంటున్నట్టొక విధమయిన విచిత్రానుభూతి కలిగింది! సామాన్యంగా హేమసుందరి వల్లకీవాద్యం ప్రారంభించగానే ఆమే కెదురుగా కూర్చునితాళం వేస్తూ, ఆనందించడం అతని కొక పరిపాటి. ఇప్పుడలాగవెళ్ళి హేమదగ్గర కూర్చోవాలని అనుకున్నాడు. కాని, సంగీత పారవశ్యంతో ఎవంత మైమరిచి, అరమూత కన్నుగవతో ఆ విషయమే విస్మరించాడు.

అంతలోనే సంగీతధ్వని క్రమ క్రమంగా మందగించి ఆగింది. అయినా రాగభావనతో తల మునకలయిన అతనికింకా ఆ గానం కొనసాగుతున్నట్టే స్ఫురించింది. అదే సమయంలో హేమసుందరి కాలి

సగం తాగిన మద్య పాత్ర చేతికొద్దీ ఆ వ్యక్తి మీదికి విసిరివేశాడు! అదిగాని అతగాడికి తగిలి ఉంటే కణత చెక్క ఊడిపడి ఉండవలసిందే! కాని ఆ దెబ్బ దూసుకుపోయింది. అంతలోనే ఆ వ్యక్తిని వెనక వేసుకువచ్చి ఒకరిద్దరు మల్లులు రంగనాయకునితో తలపడబోయారు. అతడా ప్రతి ఘటనతో మరింతగా రెచ్చిపోయి లేడిలా ప్రత్యర్థుల మీదికి లంఘించాడు. శ్రీశైలంతోబాటు మరికొందరు మధ్యవర్తులు కలగజేసుకోవడంతో ఆ తగాదా అంతటితో చల్లారింది. లేకపోతే పాన శాలలో మద్యంతో బాటావేళ రక్తం ప్రవహించి ఉండవలసిందే!

అతికష్టంమీద శ్రీశైలం అతనిని సందిట ఇరికించుకొని వీధిలోకి తీసుకువచ్చి కాళ్లా వేళ్లా పడి బతిమాలి బామాలి జరిగినదంతా మరిచిపోయి తిన్నగా ఇంటికి తిరిగి వెళ్లిపోవలసినదని ప్రాధేయపడ్డాడు. మరికొంతదూరం వెంటబెట్టుకొని వెళ్లి ఇంటికి సాగనంపాడు. రంగనాయకుడిక మారు మాటాడక తిన్నగా తన భవంతివైపు తరలిపోయాడు. ఆనాటి దుస్సంఘటనతో అతని మనస్సనేక విధాల వికలమయింది. మొట్టమొదట ధర్మకర్త నొకమారు చూడాలని బయలుదేరాడు. మార్గ మధ్యంలోనే తల పెట్టి పనికొక అడ్డంకి ఏర్పడినదని తెలిసింది. ఆపైన శ్రీశైలం బాగా బలవంతంచేసి అతనిని మద్యశాల వైపు తీసుకుపోయాడు. తలవని తలంపుగా తప్ప తాగిన మల్లులవల్ల ఆనాడొక పెద్ద గొడవ బయలుదేరింది. మధ్యలో కలగజేసుకొని శ్రీశైలంతోబాటు మరికొందరు మధ్యవర్తులు అడ్డుకుని ఉండకపోతే ఆనాడు అతని తొందరపాటు శ్రీరంగంలో నలువైపుల మారుమ్రోగి ఉండేదే! 'తలవని తలంపుగా ఎంతపని జరిగిందీవేళ!' అని రంగనాయకు డెంతో నొచ్చుకొన్నాడు.

అత డింటికి జేరుకునేసరికి బాగా చీకటి పడింది. అప్పుడే పాడి దూడలతో పాలికాపులు కొంద రిళ్లకు చేరుకొంటున్నారు. వీధులలో ఆటలాడుకొంటున్న పిల్లల్ని తల్లు లెలుగులెత్తి పిలుస్తున్నారు. సంపన్నుల ఇళ్ల పెరళ్లలో పాత్రలలో పాలధారల ప్రతిధ్వని మంద్ర మంద్రంగా నలువైపుల వ్యాపిస్తున్నది. సంజ చీకట్లలో వేర్వేరు రంగులముద్దబంతిపూలు, మందారాలు మిణుగురుల వింత వెలుగులతో అల్లనల్లన తల లూగిస్తున్నాయి. గుడ్డి వెన్నెలలో వెలుగునీడ లొండొంటితో మేళవిస్తున్నాయి.

రంగనాయకు డానాటి దుస్సంఘటనతో బాగా ఆందోళనపడి తొందర తొందరగా వీధి గుమ్మం దాటి ఇంటిలోపల ప్రవేశించాడు. అంతలోనే హేమసుందరి అతని కెదురుగా వచ్చి ఎంతో ఆత్రంగా అడిగింది:

'మీకోసం ఎవరో వచ్చి వీధి అరుగుమీద కూర్చున్నారు! చూడనేలేదా? ఏమిటీ పరధ్యానం! మాట్లాడరేం?'

రంగనాయకుని ఆలోచనా ప్రవాహాని కకస్మాత్తుగా అంతరాయం కలిగింది:

'ఆ! ఆ! నాకోసం ఎవరో వచ్చారా? ఎవరు వారు? నేను చూడలేదే! తలవంచుకొని తొందర తొందరగా లోపలికి వచ్చివేశాను.'

రంగనాయకుడు కొంచెం కంగారుపడి తటాలున వెనక్కి తిరిగి చూశాడు. వీధి అరుగుమీద ఎవరో కూర్చున్నారు! ఆయన పక్కనే ఉంచిన సెమ్మాలో మంచినూనె దీపం మల్లెమొగ్గలా వెలుగుతున్నది. దాని కాంతిలో సన్నని తుంగచాపమీద లేతలక్కతో రూపొందించిన దేవతల చిత్రాలు దృశ్యాదృశ్యంగా ప్రకాశిస్తున్నాయి. దీపం వెలుగులో తుంగచాప మీద కూర్చున్న వ్యక్తి కుదిమట్టంగా కొంచెం పొట్టిగా ఉన్నట్టు కనిపించాడు. ముఖవైఖరిని బట్టి బ్రాహ్మణ బ్రహ్మచారి అయిఉండవచ్చునని స్ఫురించింది. రంగనాయకు డెంతో వినయంతో ఆయన సరసన కూర్చుని సగౌరవ దృష్టితో నెమ్మదిగా అడిగాడు:

'ఎవరు బాబూ! తమరు? ఎంతోసేపటి నుంచి నాకోసం వేచిఉన్నట్టున్నారు!'

'అబ్బే! అట్టేసేపు కాలేదు! బాబూ! నన్ను దాశరథి అంటారు. మీరు వీధిలోకి వెళ్లారు. నేను వచ్చాను. ఇంతాచేసి రెండు మూడు గడియలకంటె ఎక్కువ కాలేదు!'

రంగనాయకునికా సమాధానంవల్ల ఆ నూతన పురుషు డెవడో తిన్నగా బోధపడలేదు. కొంచెం జిజ్ఞాసార్థకంగా బొమముడి విరిచి మళ్లీ అడిగాడు:

'మన దేవూరు బాబూ!'

'మాది ఈ గ్రామమే! శ్రీమద్రామానుజుల మఠంలో ఉండి వారిని సేవించుకొంటున్నాను. వారు మిమ్మల్ని ఒక్కమారు చూడాలని చాలా చాలా కుతూహల పడుతున్నారు! అందుకోసమే నే నిక్కడికి వచ్చాను.'

రంగనాయకునికా ప్రత్యుత్తరంతో గొంతులో పచ్చి వెలక్కాయ చిక్కుపడ్డట్టయింది. రామానుజుని పేరు అత డింతకు మునుపు ఒకటి రెండు మారులు మాత్రమే విన్నాడు. అంతేగాని ఆ యతీశ్వరుని గూర్చి అతని కేమి తెలియదు. అటువంటి వ్యక్తి తన్నొకమారు చూడాలని కుతూహల పడడానికి గల కారణమేమో అతని కసలే అవగాహన కాలేదు. అందుచేత బాగా తటపటాయిస్తూ మళ్లీ అడిగాడు.

'ఇంతకి పనేమిటి బాబూ!'

దాశరథి క్షణకాలం రంగనాయకుని ముఖవైఖరి ఏకాగ్రదృష్టితో పరిశీలించాడు:

'వారా సంగతి నాతో చెబుతారా బాబూ? అయినా నా మట్టుకి నాకు చెప్పదగ్గ పనిఏమి ఉన్నట్టు కనబడదు! మిమ్మల్ని ఒక్కసారి చూడాలని అనుకొంటున్నారు. అంతే!'

అయినా రంగనాయకుడు ప్రతి సమాధానం చెప్పలేదు. దాశరథి చిరునవ్వు చిలకరించాడు:

'బాబూ! ఈ గ్రామంలో మహామహు లెందరో వారి దర్శనం కోసం పడగాపులుపడి కూర్చుంటున్నారు. అటువంటి యతీంద్రులు ఒక్కసారి చూడాలని కుతూహల పడుతున్నప్పుడు మీరెందుకింతగా సంకోచిస్తున్నారో నాకు బోధపడడం లేదు....'

రంగనాయకుని కిక గత్యంతరం కనబడలేదు. ఏదోవిధంగా తప్పించుకోవాలని యథాలాభంగా అన్నాడు:

విశాలనేత్రాలు

'ఎంతమాట! అలాగే బాబూ! దానికేమిటి? కొంచెం తీరిక చూసుకుని ఒకవారంలోగా ఎప్పుడో ఒకప్పుడు వారి దర్శనం చేసుకుంటాను!'

అతిథి ఆమాట విని నిలువునా నిర్ఘాంత పడినట్టు రంగనాయకు డూహించుకొన్నాడు. అంతలోనే దాశరథి చిరునవ్వు చిలకరించాడు.

'వీలయితే వారు మిమ్మల్ని ఇప్పుడే వెంటబెట్టుకుని రమ్మన్నారు! ఎప్పుడో వస్తానంటే ఎలాగ చెప్పండి?'

'వారికి నాతో అంత తొందరపని ఏమి వచ్చింది చెప్మా! .... అయినా నా కిప్పుడు బొత్తిగా తీరిక లేదు. అదీగాక అప్పుడే బాగా చీకటి పడింది కూడాను .... పోనీ రేపు వస్తాను. దానికేం?'

దాశరథి క్షణకాలం మౌనం వహించాడు. తిరిగి అతని ముఖవైఖరిలో రవంత ఆలోచనారేఖ తాండవించింది:

'అయితే రేపు కొంచెం చల్లబడగానే మళ్ళీ మీ దర్శనం చేసుకుంటాను. ఈవేళ బాగా ఆలస్యంగా వచ్చినట్టున్నాను. రేపు కొంచెం బాగా ముందుగానే వస్తాను.'

'అమ్మమ్మ! మీకంత శ్రమ ఎందుకు? నాకోసం తమవంటివారు మళ్ళీ రావాలా? నేనే వస్తానుగా!'

'ఎంతమాట! మీరు రారని కాదు! నేనే మళ్ళీ వచ్చి మిమ్మల్ని వెంటబెట్టుకుని వారి సన్నిధికి తోడుకొని పోవాలని అనుకుంటున్నాను! ఆయన స్వయంగా కలగజేసుకొని ఈపని అప్పజెప్పినప్పుడు నా విధి నేను నెరవేర్చుకోవాలి కదా!'

రంగనాయకు డిక ఆమాట కడ్డు చెప్పలేదు:

'సరే! అలాగే రావచ్చును! దానికేమి! మీవంటివారు మా ఇంటికి విజయం చేస్తానంటే కాదంటానా! ఎంతమాట! కాని అనవసరంగా శ్రమ ఎందుకని. అంతే!'

దాశరథికా ప్రత్యుత్తరంతో కొంచెం సంతృప్తి కలిగింది:

'నేను రేపు రెండు జాముల పొద్దు తిరిగీ తిరగగానే ఇక్కడికి వస్తాను. దయఉంచి ఎక్కడికి వెళ్ళకండి! సెలవా మరి .... బాబూ! ఒక్కమాట. శ్రీమద్రామానుజులు మహానుభావులు! ఆయన స్వయంగా చూడాలని అనుకుంటున్నారంటే మీరెంతో అదృష్టవంతులన్నమాట! నామాట నమ్మండి! సెలవా మరి! కొంచెం నాకోసం కనిపెట్టుకుని ఉండండి! మరిచిపోకండి!'

'చిత్తం అలాగే!' అని రంగనాయకు డెంతో మర్యాదగా ఆవరణ ద్వారందాకా వెళ్ళి సగౌరవంగా దాశరథిని వీడ్కొన్నాడు. బాగా దిగాలుపడి కూరుచుని నిట్టూర్చి లోపలికి వెళ్ళాడు. హేమసుందరి అంతవరకు వీధి కిటికీ పక్కన నిలబడి ఎంతో ఆత్రంగా వా రిద్దరి సంభాషణ ఆలకిస్తూనే ఉన్నది! రంగనాయకుడు లోపల అడుగు పెట్టగానే దగ్గిరికి వెళ్ళి నెమ్మదిగా అడిగింది:

'ఎవరండీ ఆయన! ఎందుకు వచ్చినట్టు?'

'ఆవేళ మన కెదురుపడలేదూ! రామానుజయతీశ్వరులు! ఆయన నన్నొకసారి చూడాలని అన్నారట. అందుకోసమని వెంటబెట్టుకొని పోవాలని వచ్చారు!'

అందెల ఘలఘలలతో తటాలున అక్కడికి వచ్చింది.

"ఇదిగో! మిమ్మల్నే! ఇదేమి టిలాగ ఏదో పరధ్యానంగా ఆలోచిస్తున్నట్టున్నారు?'

'అచ్చే! ఏమిలేదు. సరేగాని, ఎందుకంత హఠాత్తుగా సంగీతం నిలిపివేశావు!'

రంగనాయకుడు కొంచెం విసుగుదలతో అడిగాడు.

పెద్ద పుట్టిమున కేవచ్చి పడింది! అయిదారుగురు జట్టీలతో తిరుమలరెడ్డి మన గుమ్మం ముందు నిలుచున్నారు!'

"నిజమేనా!' అని రంగనాయకుడు తటాలున లేచి, ఆ సమీపంలో గోడమూలనున్న బాణాకర్ర చేజిక్కించుకొని ఒక్క అంగలో వీధిగుమ్మంలోకి వెళ్ళి 'ఎక్కడ? ఎక్కడ?' అని ఎంతో ఆత్రంగా ప్రశ్నించాడు. హేమ "అదిగో! అక్కడ! అని వీధివైపు చూపించింది. కాని, అతని కాపరిసరంలో ఎక్కడ మనిషిజాడే కనపడలేదు!

'ఎక్కడ? ఎవరులేరే!'

అన్నాడు రంగనాయకు డెంతో ఆశ్చర్యపడి.

'ఇదిగో! ఇటు! ఈ వైపున!'

అన్నది హేమసుందరి చూపుడు వేలెత్తి నిర్దేశించి.

రంగనాయకుడు గిరుక్కున అటు తిరిగాడు. ఆ ప్రాంతంలో కూడా ఎక్కడ తిరుమలరెడ్డి జాడే గోచరించలేదు! వీధిమూల నలుగు రయిదుగురు పసిపిల్ల లెవరో చిన్నారి మేకపిల్లలతో ఆడుకుంటున్నారు. అంతే!

'ఎక్కడ? ఎవ్వరు కనబడడంలేదే!'

దానికి సమాధానంగా హేమ కలకల నవ్వు మాత్రమే ప్రతిధ్వనించింది! రంగనాయకుని కప్పటికి పరిస్థితి అంతా పూర్తిగా బోధపడింది.

ఆమె ఇంకా విరగబడి నవ్వుతూనే ఉంది!

'అమ్మ దొంగా! ఎంత విచిత్రమయిన గొల్లకలాపం కట్టావు?'

అత డామె చెయ్యి కొరక బుచ్చుకుని చెక్కిలిమీద నెమ్మదిగా అంటించబోయాడు. కాని, హేమ పట్టు తప్పించుకొని, అతని కందక, దూర దూరంగా పారిపోయింది! అయినా రంగనాయకు డామెను వెంటాడించడం మానలేదు! పెద్ద పెద్ద స్తంభాల మాటున అటు, ఇటు తిరిగి హేమ మాటి మాటికి, అతని కందకుండా తప్పించుకొన్నది. చిట్ట చివరి కతికష్టంమీద దొరికి పోయింది.

'అవును లే గానీ, హఠాత్తుగా అంత చక్కని సంగీతం ఆపివేసి ఎందు కిలాగ గొల్లకలాపం మొదలు పెట్టావు!'

హేమ చిరుకోపంతో రుసరుస లాడింది:

'నా సంగీతంమీద అంతటి అభిమానమేఉంటే, కొంచెం దగ్గిరికివచ్చి కూర్చోకూడదా ఏమిటి? పొద్దస్తమానము పరధ్యానమేనా?'

'సరి! సరి! ఇందుకా ఈ నాటకం అంతాను!'

రంగనాయకుడు నిలువునా నిర్ఘాంతపడ్డాడు.

'పాపం! అనవసరంగా కంగారు పెట్టినట్టున్నాను! నిజంగానే రెడ్డి వచ్చారని హడిలిపోయి కాళ్ళు చేతులు విరగదొక్కుకున్నారులా ఉంది."

'ఏమో ఇంతకాలం జరిగిన తరవాత కాలు కిలు తిన్నబడిందేమో అనుకున్నాను!'

'మీ చెయ్యి పడిం తరువాత ఇంకెక్కడ తిన్నబడడం!' .... పోనీ, అతగాడు రాకపోతే మీ నాయనగారు రాకూడదా?'

'ఆ— ఆయన మరి రారు!'

'ఎందుచేత?'

'మొట్టమొదటినించి ఆయన ధోరణే అంత! ఇంకా కడుపు తీపి భరించలేక మా అమ్మ ఎప్పటి కయినా వస్తే రావచ్చును.'

అలాగలాగ ఆ సంభాషణ క్రమక్రమంగా వారి సంసారం గొడవలమీదికి తిరిగింది. అంతలోనే హేమ అకస్మాత్తుగా మాట తప్పించి అడిగింది:

'అన్నట్టు ఆ ధర్మకర్త దగ్గిరికి మరి వెళ్ల దలుచుకోలేదా?'

'తనే కబురు పంపిస్తా నన్నారు గదా అని మాట్లాడ కూరుకున్నాను.'

'మరి ఇన్నాళ్ళు గడిచినా అతి గతిలేకపోయాక ఒకసారి మళ్లీ వెళ్లి కనబడకపోతే ఎలాగ? ఆయన గాని మన మాటే మరిచిపోయారేమో!'

'అవునుసుమా! నిజమే! ఒకసారి వెళ్లి కనబడి వస్తాను!'

ఉత్తరీయం బుజంమీద వేసుకొని బయలుదేరబోయాడు రంగనాయకుడు. అంతలోనే హేమ అతని కడ్డుపడింది:

'ఇక ఇప్పుడు వెళ్లవద్దు! బాగా పొద్దుపోయింది.'

'పోతే మాత్రం? ఇంతలోనే పుట్టి మునిగిపోయే రాచకార్యం ఏమి ఉంది! భయంలేదులే! త్వరగానే తిరిగివచ్చివేస్తానులే! ఇప్పుడే కదా వెళ్లమన్నావు!'

'ఏమో బాబూ! బిక్కు బిక్కుమంటూ ఈ ఇంట్లో నే నొక్కర్తినీ పడి ఉండలేను. పోనీ రేపు కొంచెం పెంద్రాళే బయలుదేరి వెళుదురుగాని లెండి!'

రంగనాయకు డిక గత్యంతరంలేక నెమ్మదిగా ప్రతిమాలుకొన్నాడు:

'తీరా బయలుదేరానుగా! వెళ్లనీ! సాయంకాలమే ఆయన ఇంటిదగ్గర దొరుకుతారు. సూర్యాస్తమయం కాకుండానే తిరిగి వచ్చివేస్తాను. సరిగదా!'

హేమ ఎట్టకేల కంగీకరించింది. రంగనాయకుడు కనిపించినంతవరకు వీధిగుమ్మంలో నిలబడి ఉసూరుమని నిట్టూర్చి తిరిగి లోపలికి వెళ్ళిపోయింది. అత డలాగలాగ రెండు మూడు వీధులు దాటి శ్రీరంగ దేవాలయం ధర్మకర్త భవంతి సమీపించాడు. అంతలోనే అతనిని శ్రీశైలం పలకరించాడు:

'ధనుర్దాసుగారికి మామీద దయతప్పినట్టుందే! కనిపించినా పలకరించడమే మానివేశారు.'

నిజానికిరంగనాయకు డతనిని చూడలేదు. సత్వరగమనంతో ధర్మకర్త భవంతివైపు సాగిపోతున్నాడు.

'కొంచెం తొందర పనిమీద ధర్మకర్తగారింటికి వెడుతున్నాను. అందుచేత ఆ హడావిడిలో మిమ్మల్ని చూడలేదు. మన్నించండి. అంతా కుశలమేనా!'

'మీ దయవల్ల అందరికి క్షేమమే. ధర్మకర్తగా

విశాల నేత్రాలు

రిప్పుడిప్పుడే దేవాలయంవైపు వెళ్లిపోయారు, మీ రిప్పుడు వెళ్లినా దొరకరు! మరి లాభంలేదు.'

'మళ్లీ ఎప్పటికి తిరిగి వస్తారో!'

రంగనాయకుడు కొంచెం నిరుత్సాహపడి అడిగాడు.

'ఇహ ఇప్పుడు బయలుదేరితే రాత్రి భోజనాల వేళదాకా తిరిగి రారన్నమాటే!'

ఉసూరుమని ఒక నిట్టూర్పు విడిచిపెట్టాడు రంగనాయకుడు. అంతలోనే శ్రీశైలం మళ్లీ అందుకొన్నాడు:

'పోనీ, ఇంతలోనే మించిపోయిం దేమిటి? రేపు వెళ్లవచ్చును. రండి కాస్త కావేరి వీధికి వెళ్లి వద్దాము. మనవాళ్లంతా ఈపాటి కక్కడికి జేరుకుంటారు.'

రంగనాయకుడు కొంచెం తటపటాయించాడు. కాని శ్రీశైలం బలవంతంమీద మరి కాదనలేక తిన్నగా కావేరి వీధికి బయలుదేరాడు. ఎండ చల్లబడగానే మల్లులు చాలామంది ఆ వీధి కొసనున్న మద్య శాల చేరుకొంటారు. శ్రీరంగం వచ్చినప్పటి నించి ఇప్ప పూల మద్యంమీద రంగనాయకునికి ఇనుమిక్కిలిగా మక్కువ కలిగింది. శ్రీశైలం స్నేహంతో క్రమక్రమంగా ఆ మక్కువ మరింత ఎక్కువై ఇనుమడించింది.

ఇద్దరు మద్యశాలలో ప్రవేశించారు. నలుగు రయిదుగురుము మల్లులు బాగా తప్ప తాగి తూలుతున్నారు. మరికొంద రదేపనిగా మద్యపానంతో మైమరిచి రంగనాయకుని రాకే గుర్తించలేదు. వారిలో ఒక తప్ప తాగిన వ్యక్తి అతనిని కేసి బాగా వెటకారంగా చూసి కొంటెగా కన్నుగీటాడు:

'ఏమిటి బాబూ! ఈమధ్యన బొత్తిగా దరిసెనాల్లేవు! ధనుర్దాసుగారు ఇంతలోనే హరిదాసులయిపోయినట్టున్నారే!'

రంగనాయకుడా అధిక్షేపణ అంతగా పట్టించుకోలేదు. కళ్లు మూసుకుని గడగడ రెండు మూడు పాత్రల మద్యం సేవించాడు. దానితో అతనికి రవంత మైకం కమ్మింది. శరీరం గాలిలో తేలిపోతున్న ట్టనిపించింది.

అంతలోనే బాగా మైకం కమ్మిన ఇంకొక వ్యక్తి అరమూత కన్నుగవతో అతనికేసి హేళనగా చూసి అందుకొన్నాడు:

'అంత చక్కని చుక్క దొరికిన తరవాత ఇంక ఈ చుక్కెందుకురా! నా రంగా!'

ఆ చమత్కారంతో ఆ చుట్టూరా ఉన్న మల్లులందరు గొల్లుమని నవ్వారు. చప్పట్లు కొట్టారు. ఆ ఆవేశంలో ఇంకొక వ్యక్తి అటు ఇటు తూలిపోతూ రంగనాయకుని దగ్గిరిగా వచ్చి కళ్లు రెండు ఎగరవేస్తూ అడిగాడు:

'ఎక్కడినించి కొట్టుకు వచ్చావయ్యా! మహా చక్కని మైనా గోరువంకని సంపాయించావే!'

'మైనా గోరువంక కేమిట్రా వెర్రిమొహమా! పంచరంగుల రామచిలుకలా గుంటేను!' అన్నాడింకొకడు కళ్ళుతేలవేసి కలకల నవ్వి!'

రంగనాయకునికా అసభ్య ప్రలాపాలతో క్రోధావేశం కళ్ల కెక్కింది. మరి సహించలేక సగం

'ఎందుచేత చెప్మా !'

'ఏమో మరి ! నాకిదేమి అంతుపట్టడంలేదు !' హేమసుందరి మరి కొంతసేపలాగే ఆలోచించింది:

'అయితే ఈనాటితో మన పని అయిందన్న మాటే !'

'ఎందుచేత ! ఎందు కలాగ అంటున్నావు ? రంగనాయకుడెంతో కంగారుపడి అడిగాడు:

'ఈవేళ ముడుపు చెల్లించి తిరిగి వస్తూంటే, ఆ యతీశ్వరులు మన ఇద్దరికేసి ఎంతో విడ్డూరంగా చూశారు. నేను అప్పుడే అనుకున్నాను కొంప మునుగుతుందని ! మీరు నామాట కొంచెమయినా లక్ష్యపెట్టారా ? ఆయన మిమ్మల్ని దగ్గరికి పిలిపించి చల్ల చల్లగా చీవాటు పెట్టి మళ్లీ నిమిశాపురం పంపించివేస్తారు ! ఇక జరిగేదింతే! మరి సందేహంలేదు !'

'చాలు చాలులే! ఇల్లలకగానే పండుగ అయిపోతుందా ఏమిటి ? చీవాట్లు పెట్టగానే నీమాన నిన్ను విడిచిపెట్టి నామాన నేను వెళ్లిపోతా ననుకొన్నావా? నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు అది ఎన్నటికి జరగదు. అంతే !'

'నిజంగా ముమ్మాటికి ఈ మాటమీద నిలబడతారా ? నన్ను చంపుగుని తిన్నట్టేనా ?'

'ఆఁ అంతే ! దీని కిక తిరుగు లేదు !'

'సరేగాని ఇంతకి ఆ ధర్మకర్త ఏమన్నారు ?'

'అస లాయన దర్శనమే కాలేదు ! నేను వారి భవంతికి వెళ్లకమునుపే దేవాలయానికి వెళ్లిపోయారని తెలిసింది !

'మరి ఇంతసేపటిదాకా ఏమి చేస్తున్నట్టు ?

'ఆ శ్రీశైలం లేడూ? అతనితో కలిసి కావేరి వీధికి వెళ్లాను !'

'అల్లాగ చెప్పండి ! నోరు తెరిచేసరికి పరిమళం గుబాళించగానే నేను ముందే అనుకొన్నాను ! మీరు ధర్మకర్త భవంతికి వెళ్లలేదని !'

'అక్కడికే వెళ్లాను హేమా! దారిలో శ్రీశైలం కనబడి ధర్మకర్త ఇంటిదగ్గిర లేరన్నాడు. కావేరీ వీధికి రమ్మని బలవంత పెట్టాడు. మరి కాదనలేక ......'

'ఆ దుష్టుడు ధర్మకర్త లేరని అబద్ధం చెప్పి మిమ్మల్ని మభ్యపెట్టి ఉంటాడు. లేకపోతే మీరే ఈ కట్టుకథ కల్పించారేమో! ఎంతకయినా తగినవారే మీరు !'

'నిజమే హేమా ! నాకంత అబద్ధం చెప్పవలసినంత అవసరం ఏమి వచ్చింది ! బొత్తిగా నామాట నమ్మలేకపోతే ఎలాగ ?'

రంగనాయకుడు కొంచెం చిరాకుతో వినుక్కున్నాడు.

'పోనీలెండి ! మీకే అంత సంసారబాధ్యత తెలియకపోతే మధ్యన నా కెందుకీ రొష్టు ! అప్పుడే అపరాత్రి కావస్తూంది ! భోజనానికి లేవండి !'

భోజనాలవేళ కనక, ఆ విషయం చిలికి చిలికి గాలివాన కాలేదని రంగనాయకుడు లోలోపల కొంచెం సంతృప్తిపడ్డాడు.

ఇంకావుంది

గ మ ని క

ఆంధ్రసచిత్రవారపత్రికకు పంపే రచనలు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక పేరమాత్రమే పంపాలి. వ్యక్తుల పేర్లు వ్రాయవద్దని మనవి

రాజధాని కబుర్లు

11-వ పేజీ తరువాయి

కోవడం ఎంతైనా అవసరం. గొప్ప ఔచిత్య కూడా ఉంది. వారి ప్రబోధాలే మార్గదర్శకత్వం ప్రసాదించాలి. అందువలనే ఈ శతజయంత్యుత్సవాలు ప్రారంభిస్తూ, రాజకీయ పరిణతి చెందిన వారు, సాహిత్యోపాసకులు, బహుభాషాకోవిదులు అయిన డాక్టరు బూర్గుల రామకృష్ణారావుగారు 'దేశమును ప్రేమించుమన్నా' అన్న గురజాడవారి ఒక్క గేయం చాలు వారి ప్రతిభా వ్యుత్పత్తులు చూడటానికి, వారి కీర్తి శాశ్వతంగా దేశంలో నిలిచిపోవటానికి అన్నారు. వారి అడుగుజాడలలో సంచరించాలిసిన ఆవశ్యకత ఈనాడు ఎంతైనా ఉందని కూడా ఉద్బోధించారు. హైద్రాబాదు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు రాజ్యపాలకులుగా ఉండి అనేక రంగాల్లో విశిష్టమైన అనుభవాన్ని గడించిన ప్రస్తుత రాజ్యసభ సభ్యులుగా ఉన్న శ్రీ బూర్గులవారి మాటల్లో 'ఎంతో అంతరార్థం ఇమిడిఉంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా గురజాడవారి ప్రబోధాలు ఎంత ఆవశ్యకములో నొక్కి వక్కాణించారు. ఇది అందరూ గమనించవలసిన విషయం. గురజాడవారి ఉపదేశాలు పాటించకుండా కేవలం ఉత్సవాల సరదాలోనే నివగ్నులయి, వ్యయప్రయాసలతో కూడిన ఈ బహుళములైన కార్యక్రమాన్ని ఏడాదిపాటు జరిపినా ఏం ప్రయోజనం ఉండదు.

కేంద్రప్రభుత్వంవారు గురజాడవారి స్మారక చిహ్నంగా తపాళాబిళ్లలు విడుదల చేస్తామని అన్నప్పటికి సకాలంలో వారి ఫోటో కేంద్రానికి చేరలేదని, కొంతమంది ఆగ్రహించారు. భారత రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణగారు ఈ ఉత్సవాలు ప్రారంభం చేయటానికి హైద్రాబాద్ విచ్చేస్తామని తెలియజేసినా కూడా అలాంటి సదవకాశాన్ని చేతులారా జారవిడుచుకున్నారుట ! ఈ ఉత్సవాలు జరగాలసిన హంగామాలో జరగలేదని, ఎక్కడో ఏదో పెద్ద లోపం జరిగిఉంటుందని కొందరన్నారు. ఉత్సవాన్ని ప్రారంభం చేయటానికి తగిన వ్యక్తి దొరకలేదని, అందువలన ఆఖరి సమయంలో శ్రీ రామకృష్ణారావుగారిని ప్రారంభకులుగా రమ్మనమని, తక్కువ వ్యవధిలో వత్తిడి చేశారని (ఈ విషయం వారే చెప్పారనుకోండి) ఇంకో మూల ఇంకో విమర్శ. ఇవన్నీ నిజాలే కావచ్చు. అయితే ఏం ! సభలు భారీఎత్తున జరగలేదని కినుక వహించక్కర్లేదు. ఇవన్నీ చిన్న చిన్న లోపాలుగా పరిగణించి, వీటిని మరిచిపోవటానికి ప్రయత్నించవచ్చు. గురజాడవారి ఆత్మ శాంతి పొందాలంటే వారు త్రొక్కి చూపించిన ఆ నూతన మార్గంలో నడుచుకుంటామని దీక్షా కంకణ బద్ధులు కావాలి ! ఈ దీక్షే ఆయన్ను శతాధికంగా గౌరవించినట్లవుతుంది.

నిజానికి ఈ ఉత్సవాలు జరిగినంతలో, వేడుకగా జరిగినాయనటంలో సందేహమేమీ లేదు. సాహిత్యాభిమానులతోను, కళాభిమానులతోనూ, దేశభక్తులతోనూ, రాజకీయ ధురంధరులతోనూ మంత్రివర్యులతోనూ, తదితర పెద్దమనుష్యుల

తోనూ, 'రవీంద్రభారతి' కిటకిట లాడిపోయింది. గౌరవనీయులైన శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారు ఈ ఉత్సవాలకు అధ్యక్షత వహించటం సముచితం గానే ఉందని చాలామంది పొగడారు. వారికున్న అశేషమైన నాటకానుభవాన్ని క్రోడీకరించి, నాటకాలు ప్రయోజనకరంగా ఉండాలన్నారు. ఉత్తమమైన స్థాయిలో నాటకాలు రావటంలేదని, కేవలం ప్రచార నాటకాలు వస్తున్నాయని, వాటిలో ప్రచారమూ లేదు, నాటకీయతా కనిపించటంలేదని విశితంగా విమర్శించారు. నిజమే, తులనాత్మక దృష్టితో చూస్తే కన్యాశుల్కం నాటకానికి సరిపోల్చగల నాటకం ఇంతవరకు రాలేదని నలుగురూ అంగీకరించిన విషయమే! కన్నుల పండువుగా, వీనుల విందుగా సిద్ధహస్తులైన నటీనటవర్గం, శ్రీ అబ్బూరి రామకృష్ణారావుగారి పర్యవేక్షణక్రింద 'కన్యాశుల్కం' నాటకం కూడా ప్రదర్శించారు.

పద్మశ్రీ స్థానం

జీవించటమనేదే ఒక కళ! ఆ కళను ఆసరా చేసుకుని, దాన్ని సాధించాలని ఇంకెన్నెన్నో కళలు సృష్టించుకుంటూ వాటి చుట్టూ తిరుగుతూ ఉంటారు ధ్యేయాన్ని మరువకుండా, కళ కేవలం కళ కోసమే కాకుండా వృత్తిగా చేసుకుంటూ ఇతోధికంగా సేవ చేస్తున్నామని సంతృప్తిపడుతూ ఉంటారు. చాలామంది. భుక్తికోసం ఏదో చెయ్యాలని తాపత్రయం కనిపిస్తూనే ఉంటుంది. దాంతో అనేక రంగాల్లో అనేకులు కేవలం ఇదే పరమావధిగా పెట్టుకుని దుమికినట్లే కొంతమంది స్టేజీ మీద రంగలు వేసుకుని ప్రత్యక్ష మయ్యారు. ఇదే విధంగా నలభై ఏళ్ల క్రిందట కేవలం వృత్తిగా పెట్టుకుని రంగులు వేసుకుని, చీర కట్టుకుని, స్టేజిమీదకు వచ్చి స్త్రీ రూపంలో సాక్షాత్కరించారు శ్రీ స్థానం నరసింహారావుగారు. అయితే వారు అంతటితో ఆగిపోలేదు. క్రమక్రమంగా, నాటక కళను ఉపాసన చేస్తూ భౌతిక దృష్టికి అతీతమవుతూ అంతస్థులు పెంచుకుంటూ, కళోపాసకులుగానూ, కళారాధకులుగానూ, విశిష్టమైన వ్యక్తిత్వం సంపాదించుకుని, కళలో ఆధ్యాత్మిక దృష్టిని అలవరచుకున్న ధన్యజీవులు శ్రీ స్థానం వారు.

అంత ఘనత సంపాదించిన శ్రీ స్థానంవారికి షష్ఠ్యబ్దపూర్తి ఉత్సవము జరపటానికి పూనుకోవటం, వారిని గౌరవించటం, వారి ద్వారా కళామతల్లికి శ్రద్ధాభక్తులను ప్రదర్శించటమూ! ఆనాటి సంప్రదాయ ప్రాబల్యంచేత నాటకరంగం ఘనీభవించి నిలిచిపోతున్న రోజుల్లో ఆ రంగాన్ని పునరుజ్జీవింప చేశారు స్థానంవారని పొగడారు. సాత్వికాభినయం, నిర్మలమైన చిత్తం, పాత్రలమీద ఏకాగ్రత—వీటి ద్వారా అనేక పాత్రలకు నూతన స్వరూపకల్పన చేశారని ప్రశంసలు అందుకున్నారు. సుమారు 2000 నాటకాలు ప్రదర్శించి విభిన్న ప్రవృత్తులు గల స్త్రీ పాత్రలను నటిస్తూ అశేష ప్రేక్షక జనాన్ని మంత్రముగ్ధులుగా చేసిన కీర్తి వీరికే దక్కింది. ఆంధ్రప్రాంతమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా పెక్కు ప్రదర్శనలు ఇచ్చి, హావభావాలకు భాష అడ్డంరాదని నిరూపించారు. వీరికి కేంద్రప్రభుత్వంవారు 'పద్మశ్రీ' బిరుదును కూడా ఇచ్చి గౌరవించారు.

'రవీంద్రభారతి' లో ఈ షష్ఠ్యబ్దపూర్తి ఉత్సవము ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులయిన శ్రీ చంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. గజారోహులై పద్మశ్రీ స్థానం నరసింహారావుగారు 'రవీంద్రభారతి' ఆవరణలోకి రాగానే పూర్ణకుంభంతో స్వాగతం చెప్పారు. అనేక సాహిత్య సంస్కృతిక సంస్థలు ఆయన్ను సన్మానించి పూలమాలలు వేశాయి. అందులో మహిళా సంఘాలు కూడా చాలా ఉండటం గమనార్హం. ఈ ప్రశంసలు, పూలమాలలు వచ్చిపడుతూఉంటే అర్ధనిమీలిత నేత్రాలతో సోఫామీద పద్మాసనులై ఉన్న శ్రీ స్థానంవారి మూర్తిలోంచి సత్యభామ, రోషనార, దేవదేవి, చిత్రాంగి, మధురవాణి, యశోధ, చింతామణి, కదిలి వస్తున్నట్లు కళ్ళు చెదిరివాయి ప్రేక్షక జనానికి!

వారు ఈ నలభై ఏళ్లలో గడించిన అశేషమైన ఈ నాటకానుభవాన్ని ఉత్సాహవంతులైన యువతీ యువకులకు అందచెయ్యాలని దృఢసంకల్పంతో ఉన్నట్లు వెల్లడి చేశారు. దీనికొక పెద్ద హాలు నిర్మించాలని, దాని నిధి నిమిత్తమై, మళ్లీ తాను ఇరవై ఏళ్ల వడుచుగా స్టేజిమీద సాక్షాత్కరించటానికి సిద్ధంగా ఉన్నానని కూడా ప్రకటించారు. వారు ఇచ్చిన ఈ సదవకాశాన్ని రాజధాని పుర ప్రముఖులు సద్వినియోగం చేసుకుని హాలు నిర్మాణానికి ఇతోధికంగా తోడ్పడగలరని, తద్వారా యువతీ యువకులకు తగిన ప్రోత్సాహం లభించ గలదని ఆశిద్దాం. ★

— ఐ. ఎల్. ఎన్.

నేనూ మా రాజుగారూ

9—వ పేజీ తరువాయి

ప్రపంచంలో తాను ఒకతెలియి ఆడుకుంటూ ఉంటుంది.

ఆల్బర్ట్ అలెగ్జాండర్‌కు కుర్చీలంటే కుర్చీలే...... వాటిపై దర్జాగా వాళ్ల నాన్నగారిలా కూచుంటాడు గాని, కారొలిన్‌కు మాత్రం ఈ కుర్చీలే ఒక్కోసారి విమానాలై పోతాయి. బ్రేకుపోయే కారులై పోతాయి. చిన్నారి ఆటలాడుకుంటుంది కారొలిన్.

కుమారి మాక్స్‌వెల్ చెప్పిందాన్నిబట్టి గ్రేస్ తన పిల్లలవిషయంలో వారికి చాలా స్వేచ్ఛా స్వాతంత్ర్యాల నిస్తుంది. "అది వద్దు, ఇది వీల్లేదు" అంటూ ఆజ్ఞలు, అదుపులూ చేయడం, లేదా మరీ గారాబంగా వాళ్ళు చేసిన ప్రతీదీ బాగుందనడం— రెండూ చేయదు.'

కాని, "అల్లో! పాపాయిగాలూ! ఏం చేస్తున్నాళూ" అంటూ నాలుగేళ్ళ కారొలిన్‌తో, ముద్దు మాటలాడకుండా ఉండటం కూడా కష్టం. పైగా, కారొలిన్ యువరాణిగారి బొమ్మపాప అందరికీ అడపా తడపా జ్వరం, పడిసంలాంటివి పట్టేస్తో ఉంటాయి కూడా!

చిన్నారి రాణి కూనిరాగాలు బాగా తీస్తుంది. "లాలల్లా లలల్లా ట్రాలల్లా" అని అదో భాష పాటలు ఆ చిన్నారి పాడుతూవుంటే ఒకసారి ఉండ బట్టలేక మిస్ మాక్స్‌వెల్ అడిగింది. "అమ్మా యువరాణీ! తమ రేం పాట యించక్కా ఇలా పాడుతున్నారూ?" అని.

"మరేఁ! ఇది పాటకాదు ...... నా గొంతులో బుల్లి ఇటాలియన్ పిట్ట కూచుని అలా కూస్తున్నదని" జవాబు చెబుతుంది కారొలిన్.

ఇక అలెగ్జాండర్ ఆల్బర్ట్ (యువరాజు) ఆటలు వేరు. టెలివిజన్‌లో చూస్తాడు. రెడ్ ఇండియన్ ఆటలు, 'కౌబోయ్' వేషాలు వేస్తాడు. ఆనక కౌబోయ్ వేషంలో వేలి చూపుడివేలితోనే 'ఢాం ఢాం' మని తుపాకులు పేల్చేస్తూ ఉంటాడు.

పిల్లలికి "పీటర్‌పాన్" వదవాలంటే మహా ఇష్టం. మొనాకో రాజు—రాణి కూడా తమ బిడ్డలను ముద్దు పేరులుపెట్టి పిలవరు. 'బుచ్చి'' "చిన్ని" లాంటి అలవాట్లు లేవు.

ఇంకా అప్పుడప్పుడూ రాణి యే కుమారుణ్ణి 'ఆల్బియో' అంటూ పిలుస్తుంది.

కొండమీది కోటయే వాళ్ల ఇల్లు గనుక సాధారణంగా రాజు, రాణిగారి మందిరంలోకే మధ్యాహ్న సమయాల్లో విందుకై వెళ్తాడు. అంతేనా! తానే అప్పుడప్పుడు పూనుకుని ఆమెకు దుస్తుల ఎన్నికను చేస్తూఉంటాడు. ఆమె ఎన్నుకున్న దుస్తులనే, వాటి రంగులనే రైనీర్ మెచ్చుతూ ఉంటాడు కాని, అప్పుడప్పుడు "ఫలానీది ఇక వాడకు, అంత బాగో లేదు" అని కూడ చెప్పేస్తూంటాడు.

కాని, రైనీర్ చాలా విశాల హృదయం గలవాడు. తానే స్వయంగా సంప్రదతీరాన ఆమెకు "బికినీ" దుస్తులు ధరించమనీ, సూర్యకిరణస్నానం చెయ్యమని చెప్పాడు. ఐతే 'గ్రేస్' కాస్త సిగ్గుపడుతూనే ఈ విషయం చెప్పింది.

ఇంచుమించు నగ్నంగా అగుపిస్తారు ఈ 'బికినీ'లో స్త్రీలు, ఆమె కూడా ఒకటి కొనుక్కున్నదిగాని,

ఎప్పుడూ వాడలేకపోయింది. అయితే ఆమధ్య అమెరికా వెళ్ళినప్పుడామె తన కొక 'ఈత దుస్తు', పిల్లలకి కూడ దాంతో సరిపోయే మాదిరి ఈతదుస్తులు కొని తెచ్చుకున్నది.

కారొలిన్‌కు కోటలోపల మాత్రం మాట్లాడు కునేందుకు ఏర్పాటైన టెలిఫోన్ఎత్తి రాజుతో మాట్లాడటం సరదా. తండ్రి రావడం ఆలస్యమైతే చాలు "ఫోన్" ఎత్తి "నాన్నారూ! ఇప్పుడే రావాలి" అని హుకూం వేసేస్తుంది.

"పిల్లలి కేం కావాలో నేనే చూసుకుంటో ఉంటాను. స్వయంగా మాకారొలిన్ జెడలు నేనే అల్లుతాను" అని చెప్పింది గ్రేస్, "వాళ్లకు బట్టలు ఎలాంటివి వేయాలో నేనే శ్రద్ధవహించి చెప్తాను."

ఋతువు ననుసరించి, వేళకు తగిన దుస్తులు తొడుగుతుంది మొనాకో రాణి తన పిల్లలకు!....

"మధ్యాహ్నం భోజనాల దగ్గరా, తర్వాత రాత్రి పడుకొనేముందు నేను పిల్లలను ముద్దాడి, వాళ్లకేం కావాలో చూసుకుంటాను" అంటుంది మొనాకో రాణి.

మాతృమూర్తికి సహజమైన గర్వంతో ఆమె కళ్లు పై మాటలన్నప్పుడు మెరుస్తాయి.

"నాకు చిన్నతనంలో మా తలిదండ్రులు సుఖం, స్వేచ్ఛ యిచ్చారు. నేనూ నా పిల్లలకు అవే ఇస్తాను. అని చెప్తుతుందామె. కాని, ఆమె చాలా శ్రద్ధగా క్రమశిక్షణ నములు చేస్తుంది గనుక, కొంతమంది ఆమె గురించి ఇంకోవిధంగా కూడా అనుకుంటారు. కాని, ఆమె తన పిల్లలను అమితంగా ప్రేమిస్తుంది. పిల్లలకు రెండు భాషలు నేర్పాల్సిందే. ముఖ్యంగా ఫ్రెంచిభాష ఆనక ఇంగిలీషు—రెండూ నేర్పుతారు. వాళ్ల ఆయామాత్రం ఇంగ్లీషు నర్సేగాని, అంతకు పూర్వం గ్రేస్ తానే పిల్లలకు ఫ్రెంచి నేర్పింది. ఆల్బర్ట్ ఫ్రెంచి బాగా మాట్లాడుతాడు. కారొలిన్ రెండూ అంతంత మాత్రమే నేర్చుకుంది.

సాధారణంగా పిల్లలిద్దరూ తండ్రిని "డాడీ", "మమ్మీ" అని పిలుస్తారు. కాని రాను రాను వారు ఫ్రెంచి భాషలో పిలవడానికి అలవాటుపడ్డారు. 'పాపా' అని పిలుస్తారు తండ్రిని. రాణి కూడా ఇంగిలీషు మాట్లాడుతూనే ఫ్రెంచి భాషలోకి మారిపోతూ ఉంటుంది. ఇంచుమించు ఆమె తన యింట ఫ్రెంచి భాషనే ఎక్కువగా మాట్లాడు తుంది. కాని ఫ్రెంచిభాష ఆమెకు పట్టుబడుతుంది. ఇంత అలవాటు చేసుకుని మాట్లాడుతూ ఉన్నా "నాకు ఫ్రెంచిభాష ధారాళంగా రాదని" ఆమె ఒప్పు కుంటుంది. వాస్తవానికి ఆమె మొనాకో సింహాసనా నికి రాణి కాకమునుపే ఫ్రెంచి రాయనూ, చదువనూ నేర్చుకున్నది. కాని చిక్కంతా మాట్లాడినప్పుడే వస్తుందని ఆమె ఒప్పుకుంటుంది.


ఇంకా ఉంది.

యువ ప్రపంచం

కావలెను!!

నేటి యువకుల సమస్యలలో ఇది కూడ ఒక సమస్యగా భావించి వ్రాయుచున్నాను. ప్రతి దినము దిన పత్రికలలో (ఆంగ్లములో కూడ) 'కావలెను' 'కాలము' చూస్తూ ఉంటాము. చిన్న బంట్రోతు ఉద్యోగములు మొదలు పెద్ద ఇంజనీర్ల వరకు ఈ 'కావలెను' కాలములో 'కావలెనని' చూస్తూఉంటాము. కాని ప్రతి దానిలోను గల ప్రత్యేకతేమనగా పూర్వానుభవము (previous experience) కలవారు గుర్తింపబడుదురు (will be considered). ఈ విధంగా వేయువారు కొంచెము ముందు వెనుక లాలోచించకుండ వేయుచుందురు. అసలొక వ్యక్తికి పూర్వానుభవ మెలా వస్తుందని వారాలోచించినట్లుండదు. ఒక యువకు డప్పుడే ఏ కాలేజినుండో ట్రయినింగునుండో బయటికి వచ్చి ఉద్యోగములకు దరఖాస్తుచేసిన అతనికి పూర్వానుభవము కావలెనన్న ఎక్కడనుంచి వస్తుంది? ఎవరో ఒక రతనికి ఉద్యోగమిస్తే కదా, అతను మరల మరియొకచోట దరఖాస్తు చేసికొన్నప్పుడు పూర్వానుభవము వచ్చునది. కనీసము గవర్నమెంటువారు కూడా ఈ విషయ మాలోచించినట్లు లేదు. కావలెను 'కాలము' చూచి ఉద్యోగములకు దరఖాస్తు చేయవలసినప్పుడు ఈ విషయము చూడగా చాలా చికాకు వేస్తుంది. కనీస మొక మాదటయినా పూర్వానుభవముగల (అనగా పూర్వము వారు మొదట ఉద్యోగము సంపాదించినపుడు పడిన కష్టమువల్ల గడించిన అనుభవము) ఆఫీసర్లు, మేనేజర్లు, హెడ్ గుమాస్తాలు, గవర్నమెంటువారు, ప్రయివేటు సంస్థలవారు ఈ పూర్వానుభవము అను మాటను మినహాయిస్తారని ఆశిస్తున్నాము.

టి. హనుమంతరెడ్డి, (కదకుంట్ల)




ఆగస్టు 8, 9 తేదీలలో గుంటూరులో జరిగిన అంతర్ కళాశాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో "ఉత్తమ నటుడు" బహుమతి పొందిన గుంటూరు వైద్యకళాశాల విద్యార్థి నిమ్మగడ్డ శివరామ ప్రసాద్.

మనస్తత్వాలు


ఒక్కొక్క విద్యార్థి లేక విద్యార్థిని మనస్సు ఒక్కొక్క విధంగా పరిమణిస్తూ వుంటుంది. ఇతరుల మనస్తత్వాలు తెలిసికొని ప్రవర్తించుట చాల మంచిది. కొందరు ఎప్పుడూ నవ్వుతూ, ఆడుతూ ఉంటారు. మరికొందరు తోటి విద్యార్థులంటే కిట్టక ఎప్పుడూ గుసగుసలాడుతూ ఉంటారు. మరి కొందరయితే ఎప్పుడూ ఏదో ఒక దానినిగూర్చి ఆలోచిస్తూ ఉంటారు. ఇటువంటివారితో మాట్లాడేటప్పుడు చాల జాగ్రత్తగా మాట్లాడవలె. కొన్ని సమయాలలో వారి మనస్తత్వాలు తెలియక మన ఇష్ట ప్రకారము వారితో మాట్లాడిన వారు చాల బాధపడతారు. కొంత మంది విద్యార్థులు పాఠాలలో ముందుగానే ఉంటారు. అయితే దేనినిగూర్చో ఆలోచిస్తూ అల్లరి గుంపులో చేరక వేరుగా ఉండిన ఇక ఆ విద్యార్థి పడుపాట్లు మీరే ఆలోచించవచ్చు. ఆ అల్లరిగుంపు ఆ విద్యార్థిని ఎన్నిమాటలతో బాధించివేస్తారో చెప్పనక్కరలేదు. ఇటువంటి చెడ్డ గుణాలు విద్యార్థులలో ఉండుటచే సాంఘికతత్వం అనేది ఎప్పటికీ అలవడదు. మన దేశం కూడ పైకి రావటానికి అవకాశాలుండవు. గాని ప్రతి విద్యార్థి, విద్యార్థిని-అందరూ సమానులే అని గ్రహించి ఎవరినీ బాధపెట్టకుండ, ఐకమత్యముతో ముందుకు సాగిన మన దేశానికి సౌభాగ్యం.

కుమారి స్వర్ణ (దుగ్గి.)



...ఇంతకీ మన కారు ఎక్కడ వెడుతుందో నీకేమయినా తెలుస్తోందా...?!

★



కొత్తసుడికట్టు-10

అడ్డం

1. తర్వాత పదికి అడ్డంగాఉండేదానిలో కొంత భాగం.
3. శిలాభవనమా?
5. తయారు.
6. బలవంతో రాసేది.
7. రావు—.
9. పాత కానిది !
11. పాలసముద్రంలోనుంచి వచ్చిన విషం.
13. అప్రమత్తత!
14. పీకినా పీకవచ్చు, లేక విధించవచ్చు.
15. చేతికి తొడిగేది, సైడు కాలవలో ఉంటుందా?
17. చెట్టు తోలు!
19. రక్షణ.
21. బిలము.
22. అశ్వము.

నిలువు

1. అవతల.
2. పగ.
3. ఆగమనము చేయుము !
4. వీటికి తలలున్నా దింపవచ్చు.
6. పాప—,అంటారు.
8. చంద్రుడు ఎవరికి రాజు?
10. దిండు తల్లకిందులయింది!
12. మూడు తులాలు తిరగబడ్డాయి!
16. సైత్తురు.
18. దినుసు.
19. అవము.
20. షరాయి, వలె.

★

9-వ కొత్త సుడికట్టుకు జవాబులు.

అడ్డం:

1. గానము, 3. పావ, 6. రజని, 8. కవల, 9. నాడము, 11. పాలిక, 13. తూనిక, 14. మీనము, 16. ఏలిక, 19. గుబురు, 20. వరుస, 21. ముప్పు, 22. ఈకలు.

నిలువు:

2. నరకము, 4. పరపతి, 5. మానిని, 7. ఘనా, 11. పాక, 12. కదిలి, 13. తూము, 15. సరసము, 16. ఏరువాక, 17. కప్పు, 18. పావని.

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తిరువాయి

రణ భారత ప్రభుత్వానికి కొంత ఖేదం కల్గించి ఉండాలి. ఎందుకంటే షేక్ సాహెబ్ ఏజెంట్లు—ముఖ్యంగా మృదులా సారాభాయ్, ఎలాగో తంటాలు పడి బ్రిటిష్ పత్రికలవాళ్ళని కొందరిని చేరదీశారు. వాళ్ళు మనకు నానా ఇబ్బంది కలిగించేవి, బాధ కలిగించే వార్తలను తమ పత్రికల్లో ప్రకటిస్తున్నారు. ఈ వార్తలలో పరిశీలనార్హమైన అంశాలు ఎన్నో ఉన్నాయి.

శ్రీ అబ్దుల్లాపై విచారణ దేశంలో ఎంతో చికాకు కలిగిస్తుందనే అభిప్రాయం ఒకటి ప్రబలంగాఉంది. షేక్ అబ్దుల్లాను విడుదల చేయుట మంటూ జరిగితే దేశంలో జరగబోయేదేమిటి? తాము స్వతంత్ర కాశ్మీరుకు సుముఖులన్న విషయాన్ని శ్రీ అబ్దుల్లా ఎప్పుడూ దాచుకోలేదే! ఒక తడవ ఆయన్ను విడుదల చేయటం జరిగితే భారత దేశం ఆజాద్ కాశ్మీర్ ఉద్యమాన్ని ఎలా ఎదుర్కొ గలదు? ఒక్కసారి గత చరిత్రను సింహావలోకనం చేస్తే, కాశ్మీర్‌కు ప్రత్యేకపరిగణనఇస్తూ, అబ్దుల్లాతో శ్రీ నెహ్రూ చేసుకొన్న ఒప్పందం సరైందికాదని తెలుస్తుంది.

అంతేకాదు. ఇంకా కొంచెం వెనక్కుపోతే, కాశ్మీర్ సమస్యను సమితికి తీసుకుపోవటమే ప్రధాని చేసిన పెద్ద పొరపాటు అనిపిస్తుంది కూడా. దేశానికొక ప్రధానమంత్రి, కాశ్మీర్‌కింకొక ప్రధానమంత్రి వెరసి ఇద్దరు ప్రధానమంత్రులుంటారని అనుకోటమే ఓ పెద్ద హాస్యాస్పదమైన విషయం కూడా. అలా ఐతే దేశం మొత్తంమీద సర్వ సత్తాక అధికారము, ప్రతిపత్తిగల భారత పార్లమెంటు అధికారం కాశ్మీరుకు వర్తించదన్నమాట. అందువల్లనే కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి విషయం సమర్థించటానికి వీలులేదు.

ఇంతకీ షేక్ అబ్దుల్లా ఆంతర్యం ఏమిటో? భారత్, పాకిస్తాన్, పశ్చిమ రాజ్యకూటమి, కమ్యూనిస్టు కూటములనుండి వీలైనంత లాభం పొందటం. భారత దేశానికి సంబంధించినంతవరకు, స్వతంత్ర కాశ్మీర్ అంగీకరించటం, పాకిస్తాన్‌లో కాశ్మీర్ విలీన కార్యక్రమానికి ప్రథమ సోపానమన్నమాట.

చేతులు కాలాక, ఆకులు పట్టుకుండేకన్న, షేక్ అబ్దుల్లాపై విచారణవల్ల కలిగే రాజకీయ పరిణామాలు ఒక కంటితో జాగ్రత్తగా కనిపెట్టి ఉండటం అవసరం.

* * *

వ్యక్తిరంగంలోఉన్న కొన్ని వ్యవస్థలు ఆ రంగానికి చేటు తెచ్చే పనులు చేస్తున్నాయి. లోగడ ఒక ఎరువుల ఉత్పత్తి కర్మాగారానికి లైసెన్సు మంజూరు చేశారు. కనబడుతున్న లాభాలు అసంతృప్తికరంగా ఉన్నాయని కాబోలు ఆలైసెన్సుదారు తన లైసెన్సును వదులుకున్నాడు. అల్యూమినం పథకాల విషయం ఇంకా అధ్వాన్నంగావుంది. శ్రీ మొరార్జీ వైద్యలైసెన్సుదారుగా వున్న మైసూరు అల్యూమినియం కర్మాగారం విషయం లోగడ చర్చించటం జరిగింది. ఈ పథకానికి కావలసిన 'ఈక్విటీ పెట్టుబడిలో', ఎంతో కొంత పెట్టుబడి పెట్టాలనుకున్న మహారాష్ట్ర ప్రభుత్వానికి మైసూరు ప్రభుత్వం అడ్డు తగులుతున్నదన్న ఆరోపణ ఆధారరహితమే అవుతుంది.

అమెరికన్, జర్మన్ సహకారాలతో తండూల్కర్ ఇండస్ట్రీస్‌వారు లైసెన్సుదారులుగా ఉ కోయనాలోని 20,000 టన్నుల అల్యూమినం ప్రాజక్టు అభివృద్ధి విషయంలో కూడ ఇలాంటి కథే వినిపిస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తికాబోతున్న అల్యూమినియం ప్రాజక్టుకు చాలా విద్యుచ్ఛక్తి సరఫరా జేసినమహారాష్ట్ర ప్రభుత్వం ఈ పరిస్థితిపట్ల ఆందోళన చెందుతోందంటే ఆశ్చర్యంలేదు.

పన్నులలో కన్పించే జాప్యంవల్ల తాము 1966 లోగా తయారుచేయాలనుకున్న అల్యూమినియం ఉత్పత్తి లక్ష్యాన్ని కార్యక్రమమునకు విఘ్నం సాధించలేమేమోనని భారతప్రభుత్వం కూడా ఆందోళనచెందుతోంది. మనదేశీయులైన ఈ లైసెన్సుదారుల మాదిరిగా కాకుండా, భారత ప్రభుత్వం, అమెరికా పశ్చిమ జర్మనీల రెండు పెద్ద పారిశ్రామిక వ్యవస్థలతో ఏర్పాటుచేసుకొన సహకారపు ఒప్పందం భగ్నమైతే, ఏర్పడగల విషమ ఫలితాలను కూడా ఆలోచించాల్సివుంది. విచారణవల్ల శ్రీ తండూల్కర్ తమ అభిప్రాయాన్ని ఇంకా వెల్లడించలేదని, శ్రీ మొరార్జీవైద్యా ఇంకో కొత్త భాగస్వామికోసం చూస్తున్నారని తెలుస్తున్నది. అదీగాక, విదేశీయులు మన పరిశ్రమలలో భాగస్వాములు కావటానికి సుముఖంగా ఉన్నారనీ, ఈ పరిశ్రమలను ముందుకు తీసుకుపోగల సమర్థులనీ భారతప్రభుత్వానికి తృప్తికల్గినట్లు తెలుస్తోంది. ఏవిధంగానైనా ఈ పరిశ్రమలను ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వ సంకల్పం.

* * *

శ్రీ కృష్ణమీనన్ న్యూయార్కు పర్యటనను సమర్థిస్తూ, న్యూఢిల్లీ పత్రికలు "నేఫా" ప్రాంతాల పరిస్థితి బాగా బలపడిందని వ్రాశాయి. కాని, ఈ బలపడటం ఎవరికో మాత్రం తెలియలేదు. జరిగిన సంఘటనలు చూస్తే బలపడటం భారతదేశానికి మాత్రం కాదని తెలుపుతున్నాయి.

శ్రీ కే. డి. మాలవ్యా అనుసరించిన విధానం మన ప్రస్తుత పరిస్థితికి ఎలా తోడ్పడిందో చూద్దాం. కమ్యూనిస్టు దేశం రుమేనియా సహకారంతో అస్సాంలో మానెశుద్ధి కర్మాగారం ఏర్పడటానికి కారకులు శ్రీ పండిట్ మాలవ్యాజీయే. ఒకప్రక్క చైనావాళ్ళు నేఫా ప్రాంతంలో కాల్పులు జరుపుతుంటే, ఇంకోప్రక్క శ్రీ కె. డి. మాలవ్యా ఈ పక్కల్లో బల్లాన్ని సృష్టించి పెట్టారు.

అయినా ఆయన పుట్టిం మునిగింది! ఈ హిందీ వాదులంతా ఆయన పక్షమే. సంపూర్ణంగా కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారవ్యవహారాలు సాగిస్తున్నాడు. కమ్యూనిస్టులంతా ఆయన పక్షమే. అన్నిటికన్న ఆయన కృష్ణమీనన్ కుడిభుజం. ఇంక దేశం సంగతంటారా! దాని గతి దానిది! ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.